


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 29 ఏప్రిల్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 184
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ పంచమి ఉ.5.40, షష్ఠి ఉ.4.30, వ్యర్థం మ.12.22 నుంచి 1.56 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.12.24 నుంచి 1.14 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు


## పోలింగ్‌పై సర్వం సిద్ధం



6 లో

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి
- రాష్ట్రంలో 3.32 కోట్ల మందికి ఓటు హక్కు
- లోక్‌సభ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

## కాళేశ్వరంపై కమిషన్ కన్నెర్ర



6 లో

- గుత్తేదారు స్పందించకపోతే - అప్పుడే ఎందుకు చర్యలు తీసుకోలేదు
- కాళేశ్వరంపై కమిషన్ చైర్మన్ జస్టిస్ ఘోష్

మేడిగడ్డ బ్యారేజీలో సీసీ బ్లాకులు కొట్టుకుపోవడం, ఆప్రాన్ దెబ్బ తినడంతో సహా పలు నష్టాల గురించి గుత్తే దారుకు లేఖలు రాసినా స్పందించనప్పుడు అప్పుడే ఎందుకు చర్యలు తీసు కోలేదని కాళేశ్వరం ఎత్తిపోతలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించినట్లు తెలిసింది

## బాద్‌షాల ఆకృత్యాలపై
# నోరు మెదపరు




6 లో

- నవాబులు, నిజాంలపై ఈగ కూడా వాలనీయరు
- కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ అంటూ మోడీ విసుర్లు
- రాజ్యాంగాన్ని అమలు అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ
- ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసం ఏమైనా చేస్తారు

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు (రాహుల్) దేశాన్నేలిన రాజులు, మహారాజులను అగౌరపరుస్తూ, నవాబులు, నిజాంలు, బాద్‌షాపై అకృ్రాఎత్యాలపై మాత్రం నోరు మెదపరని విమర్శించారు. అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన ఔరంగజేబ్‌ను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ విమర్శించిన పాపన పోలేదని అన్నారు.

## మేం రిజర్వేషన్లకు
# వ్యతిరేకం కాదు



6 లో

- ఆరెస్సెస్ చీఫ్ భగవత్ స్పష్టీకరణ
- ఆయా వర్గాలు ఉన్నత స్థానం అందుకునే వరకు రిజర్వేషన్లు ఉండాలి
- తెలంగాణ సీఎం ఓట్ల రాజకీయాల కోసం ఆర్ఎస్ఎస్‌పై ఆరోపణలు
- ఉద్దేశ పూర్వకంగానే మాపై తప్పుడు వీడియోలతో దుష్ప్రచారం

## లక్షలకుపైగా ఫోన్ల టాపింగ్?



6 లో

- సూత్రధారులపై సైతం సిట్ కన్ను
- త్వరలో చర్యలకు ఉపక్రమించే ఛాన్స్
- సంకేతాలు ఇచ్చిన పోలీసు యంత్రాంగం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మాతోనే ముస్లింలకు
# న్యాయం



2 లో

- ముస్లింల రిజర్వేషన్ రద్దు అంటూ జగన్ తప్పుడు ప్రచారం
- సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు పార్లమెంట్‌లో భేషరతుగా వైసీపీ మద్దతు తెలిపింది
- హజ్ యాత్రకు వెళ్లే ఒక్కో ముస్లిం సోదరుడికి రూ. లక్ష సాయం అందిస్తాం

## జగన్ వాగ్దానాలన్నీ మద్యం బ్రాండ్‌లకే పరిమితం




2 లో

- మంత్రులకే అపాయింట్‌మెంట్ ఇవ్వని సిఎం
- వైఎస్ఆర్ పాలనకు, జగన్ పాలనకు పోలిక ఉందా?
- టెక్కలి ఎన్నికల ప్రచార సభలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల

# సమర్థతకు పరీక్ష

- రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లగుల్లాలు
- ఆగస్టు 15 లోగా సాధ్యమేనా?
- పరస్పర సవాళ్ల నేపథ్యంలో సర్కారుకు అగ్నిపరీక్ష
- సీఎం రేవంత్ రెడ్డి నెగ్గుకొచ్చేనా ?

అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంటు ఎన్నికల్లో కూడా హాట్ టాపిక్ గా మారిన రుణమాఫీకి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లగుల్లాలు పడుతున్నారు .సవాల్ కు ప్రతి సవాల్ విసిరిన నేపథ్యంలో నిర్ణీతమైన గడువులోగా అది అమలు సాధ్యమేనా అనే దిశగా అంతర్గత కసరత్తుకు శ్రీకారం చుట్టారు. తెలంగాణలో రైతు రుణ మాఫీ అమలు ఎప్పుడు.



6 లో

### అంతే ఇంతే!



మనం పవర్‌లో ఉంటే పవర్ పోయేది కాదు కదా.. సార్

## వ్యూహాత్మకంగా
# సెంటిమెంట్ అస్త్రం

- ప్రచార పర్వంలో రూటు మార్చిన మాజీ సీఎం
- పార్లమెంట్ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం
- అన్ని వర్గాలతో మమేకమవుతున్న గులాబీ పార్టీ అధినేత కేసీఆర్

తెలంగాణ రాష్ట్రం వ్యవస్థాపకుడు, ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు రావు ఇప్పుడు లోక్ సభ ఎన్నికల ప్రచారంలో సెంటిమెంట్ ను పండిం చేందుకు నానా ప్రయత్నాలూ చేస్తున్నారు.



6 లో

## ఎన్నికల కదనరంగంలోకి
# యువగళం సారథి!



2 లో

- 30 నుంచి నారా లోకేష్ సుడిగాలి పర్యటన
- రాష్ట్రవ్యాప్తంగా యువతతో ముఖా ముఖి సమావేశాలు
- ఓడినచోటే గెలవాలనే మంగళగిరి నుంచి పోటీ
- లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన ప్రముఖులు

## చంద్రబాబును నమ్మడమంటే
# చంద్రముఖిని నిద్రలేపడమే

- సాధ్యం కాని హామీలతో మరోసారి ప్రజలకు మోసం
- పేదల కోసం చంద్రబాబు ఏ ఒక్క పథకాన్ని అమలు చెయ్యలే
- వెంకటగిరి ఎన్నికల ప్రచారంలో సీఎం జగన్



2 లో

వెంకటగిరి... సాధ్యం కాని హామీలతో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేస్తున్నారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబును నమ్మడమంటే.. పడుకున్న చంద్రముఖిని నిద్రలేపడమేనని ఎద్దేవా చేశారు. 14 ఏళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే పథకం ఒక్కటైనా ఉందా అంటూ ప్రశ్నించారు. పేదల కోసం చంద్రబాబు ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదన్నారు.



# వైసీపీ మేనిఫెస్టోపై విపక్షాల విమర్శలు : సజ్జల కౌంటర్

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ సీఎం జగన్ నిన్న వైసీపీ మేనిఫెస్టో విడుదల చేయగా, దానిపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. మేనిఫెస్టోకు కట్టుబడి ఉండడం జగన్ కు మాత్రమే సాధ్యమని అన్నారు. మేనిఫెస్టో ప్రకటించడమే కాకుండా, అందులో 99 శాతం అమలు చేయడం సాధారణమైన విషయం కాదన్నారు. దాంతో ఈసారి ఎన్నికల మేనిఫెస్టోపై చాలా అంచనాలు ఉన్నాయని తెలిపారు. జగన్ కొత్తగా ఏం చెబుతారు అని కూడా చాలామంది ఎదురుచూశారని వివరించారు. నిన్న జగన్ విడుదల చేసిన వైసీపీ మేనిఫెస్టోపై రాష్ట్రంలో చర్చలు జరుగుతున్నాయని సజ్జల పేర్కొన్నారు.మేం అధికారంలోకి రాగానే ఈ తాయిలాలు ఇస్తాం అంటూ హామీలు కుమ్మరించే పత్రం మేనిఫెస్టో అనిపించుకోదు. ఆ మాత్రం దానికి ఓ పత్రికా ప్రకటన ఇచ్చినా సరిపోతుంది. ఐదేళ్లలో అన్ని వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం ఏ విధంగా ముందుకు పోతుంది అనే దాంట్లో మాకు ఉన్న స్పష్టతను చెప్పడమే మేనిఫెస్టో లక్ష్యం. ఆ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది కాబట్టే ఇవాళ అందరి చేతుల్లో వైసీపీ మేనిఫెస్టో ఉంది. జగన్ ఎన్నికలకు ముందు ఏం చెప్పారో, అధికారంలోకి వచ్చాక అదే చేయడంతో ఇది కదా మేనిఫెస్టో అని ప్రజల్లో వైసీపీపై ఓ నమ్మకం కలిగింది. అందుకే నిన్నటి మేనిఫెస్టోకు ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, నిన్నటి మేనిఫెస్టోలో కొత్తగా ఏమీ లేకపోవడం పట్ల పలువురు పలు రకాలుగా అనుకోవచ్చు. అసలు ఈ మేనిఫెస్టోలో ఏమీ లేదు, అంతా డొల్ల అని తీసిపారేసే చంద్రబాబునాయుడు వంటి వారు కూడా ఉంటారు. నిన్న మేనిఫెస్టో ప్రకటిస్తుండగానే, మొక్కుబడిగా ఏమేం తిట్టాలో అన్నీ తిట్టారు. చంద్రబాబు తాను సభ్యసమాజంలో ఉన్నాడో లేదో తెలియదు కానీ, జగన్ మోహన్ రెడ్డీ... నిన్ను చంపేస్తే ఏమవుతుంది అంటున్నాడు. మొన్న ఓ మీటింగ్ లో రాయి తీసుకుని కొట్టండి అనగానే, అదే రోజు సాయంత్రం జగన్ పై రాయితో కొట్టారు. చంద్రబాబు మాట్లాడే మాటలు సభ్యసమాజంలో ఉండదగిన విధంగా లేవు.

# మాతోనే ముస్లింలకు న్యాయం

- ముస్లింల రిజర్వేషన్ రద్దు అంటూ జగన్ తప్పుడు ప్రచారం
- సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు పార్లమెంట్‌లో భేషరతుగా వైసీపీ మద్ధతు తెలిపింది
- హజ్ యాత్రకు వెళ్లే ఒక్కో ముస్లిం సోదరుడికి రూ. లక్ష సాయం అందిస్తాం
- నెల్లూరు రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా చేసింది టిడిపినే
- టిడిపి ముస్లింల కోసం హజ్ హౌస్‌లు కడితే జగన్ రెడ్డి తన కోసం ప్యాలెస్‌లు కట్టుకున్నారు
- కూటమి సూపర్ సిక్స్ ముందు జగన్ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్
- నెల్లూరులో ముస్లిం సోదరులతో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



నెల్లూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి: ముస్లిం సోదర సోదరీమణులందరికి అస్సాలామాలేకుం... ముస్లింలంటే గుర్తుకు వచ్చేది నమ్మకం, ధైర్యం. కష్టాన్ని నమ్ముకొని జీవించే మనస్థత్వం కలవారు. అన్ని రంగాల్లో ముస్లింల ప్రాధాన్యత ఉంది. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసంతో జీవనం సాగించాలని ముస్లింలు కోరుకుంటారు. ముస్లింలు లేకపోతే అభివృద్ధి లేదు. ప్రతి పట్టణంలో ఆటోనగర్ లో ముస్లింలే ఎక్కువ రిపేర్లు చేస్తారు. భవన నిర్మాణం రంగంలోను ముస్లింలు ఎక్కువగా ఉన్నారు. నా 14 ఏళ్ల పాలన, జగన్ ఐదేళ్ల పాలన ప్రజలందరూ చూశారు. ఎవరి పాలనలో ముస్లింలకు ఎక్కువ న్యాయం జరిగింది? పరిపాలన ప్రజారంజకంగా ఉండాలి. ప్రజల కోసం పరిపాలించాలి. స్వార్థం కోసం పాలన చేస్తే ఎక్కువ రోజులు ఆ మోసాలు ఆగవు. 2014లో విభజన జరిగింది, ఆదాయం లేదు, 16వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధితో ముందుకు నడిపించాను. హైదరాబాద్ నగరం ప్రపంచ పటంలో ఉందంటే అందకు కారణం టిడిపినే. హైదరాబాద్ లో ముస్లిం సోదరులు నేడు దేశంలోనే అందరి కంటే బాగున్నారంటే అందుకు కారణం టిడిపినే. ఎప్పుడు ఎన్డీఏ లో ఉన్నా ఏ ఒక్క ముస్లింకి అన్యాయం చేయలేదు. ఎన్టీఆర్ వచ్చాకే ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ తెచ్చారు. పీఎం వాజ్ పాయ్ సహకారంతో హైదరాబాద్ లో ఉర్దూ యూనివర్సిటిని ఏర్పాటు చేశాం. అదే విధంగా హజ్ హౌస్ లు కట్టాం. విభజన తరవాత కడప, విజయవాడలోను హజ్ హౌస్ లు కట్టించాం. ప్రస్తుతం మనం సమావేశం ఏర్పాటు చేసుకున్న షాదీ మందిర్ ని రూ.8 కోట్లతో మూడంతస్థుల్లో భవనం కట్టించాం. ఈ చుట్టు పక్కల ప్రాంతంలో 20వేల మంది ముస్లింలతో పాటు నెల్లూరు పట్టణంలో ఉన్న ముస్లింల పెళ్లిళ్లు, ఫంక్షన్లకు ఈ మందిర్ ఎంతో ఉపయోగకరం. ఐదేళ్ల పాలనలో ముస్లింల కోసం జగన్ రెడ్డి ఒక్కటైనా ఇలాంటి భవనం కట్టించాడా? దుల్హన్ పథకం అమలు చేశాం. ఉర్దూని రెండో భాషగా ఏర్పటు చేశాం. రంజాన్ తోఫా, విదేశీ విద్యను తీసుకువచ్చాం. పేద ముస్లింలను పైకి తెచ్చేందుకు అనుక్షణం కృషి చేశాను. రూ.10 ఇచ్చి రూ.100 దోచేశారు. నిత్యావసర ధరలు, కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటి పన్ను, పెట్రోల్ డీజిల్ ధరలు, పెంచేశారు. ముస్లింలలో మద్యం తాగే వారు చాలా తక్కువ కాబట్టి నాశిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడుతున్నారు. రాష్ట్రాన్న దోపిడీకి గురి చేశారు. ఇసుక దొరకని పరిస్థితి. ఈ రాష్ట్రంలో ఒక్క సైకోనే బాగుండాలి, ఇంకెవ్వరూ బాగుండటానికి ఆయన ఒప్పుకోరు. విదేశీ విద్య విధానంతో 527 మంది విద్యార్థులకు రూ.15 లక్షల ఆర్థిక సాయం అందించాం. ప్రతి ఏడాది 10వేల మంది రూ.3 లక్షల రుణం ఇప్పించాం. దర్గాలు, మసీదులు, ఈద్గాల మరమ్మత్తులకు నిధులు ఇచ్చాం. ఇమాం, మౌజన్ లకు గౌరవ వేతనం ఇచ్చాం. కాని జగన్ రెడ్డి ఇవేవి చేయలేదు. ఇమాం మౌజన్ లకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తే గాని ఇచ్చాడు. ఇస్లామిక్ బ్యాంక్ పెడతానని అన్నాడు పెట్టాడా? నెల్లూరులో రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా చేశాం. అబ్దుల్ కలాం ఆజాద్ స్కిల్ డవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేశాం. గోషా హాస్పిటల్ మహిళల కోసం నిర్మించాం. రాష్ట్రంలో ఆడబిడ్డలపై దాడులు పెరిగాయి. ముస్లింలపై ఎక్కువగా దాడులు జరుగుతున్నాయి. 50 మందిపైన దాడు చేశారు. నంద్యాల అబ్దుల్ సలాంని దొంగగా ముద్రించి వేదించడంతో ఆత్మహత్య చేసుకోవాలని చూస్తే మీ కుటుంబ సభ్యులను సైతం వేధిస్తామని పోలీసులు హెచ్చరించడంతో నలుగురు రైల్వే ట్రాక్ మీద ఆత్మహత్య చేసుకున్నారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేస్తే అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునే చేశారు. అది జగన్ కి చంద్రబాబుకి ఉన్న తేడా. అబ్దుల్ కలాంనే రాష్ట్రపతిగా నియమించాలని టిడిపి వాజ్ పేయ్ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేయడంతో ఆయనను రాష్ట్రపతిగా చేశారు. పలమనేరులో మిస్బా అనే విద్యార్థిని వేధింపులకు గురి చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. ఒక మైనారిటి బిడ్డకు చదువుకోవడానికి హక్కు లేదా? నర్సరావుపేటలో వక్ఫ్ భోర్డును వైసీపీ నాయకులు ఆక్రమిస్తే అడ్డుకున్నందుకు చంపేశారు. మాచర్లలో 100 మంది ముస్లిం కుటుంబాలను బహిష్కరించారు. నందికొట్కూరులో మహిళ నమాజ్ కి వెళ్లి వస్తుంటే ఆమె బుర్కా తీసి అవమానించడంతో పాటు ఆమె కుటుంబ సభ్యులను హీనంగా కొట్టిన పార్టీ వైసీపీ. గతంలో టిడిపి హయాంలో ఎప్పుడైనా

**ఇలాంటి ఘటనలు జరిగాయా?**

సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు పార్లమెంట్ లో కేంద్రానికి సపోర్ట్ చేశారు. ఏ2 విజయసాయిరెడ్డి బిల్లుకు మద్ధతుగా సంతకం కూడా పెట్టారు. ఇప్పుడు ముస్లింలకు టిడిపి అన్యాయం చేస్తుందంటూ నాటకాలాడుతున్నారు. మభ్యపెట్టి మోసాలు చేసి ముస్లింలను అమాయకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. నేను మసీదులు కట్టిస్తే జగన్ ఒక్క మసీదు కట్టలేదు. ముస్లింలకు ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. ముస్లింలకు 4% రిజర్వేషన్ సుప్రీంకోర్టులో ఉంది. మంచి లాయర్లను పెట్టి వాదనలు వినిపించాలి. నాడు మేయర్ గా ఉన్న అజీజ్ తో మాట్లాడి 4% రిజర్వేషన్ కోసం పెద్ద పెద్ద లాయర్లను ఏర్పటు చేసి వాదనలు వినిపించిన పార్టీ టిడిపి. వైసీపీ ఎంపీలను గెలిపిస్తే బీజేపీకి మద్ధతు ఇచ్చి సొంత ప్రయోజనాలు చేసుకుంటారు. అదే కూటమికి ఓటు వేస్తే ప్రజల కోసం పని చేసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతాం. జగన్ కేసుల

**కోసం మా ముస్లిం సోదరులు ఓటు వేయాలా?**

ఐదేళ్లల్లో దుర్మార్గమైన పాలన చేశారు. దాడులు ఎందుకు చేశారని ప్రశ్నిస్తే నామీద కేసు పెట్టి అరెస్ట్ చేశారు. అసెంబ్లీలో నా కుటుంబ సభ్యులను అవమానించినందుకు గౌరవ సభలో మళ్లీ సీఎం అయ్యాకే అడుగు పెడతానని శపథం చేశాను. ఈ రాష్ట్ర ప్రజల కోసం శపథం చేశాను. కూటమి సూపర్ సిక్స్ అయితే జగన్ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్. కూటమి అధికారంలోకి వస్తే ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం ఒక్కో విద్యార్థికి రూ.15వేలు చొప్పున ఎంత మంది విద్యార్థులుంటే అందరికి ఇస్తాం. ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తానని చొప్పున అందరికి ఇస్తానని హామీనిచ్చి కేవలం ఒక్కరికి మాత్రమే ఇస్తున్నారు. దాదాపు 20 ఏళ్ల క్రితం సెల్ ఫోన్ అంటే అదేమైనా కూడు పెడుతుందా అని అన్నారు. నేడు అందరూ సెల్ ఫోన్లు వాడుతున్నారు. సుపరిపాలనతో పెరిగిన నిత్యావసర ధరలను తగ్గిస్తాం. ఏడాదికి 3 సిలెండర్లు ఇస్తాం. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం. మీ జీవితాల్లో వెలుగును నింపేందుకు మంచి డ్రైవింగ్ తీసుకువస్తాను. పరిపాలన తెలిసిన డ్రైవర్ ను. అది కూడా చాలా సేఫ్ గా ఉంటుంది. నేను సంపద సృష్టించి ఆదాయం పెంచితే జగన్ ఉత్తుత్తి బటన్ లు నొక్కుతున్నాడు. ఐదేళ్లుగా ఆదాయం పోయింది. పోలవరం, అమరావతిని విధ్వంసం చేశారు. పరిశ్రమలు పారిపోయాయి, పిల్లలకు ఉద్యోగాలు లేవు. యువత కోసం ప్రపంచం మొత్తం తిరిగి పరిశ్రమలు తెస్తే జగన్ వాటన్నింటిని తరిమేశారు. నాయకుడంటే సంపద సృష్టించే వాడు. ఐదేళ్లు నాటకాలాడి మొత్తం నాశనం చేశారు.

కూటమి ప్రజల కోసం కలిసింది. మాస్వార్థం కోసం కలవలేదు. కేంద్రం నుంచి నిధులు, పనులు కావాలంటే మూడు పార్టీలు కలిసి ఉండాలి. ఈ పొత్తు వలన ఎవ్వరికి ఇబ్బంది ఉండదు. ప్రతి ఒక్కరికి న్యాయం చేసే బాధ్యత నాది. తెలుగు గడ్డపై ఉండే ప్రతి ఒక్క కుటుంబం నా సొంత కుటుంబం. ఎవ్వరికి ఏ అనుమానం అవసరం లేదు. నా జీవితం ఈ పేదవాళ్లకు అంకితం. పేదవాళ్ల కోసం సంపాదించి పెంచిన ఆదాయాన్ని పంచుతాను. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజల చేతుల్లో చిప్ప పెడతాడు. చేప ఇవ్వడంతో పాటు చేపలు పట్టడం కూడా నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి.

హజ్ యాత్రకు హైదరాబాద్ నుంచి నేరుగా విమానాలు వేయించింది టిడిపినే. హజ్ యాత్రకు వెళ్లే ఒక్కొక్కరికి రూ.లక్ష ఇస్తాం. ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్క ముస్లిం హజ్ యాత్రకు వెళ్లొచ్చు. ముస్లింల మనోభావాలను గౌరవించే పార్టీ టిడిపి. మీ జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నాను. దేశ సంపదను పేద వాళ్లకు పంచాలి. ఆడబిడ్డల ఆత్మవిశ్వాసం దెబ్బతినకుండా దుల్హన్ పథకంతో పెళ్లి పీటలు దగ్గర ఉన్నప్పుడే డబ్బులిచ్చాను. కాని జగన్ ఇటువంటి సాయం ఎప్పుడూ చేయలేదు. స్వర్ణకారులకు గతంలో రూ.10 కోట్లు మంజూరు చేశాం. కాని జగన్ వాటిని రద్దు చేశారు. మళ్లీ కూటమి అధికారంలోకి వస్తే వాటితో పాటు అనేకమైనవి అమలు చేస్తాం. ఆడబిడ్డలను చదివించాలనుకున్న పార్టీ టిడిపి. దేశంలో కులాలు, మతాల వారిగా సెన్సస్ తీస్తున్నారు. నైపుణ్యాలు సెన్సస్ కూడా తియ్యాలి. ఆడబిడ్డలను చదివించడమే గాక అవసరమైన పరిశ్రమలను ఏర్పాటు చేస్తాను. అబ్దుల్ కలాం చాలా సాధారణ కుటుంబం ఒక సైంటిస్ట్ అయ్యాడు. అవసరమైతే మైనారిటి సోదర, సోదరీమణులకు ఎన్ని కాలేజీలైనా పెట్టి చదువుకోవడానికి ప్రోత్సాహకాలు అందిస్తాను. వాలంటీర్లకు రూ.5వేలు ఇచ్చి జగన్ మోసం చేశారు. కాని నేను రూ.10 ఇచ్చేందుకు నిర్ణయించుకున్నాం. అంతేకాకుండా వాళ్లల్లో స్కిల్స్ పెంచి రూ. లక్ష సంపాదించేలా కృషి చేస్తాను. కలలకు రెక్కలు అనే కార్యక్రమంతో విద్యార్థులకు ఏ యూనివర్సిటీ అయినా ఏ దేశం వెళ్లినా వడ్డీ లేని రుణం ఇప్పించే బాధ్యత నాది. ముస్లింల కోసం గురుకు ల పాఠశాల 90 శాతం పూర్తి చేశాం.

## ఏప్రిల్ నెల పింఛన్లు మే 1న పింఛనుదారుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏప్రిల్ నెల పింఛన్లు మే 1న వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయడం జరుగుతుందని, బ్యాంక్ ఖాతా లేని వారికి వారి ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, పింఛన్ల కోసం సచివాలయాల వద్దకు పింఛనుదారులు రానవసరం లేదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర 16 రకాల పింఛనుదారులలో 75 శాతం మందికి బ్యాంకు ఖాతాలు ఉన్నాయని, వారికి పింఛన్లు మే ఒకటో తేదీనే వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయడం జరుగుతుందన్నారు. బ్యాంక్ ఖాతాలు లేని వారితోపాటు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, దివ్యాంగులు, బెడ్ రీడెన్ వారికి వారి ఇళ్ల వద్దనే మే 1 నుండి 5 తేదీ వరకు సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కావున పించన్దారులు ఎవ్వరూ పింఛన్ల కోసం సచివాలయాల వద్దకు రానవసరం లీదన్నారు. ఇదేవిధంగా మే నెల పింఛన్లు కూడా జూన్ 1 వ తేదీనే పింఛన్దారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని శశిభూషణ్ కుమార్ తెలిపారు.

## కులాలు...మతాలు కూడు పెట్టవు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కులాలు, మతాలు కూడు పెట్టవని, భావితరాలు పైకి రావడానికి, పేదరికాన్ని జయించడానికి కేంద్రం అనేక పథకాలు ఇచ్చిందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి చెప్పారు. మాజీ కార్పొరేటర్ అలుగుండ్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఊర్మిళా నగర్ లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైసీపీ అరాచకపాలనకు అంతం పలికేందుకు ప్రజలు సిద్ధమయ్యారని సుజనా చెప్పారు. సమర్థుడైన నాయకుడు, ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో చేసి చూపాలనే ధ్యేయంతో ముందుకు వస్తున్నానని సుజనా వివరించారు. నాయకత్వ లోపంతో, రాజకీయ కారణాలతో ఇప్పటివరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ అయిదేళ్ళలో జగన్ పాలనలో ఒక్క మంచి పని కూడా జరగలేదన్నారు. ప్రజలు ఓడిస్తారని తెలిసే నియోజకవర్గ ఎమ్మెల్యేని ట్రాన్స్ఫర్ చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు–మాజీ సర్పంచ్ బొమ్మసాని సుబ్బారావు, వి వెంకటేశ్వర రెడ్డి , 43వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కొనికి కొండయ్య, బీజేపీ నాయకులు విశ్వేశ్వరరావు, జనసేన నేత కోటి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుజనా వెనుక క్యారేజీలు పట్టుకుని తిరిగాడు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ లోక్ సభ స్థానం ఎంపీ అభ్యర్థి కేశినేని నానీపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న ధ్వజమెత్తారు. కేశినేని నాని విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తూ చంద్ర బాబును, సుజనా చౌదరిని నానా మాటలు అంటున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు, సుజనా విజయవాడ వెస్ట్ నియోజకవర్గాన్ని సింగపూర్ చేస్తామంటున్నారని, రోడ్లు వెడల్పు చేసే క్రమంలో పేదలను అక్కడ్నించి పంపించేస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నాడని బుద్ధా వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగపూర్ చేస్తామని చంద్రబాబు, సుజనా చౌదరి ఎప్పుడూ అనలేదని స్పష్టం చేశారు. విజయవాడ వెస్ట్ నియోజకవర్గాన్ని బెస్ట్ నియోజకవర్గం చేస్తానని మాత్రమే సుజనా చౌదరి అన్నారని బుద్ధా వివరించారు. నియోజకవర్గాన్ని బాగు చేస్తానని చెప్పడం తప్పా? అని ప్రశ్నించారు. ఒకప్పుడు క్యారేజీలు పట్టుకుని సుజనా చౌదరి వెంట తిరిగిన వ్యక్తి ఇవాళ సుజనా చౌదరినే తిడుతున్నాడని, కారణం ప్యాకేజి అని అన్నారు. ఇతడికి ప్యాకేజి ఇస్తే ఏమైనా చేస్తాడని బుద్ధా వెంకన్న విమర్శించారు.

## వైసీపీకి అనుకూలంగా ఎంసీఎంసీ వ్యవహరిస్తోంది




విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అధికార వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని విపక్షాలు ధ్వజమెత్తాయి. ఈ మేరకు ఎంసీఎంసీ తీరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి విపక్షాలు నేడు ఫిర్యాదు చేశాయి. వైసీపీ ఇస్తున్న ప్రకటనల్లో ప్రభుత్వ లోగో ఉంటోందని, పార్టీ ప్రకటనల్లో ప్రభుత్వ లోగో వాడుతున్నా ఎంసీఎంసీ అభ్యంతరం పెట్టడంలేదని ప్రతిపక్ష నేతలు ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో ప్రభుత్వ లోగోతోనే వైసీపీ ప్రచారం కొనసాగుతోందని వివరించారు. లోగో వాడకానికి ఎంసీఎంసీ ఎలా అనుమతిస్తుందని వారు ఆక్షేపించారు. ఎంసీఎంసీపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎన్నికల కదనరంగంలోకి యువగళం సారధి!

- 30 నుంచి నారా లోకేష్ సుడిగాలి పర్యటనలు
- రాష్ట్రవ్యాప్తంగా యువతతో ముఖాముఖి సభలు
- ఓడిన చోటే గెలవాలనే మంగళగిరి నుంచి పోటీ
- లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన ప్రముఖులు




అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై ప్రజలను చైతన్యంచేస్తూ యువగళం పేరుతో గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 3132 కి.మీ.ల మేర పాదయాత్రచేసిన యువనేత నారా లోకేష్ ఈనెల 30వతేదీ నుంచి ఎన్నికల కదన రంగంలోకి అడుగు పెట్టబోతున్నారు. జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్ర పునర్మిర్మాణం కోసం యువతను సంసిద్ధం చేయడమే లక్ష్యంగా లోకేష్ రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో వారంరోజులపాటు సుడిగాలి పర్యటన చేయనున్నారు. 30వతేదీన ఒంగోలులో ప్రారంభం కానున్న యువనేత లోకేష్ పర్యటన మే 6వతేదీన ఏలూరు వరకు కొనసాగనుంది. ఈనెల 30న ఒంగోలు, మే 1న నెల్లూరు, 2న రాజంపేట, 3న కర్నూలు, 4న నంద్యాల, 5న చిత్తూరు, 6న ఏలూరులో యువగళం సభలు కొనసాగుతాయి. ప్రతిరోజూ సాయంత్రం 4గంటల నుంచి 6గంటలవరకు యువతతో సాగే ముఖాముఖి సమావేశాల్లో యువతీ యువకుల సందేశాలను లోకేష్ నివృత్తి చేస్తారు. యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత లోకేష్ యువతతో నిర్వహించిన హలో లోకేష్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. అదేతరహాలో కొనసాగే యువగళం సభలకు భారీఎత్తున యువతీ యువకులు హాజరయ్యే అవకాశం ఉండటంతో కూటమి ఆధ్వర్యంలో విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి రోజూ ఓ పార్లమెంటు కేంద్రంలో యువతతో నిర్వహించే ఈ ముఖాముఖి సమావేశాల్లో రాబోయే ఎన్నికల్లో వారు నెరవేర్చాల్సిన బాధ్యతపై దిశానిర్దేశం చేయనున్నారు. అయిదేళ్ల జగన్ విధ్వంసక పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిపోగా, యువత బంగారు భవిష్యత్తును నాశనం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30లక్షల ప్రభుత్వోద్యోగాలను భర్తీచేస్తానని, ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్నజగన్ ఎటువంటి క్యాలెండర్ ఇవ్వకుండానే అయిదేళ్లు కాలయాపన చేశారు. జగన్మోసం కారణంగా రాష్ట్రంలో చదువుకున్న లక్షలాది యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూరు వంటి నగరాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి కల్పించారు. అయిదేళ్లలో రాష్ట్రానికి కొత్తగా ఎటువంటి పరిశ్రమలు రాకపోగా, జె–ట్యాక్స్ కోసం ఉన్న పరిశ్రమలను సైతం పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాల్సిన భారత్ బయోటెక్, అమర్ రాజా, ఫ్యాక్స్ కాన్, జాకీ. అదానీ డాటా సెంటర్ వంటివి పక్కరాష్ట్రాలకు వెళ్లిపోవడంతో స్థానిక యువత లక్షలాది ఉద్యోగావకాశాలు కోల్పోయారు. మూడు ముక్కలాటతో అమరావతి రాజధానిని నాశనం చేయడంతో లక్షమంది ఉపాధి అవకాశాలు కోల్పోయారు. ఉద్యోగాల కల్పన విషయంలో జగన్ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు తాము ఏవిధంగా భరోసా కల్పిస్తామో లోకేష్ వివరిస్తారు. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులభర్తీ, ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల ద్వారా అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన, ఉద్యోగం వచ్చేవరకు యువగళం పేరుతో ప్రతినెలా 3వేల రూపాయల నిరుద్యోగ భృతి వంటి హామీలపై యువతకు అవగాహన కల్పిస్తారు. మంగళగిరిని నెం.1గా మార్చాలన్న యువనేత నారా లోకేష్ సంకల్పానికి నియోజక వర్గ ప్రముఖుల నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తోంది. దుగ్గిరాల మండలం శృంగారపురం గ్రామం నుంచి మాజీ ఎఎంసీ ఛైర్మన్ ముత్తయ్య ఆధ్వర్యంలో 6వ వార్డు సభ్యురాలు కనపాల మేరికుమారి సహా 10 మంది, చినపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లవరపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 10 మంది, తాడేపల్లి పట్టణం 18వ వార్డుకు చెందిన కుంభ కిషోర్ ఆధ్వర్యంలో 20 మంది టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ యువనేత పసువు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తనను మంగళగిరితోపాటు మరో నియోజకవర్గంలో పోటీచేయాలని కొందరు సన్నిహితులు సూచించారని, అయితే ఓడిన చోటే గెలవాలన్న పట్టుదలతో మంగళగిరిలోనే పోటీచేస్తున్నానని చెప్పారు. దేశచరిత్రలోనే మొట్టమొదటిసారిగా దళితుడైన జీఎంసీ బాలయోగిని లోక్ సభ స్పీకర్ గా చేసిన ఘనత టీడీపీది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిభా భారతిని శాసనసభ స్పీకర్ గా చేశాం. దళితవాడలు అభివృద్ధి చెందాయంటే టీడీపీనే కారణం. జగన్ పాలనలో దళితులకు సంబంధించిన 27 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1గా ఉండాలనేదే టిడిపి లక్ష్యం. పార్టీలో కొత్తగా చేరినవారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం విజయానికి కృషిచేయాలని లోకేష్ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబదయ్య పాల్గొన్నారు.

## మేము పోలీసు బిడ్డలము మీతో ఎలా ఫైట్ చేయాలో తెలుసు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : పిఠాపురంలో పవన్ కల్యాణ్ ఓడించేందుకు ప్రత్యర్థులు కడప నుంచి రౌడీలను దింపుతున్నారంటూ ఆరోపిస్తున్న మెగాబ్రదర్ నాగబాబు.. తాజాగా జనసేన ప్రత్యర్థులకు మరో వార్నింగ్ ఇచ్చారు. సామాన్యులపై కూడా బెదిరింపులు వస్తున్నాయన్న ఆయన ఇలాంటి వారిని ఎలా ఎదుర్కోవాలో తమకు తెలుసని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన గీత అనే మహిళకు కడప నుంచి ఓ వ్యక్తి ఫోన్ చేసి బెదిరించాడంటూ ఆయన ఓ ఫోన్ కాల్ రికార్డింగ్‌ను షేర్ చేశారు. ఈ ఆడియోలో.. అవతలి వ్యక్తి.. గీతను పవన్ మాటలు వినొద్దనడం, ఆమె తాను స్వతంత్ర అభ్యర్థిగా వేశానని చెప్పడం వినొచ్చు. పిఠాపురంలోకి కడప నుంచి గుండాలను దింపుతున్నారనడానికి ఇదో నిదర్శనమని నాగబాబు అన్నారు. ఓ మహిళ పిఠాపురంలో ఇండిపెండెంట్‌గా పోటీ చేయకూడదా? అని ప్రశ్నించారు. గీత అనే పేరున్న వాళ్లెవరూ పోటీ చేయకూడదా? అని ప్రశ్నించారు. జనసేన అభ్యర్థుల పేర్లున్న డమ్మీ వ్యక్తులతో మీరు పోటీ చేయించలేదా? అని ప్రశ్నించారు. కానీ ఇలాంటి నీచమైన పనులు తాము చేయలేదని అన్నారు. గీత పేరుతో ఉన్న వ్యక్తి నామినేషన్ వేయడం యాధృచ్ఛికమని పేర్కొన్నారు. బెదిరింపులకు దిగేవారి సంగతి తేలుస్తామని నాగబాబు వార్నింగ్ ఇచ్చారు. మీరు ఓడిపోయే దశలో ఉన్నారు. అందుకే అతి చేస్తున్నారు. దావూద్ ఇబ్రహీంను తెచ్చినా మేము ధైర్యంగా ఎదుర్కొంటాం. చేతులు కట్టుకుని కూర్చోం. పిఠాపురంలో ఎవ్వరినైనా బెదిరిస్తే గట్టి గుణపాఠం తప్పదు.

## జగన్ వాగ్దానాలన్నీ మద్యం బ్రాండ్‌లకే పరిమితం

- మంత్రులకే అపాయింట్‌మెంట్ ఇవ్వని సిఎం
- వైఎస్ఆర్ పాలనకు, జగన్ పాలనకు పోలిక ఉందా?
- టెక్కలి ఎన్నికల ప్రచార సభలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల



టెక్కలి: జగన్ పాలనలో మంత్రులకే సీఎం అపాయింట్‌మెంట్ దొరకలేదని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. వైఎస్ఆర్ ఆశయాలు నిలబెడతారనే ప్రజలు జగన్‌కు ఓట్లేశారని అన్నారు. వైఎస్ఆర్ పాలనకు, జగన్ పాలనకు పోలిక ఉందా? అని ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆమె ప్రసంగించారు. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామన్న హామీ నెరవేరిందా?ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలను ఈ ప్రభుత్వం కళాశాలలకు చెల్లించలేదు. దీంతో కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. ప్రజలకు ఏం మేలు చేశారని జగన్‌కు ఓటేయాలి? వైఎస్ఆర్ ప్రజాదర్బార్ పెట్టి ప్రజల మధ్యే ఉండేవారు. జగన్ ఎప్పుడైనా ప్రజలతో మమేకమయ్యారా? మద్యపాన నిషేధం చేయకపోతే మళ్లీ ఓట్లు అడగనని చెప్పారు.. చేశారా? మద్య నిషేధం చేయలేదు కదా.. చివరికి సర్కారే మద్యం అమ్ముతోంది. ఇదేనా మాట నిలబెట్టుకోవడం అంటే. బూమ్..బూమ్, స్పెషల్ స్టేటస్.. ఇలా ప్రపంచంలో ఎక్కడా లేని బ్రాండ్లు ఏపీలోనే ఉన్నాయి. జగన్ వాగ్దానాలన్నీ మద్యం షావుల్లోనే నిలబెట్టుకున్నట్టుంది. నాసిరకం మద్యం కారణంగా రాష్ట్రంలో 25 శాతం మంది చనిపోతున్నారు. జగన్ దేనికి సిద్ధం.. రూ.8లక్షల కోట్లు అప్పు చేయడానికా? ప్రజల నెత్తిన కుచ్చుటోపీ, చెవిలో పూలు పెట్టడానికా? దేనికి సిద్ధం అని ధ్వజమెత్తారు.

## చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్రలేపడమే

- సాధ్యం కాని హామీలతో మరోసారి ప్రజలకు మోసం
- పేదల కోసం చంద్రబాబు ఏ ఒక్క పథకాన్ని అమలు చెయ్యలే
- వెంకటగిరి ఎన్నికల ప్రచారంలో సీఎం జగన్



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి :వెంకటగిరి... సాధ్యం కాని హామీలతో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేస్తున్నారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబును నమ్మడమంటే.. పడుకున్న చంద్రముఖిని నిద్రలేపడమేనని ఎద్దేవా చేశారు. 14 ఏళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే పథకం ఒక్కటైనా ఉందా అంటూ ప్రశ్నించారు. పేదల కోసం చంద్రబాబు ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదన్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీడీపీపై సీఎం జగన్ సంచలన ఆరోపణలు చేశారు.2014లో బీజేపీ, జనసేనతో కలిసి టీడీపీ సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కి ప్రజల జీవితాలతో చెలగాటమాడారని ఆరోపించారు. రైతుల రుణమాఫీ, పొదువు సంఘాల రుణాల మాఫీ చేయలేదని విమర్శించారు.ఆడబిడ్డ వుట్టిన వెంటనే రూ.25 వేలు బ్యాంకు అకౌంట్లో డిపాజిట్ చేస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ.2,000 నిరుద్యోగ భృతి అందిస్తామని హామీలిచ్చిన చంద్రబాబు గతంలో ప్రజలను, నిరుద్యోగులను దారుణంగా మోసం చేశారని విమర్శించారు. మోసకారి చంద్రబాబును నమ్మడమంటే.. చంద్రముఖిని నిద్రలేపడమేనని, వులినోట్లో తల పెట్టడమేనని జగన్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే తాము ఐదేళ్లుగా అమలు చేస్తున్న పథకాలు గంగలో కలిసిపోతాయని తెలిపారు. ఈ ఎన్నికలు ప్రజల తలరాతను మార్చే ఎన్నికలని, ప్రజలు ఆలోచించి మంచి చేసే పార్టీకి మాత్రమే ఓటు వేయాలని జగన్ కోరారు.

## టీడీపీలో చేరిన కోడికత్తి శ్రీను

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : వైఎస్ జగన్‌పై హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ బెయిలుపై బయటకు వచ్చిన కోడికత్తి శ్రీను కుటుంబంతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని భావించానని, పరిస్థితులు అందుకు అనుకూలించకపోవడంతో టీడీపీలో చేరినట్టు శ్రీను తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి కావడం కోసం చేసిన ప్రయత్నం వల్ల తాను ఐదేళ్లు జైలులో మగ్గిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు అన్ని పార్టీల నుంచి మద్దతు లభించిందని, అయితే తాను అభిమానించిన వైసీపీ నుంచి మాత్రం ఎవరూ సహకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఈ రోజు బతికి ఉండడానికి ఎస్సీ సంఘాలు, ప్రతిపక్షాలే కారణమన్న ఆయన.. తన విడుదలకు కారణమైన అన్ని పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధికి బాటలు వేద్దాం కలిసి రండి : సుజనా చౌదరి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని కాలనీల్లో అభివృద్ధికి చేయి చేయి కలపండి- విజయాన్ని అందించండి... సమష్టిగా ప్రగతిగా అడుగులేద్దామని ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. రాజరాజేశ్వరి పేట జనప్రియ అపార్ట్ మెంట్ వాసుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి విజయవాడ టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభివృద్ధి కమిటీ పెద్దలు పెరవలి చంద్రశేఖర్, టీడీపీ నాయకుడు మహమ్మద్ రఫీ వారికి ఘన స్వాగతం పలికారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల వినతి పత్రాన్ని సుజనాకు కమిటీ పెద్దలుఅందజేశారు. బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని జనప్రియ అపార్ట్ మెంట్ వాసులు చెప్పారు. తనపై జనప్రియ అపార్ట్ మెంట్ వాసులు చూపిన ఆదరాభిమానాలు మరువలేనివని సుజనా అన్నారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించి రాజరాజేశ్వరి పేటను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. జనప్రియ అపార్ట్ మెంట్ వాసులు తక్షణ పరిష్కారం కోసం యాభై శాతం డిస్కౌంట్ తో సుజనా ట్రస్ట్ నుంచి మినీ ఎలక్ట్రికల్ బస్సు ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు నియోజవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం 22డివిజన్లలో ఎంపీ, ఎమ్మెల్యే కార్యాలయాలను ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. ఎన్డీఏ కూటమిని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి అందరూ ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. పాటు వెనుకబడిన పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ధ్యేయంగా కృషి చేస్తామని అన్నారు.

# రాయలసీమ ద్రోహి జగన్



● మంత్రాలయంలో వలసలకు అడ్డుకట్ట వేస్తాం ● సూపర్ సిక్స్ - సక్సెస్ - జగన్ రెడ్డి మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్
● బోయ, కురబ సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది టిడిపినే ● జగన్ ప్యాలెస్ కొల్లగొట్టి పేదల పొట్ట నింపడమే క్లాస్ వార్
● రాజకీయ పిచ్చితో గత నెలలో 33 మంది పింఛన్ దారులను పొట్టన పెట్టుకున్న జగన్ ● రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసే బాధ్యత నాది ● మంత్రాలయం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

మంత్రాలయం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మంత్రాలయంలో మార్పు వస్తుంది. మంత్రాలయం నియోజకవర్గానికి రాబోయేవి అన్ని మంచి రోజులే. అది మీ అందరికి నా భరోసా. గురురాఘవేంద్ర స్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి మంచి జరగాలి. ఖాధర్ లింగ స్వామి, ఉరకొండ ఈరన్న స్వామి ఆశీస్సులు కూడా మెండుగా ఉండాలి. గతంలో ఆ దేవాలయానికి రూ.8.50 కోట్లు ఇచ్చి అభివృద్ధి చేశాం. రేపు జరిగే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించడానికి మీరంతా సిద్ధంగా ఉన్నారు. మన మీటింగ్ లు గలగల జగన్ మీటింగ్ లు వెలవెల. దీనిని బట్టి గెలువు కూటమిదే అని అర్థమౌతుంది. కురవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అభ్యర్థిగా అవకాశం కల్పించాం. అదే విధంగా మంత్రాలయానికి బోయ వర్గానికి చెందిన రాఘవేందర్రెడ్డిని ప్రోత్సహించాం. నాకు మంచి మిత్రుడు, పార్టీకి బాగా పని చేసిన వ్యక్తి తిక్కారెడ్డి. జగన్ రెడ్డివి అన్ని మోసాలే. మన సామాజిక న్యాయం మీరు చూస్తే పార్లమెంట్ కు కురవ అభ్యర్థి నాగరాజుకు ఇచ్చాం. అదే విధంగా ఎక్కువగా బోయ వర్గం ఎక్కువగా ఉన్నందున రాఘవరెడ్డికి ఇచ్చాం. ఆదోనిలో డెంటల్ పార్థసారధికి ఇచ్చాం. ఆలూరులో లింగాయత్ వర్గానికి చెందిన వ్యక్తిని అభ్యర్థిగా నిలబెట్టాం. కుడమూరులో ఎస్సీ మాదిగకు ఇచ్చాం. పత్తిపాడు ఈడిగ వర్గానికి చెందన వ్యక్తికి ఇచ్చాం. కర్నూలులో వైశ్యలకు ఇచ్చాం. నంద్యాలలో ముస్లిం వర్గానికి చెందిన ఫరూక్ కి ఇచ్చాం. ఇదే నిజమైన సామాజిక న్యాయం. అదే వైసీపీలో ముగ్గురు రెడ్లకు ఇచ్చారు. ఆదోని, మంత్రాలయాలను ఇద్దరు అన్నదమ్ములు దోచుకుంటున్నారు. ఓట్లు మీవి దోపిడి వీళ్లవి. వాళ్ల పొట్టలు పెరిగిపోయాయి, మీ పొట్టలు కరిగిపోయాయి.

**కూటమితోనే మంత్రాలయం అభివృద్ధి సాధ్యం**

ఒక సాధారణ ఎంపీటీసీ అభ్యర్థి నాగరాజును ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాం. పార్లమెంట్ మనమే గెలువబోతున్నాం. పేద వాళ్లకు సీట్లు ఇచ్చి సామాజిక వర్గాలను ఆదుకున్నారని ప్రతి ఊరులోను చర్చ జరగాలి. పక్కనే తుంగభద్ర ఉన్నా తాగటానికి నీళ్లు లేవు. గురురాఘేవంద్ర ఎత్తిపోతల పని చేస్తుందా? కాని ఆ ఏట్లో ఉండే ఇసుక మాఫియా జరుగుతుంది. మీ నదిలో ఇసుకుంటే దొంగిలిచ్చ్ బాలనాగిరెడ్డి ఏ రోజైనా ఒక్క రూపాయి ఖర్చు పెట్టాడా? రోడ్లు ఒక్క కి.మీ. వేశారు. ఒక్కరికి ఉద్యోగం ఇప్పించారా? బడుగు జీవుల రక్తం తాగే దుర్మార్గులు బాలనాగిరెడ్డి, సాయిప్రతాప్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యేలు. బీజేపీ నాయకులు రామకృష్ణ, జేఎస్పీ నాయకులు రామాంజనేయులు, జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న, బీజేపీ ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, మరో వైపు జన సైనికులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు. కూటమితోనే మంత్రాలయం అభివృద్ధి అవుతుంది. ఈముఖ్యమంత్రి ఒక సైకోని నమ్ముకొని అందరూ మునిగిపోయారు.

**పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసే బాధ్యత కూటమిది**

ఐదేళ్ల పాలనలో మీ జీవితాల్లో మార్పు వచ్చిందా? రాయలసీమలో 52 సీట్లు ఉన్నాయి. మోసాలు, అబద్దాలు చెప్పి ఓట్లు దండుకున్నారు. పాదయాత్రలో నెత్తిన చెయ్యి పెట్టాడు, బుగ్గలు నిమిరాడు, ముద్దులు పెట్టడంతో మీరు కరిగిపోయారు. ఉగ్రవాది నాటకానికి ప్రజానీకం కరిగిపోయారు. ఈ ప్రాంతానికి అన్ని సీట్లు వైసీపీని గెలిపించారు. మా కౌతాలానికి ఒక్క పని చేశావా? మా కర్నూలు, మా రాయలసీమకు ఒక్క పని చేశావా అని అడుగుతున్నాను. జగన్ రెడ్డికి నీటి విలువ తెలుసా? సాగు, తాగు నీరు ఎక్కడుంటే అక్కడ ప్రజల సుఖసంతోషాలతో ఉంటారు. వ్యవసాయం, కాలేజీలు, స్కూళ్లు అన్ని బాగుంటారు. ఈ ప్రాంతంలో నీళ్ల లేక 80వేల మంది వేరే ప్రాంతాలకు వలసపోతున్నారు. కౌతాలం నుంచి వలస పోకుండా వేరే ప్రాంతం నుంచి ఇక్కడకి వచ్చేలా చేయడమే నా ప్రాధాన్యత. రాయలసీమలో 102 ఇరిగేషన్ ప్రాజెక్టులను రద్దు చేశారు. రాజోలు బండ డైవర్షన్ స్కీంకి రూ.1,955 కోట్లు ఇస్తే ఖర్చు పెట్టకుండా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. వేదావతి ఎత్తిపోతలకు జీవో నెం. 77 ద్వారా రూ.1,942 కోట్లు ఇస్తే పంపు హౌస్, కెనాల్ పనులను నిలిపివేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు 2015లో డీపీఆర్ సిద్ధం చేసి కొడుమూరులో ప్రారంభిస్తే నిలిపివేశారు. గురురాఘవేంద్ర ప్రాజెక్టును గాలికి వదిలిపెట్టారు. 12 లిఫ్ట్ లను పట్టించుకోలేదు. పులికనుమను టిడిపి ప్రారంభించింది. కుమ్మలూరు లిఫ్ట్, వల్లూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు పూర్తి చేస్తే జగన్ నిలిపివేశారు. 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ తో పరికరాలు ఇస్తే జగన్ వాటన్నింటిని రద్దు చేశారు. ప్రజలకు న్యాయం చేయాలని మేం చూస్తే జగన్ రెడ్డి విధ్వంసంతో చీకటి రోజులుగా మార్చారు. సైకో పోతేనే మీ జీవితాల్లో వెలుగులు వస్తాయి. రూ.10 ఇచ్చి రూ.100 భారం వేసి రూ.1000 దోచారు. ఈ రాష్ట్రంలో ఒక్క సైకో దగ్గరే డబ్బులు ఉన్నాయి. జగన్ ప్యాలెస్ కొల్లగొట్టి పేదల పొట్టి నింపడమే క్లాస్ వార్.

**దేశంలో ఎక్కడా లేని విధంగా నాశిరకం మద్యం బ్రాండ్లు**

బాధుడే బాధుడులో కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచారు. గతంలో రూ.200 కరెంట్ ఛార్జీ రూ.1000 అయ్యింది. నేను అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెరగవు. మీ ఊరికి కావాల్సిన కరెంట్ మీ ఊరులోనే తయారు చేస్తాం. పెట్రోల్ డిజిల్ ధరలు పెరిగాయి. గతంలో క్వార్టర్ బాటిల్ రూ.60 ఇప్పుడు రూ.200కి పెంచారు. అంటే రూ.140 డబ్బులు సైకో జేబులోకి వెళ్లాయి. పేద వాళ్లను నిరుపేదలను చేశారు. పేదవాళ్ల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. ఆడబిడ్డల మాంగళ్యాలను తెంచేతున్నారు. అందుకే పక్కనే కర్నాటకకు వెళ్లి క్వార్టర్ కొనుకొని, పెట్రోల్ డిజిల్ అక్కడే కొట్టించుకున్నారు. బూం బూం, స్పెషల్ స్టేటస్, ప్రెసిడెంట్ మెడల్ అంటూ నాశిరకం మద్యాన్ని తీసుకువచ్చారు. ఒకప్పుడు ట్రాక్టర్ ఇసుక ఉచితంగా వచ్చేది కాని నేడు రూ.5వేలకు పెంచారు. ఎవడికైనా ఉద్యోగం వచ్చిందా? డీఎస్సీ పెడతాడా? జాబ్ క్యాలెండర్ ఇచ్చాడా? యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా జే బ్రాండ్స్, డ్రగ్స్ ఇచ్చాడు. మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే పెడతాను. జాబ్ క్యాలెండర్, పోలీస్ ఉద్యోగాలు ఇస్తాం. 20 లక్షల ఉద్యోగాలు ఐదేళ్లల్లో ఇస్తాం. ఇంటింటికి కుళాయి ద్వారా తాగు నీరు అందిస్తాం. రూ.1,400 కోట్లు మంజూరు చేస్తే అటకెక్కించారు. నేను ముఖ్యమంత్రి అయిన వెంటనే రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం. జగన్ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్. యువత సైకిల్ ఎక్కి, తెలుగుదేశం, జనసేన, బీజేపీ జెండాలు పట్టుకొని ఊరూరు వెళ్లి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దండి. ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేది సైకిల్. అంగన్ వాడీ, హోంగార్డులు, టీచర్లు, ప్రభుత్వ ఉద్యోగాలు, పెన్షనర్లకు న్యాయం చేస్తాం. రోడ్లని బాగు చేసే బాధ్యత నాది. రోడ్లు అధ్వానంగా మారిపోయాయి.

**జగన్ రాజకీయ పిచ్చితో పింఛన్ దారులను ఇబ్బందులు పెట్టవద్దు**

సూపర్ సిక్స్ తో మీ ముందుకు వచ్చాను. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్. జగన్ రెడ్డి నవరత్నాలు నవమోసాలు. జగన్ మేనిఫెస్టోకి జీరో మార్కులు వస్తాయి. ఒక్క హామీని పూర్తి చేయలేదు. ప్రజల జీవనం కోసం భయటకు వెళుతున్నారు. ఈ ప్రాంతంలో నీళ్లు లేక పెళ్లిళ్లు, పండుగలు కూడా చేసుకోలేకపోతున్నారు. టెక్నాలిజీ యుగంలో నీళ్లు లేవంటే గుండె తరక్కుపోతుంది. అందుకే సూపర్ సిక్స్ లో మా ఆడబిడ్డలకు మహాశక్తి కింద నాలుగు కార్యక్రమాలు అమలు చేస్తాం. డ్వాక్రా సంఘాలు, కాలేజీల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లను టిడిపి తెచ్చింది. ఆడబిడ్డ నిధి కింద ఒక్కో ఆడబిడ్డకు రూ.1,500 ఇస్తాం. తల్లికి వందనం కింద పిల్లల చదువులు నిమిత్తం ఒక్కో పిల్లవాడికి రూ.15,000 ఇస్తాం. ఎంత మంది ఉంటే అందరికి ఇస్తాం. అందరిని చదివించే బాధ్యత నాది కూటమికి ఓట్లు వేసేబాధ్యత మీది. దీపం పథకాన్ని తెచ్చాం.3 సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సౌకర్యం కల్పిస్తాం. రాష్ట్ర ప్రగతితో పాటు ఆడబిడ్డల భవిష్యత్ కూడా కాపాడతాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. పేదరికం లేని సమాజం చూడాలనేదే నాధ్యేయం. సంపద సృష్టించి ఆదాయం పెంచి దానిని ప్రజలకు పంచుతాను. ఆడబిడ్డలను లక్షాదికారులుగా చేసే బాధ్యత నాది. సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. వ్యవసాయాన్ని ఆదుకుంటాం. రైతుకు రూ.20వేలు ఇచ్చే బాధ్యత మాది. జగన్ రెడ్డి ఏం చేయలేక స్టిక్కర్ ఆటలాడుతున్నారు. రైతు కూలీలను ఆదుకుంటాను. ప్రతి ఒక్క పేదవాడికి రెండు, మూడు సెంట్లు ఇంటి జాగా ఇస్తాను. సైకో ఇచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేయను. కేంద్రం 5 కేజీల బియ్యం ఇస్తుంది. అంతే కాకుండా గతంలో కందిపప్పు ఇచ్చేవాళ్లం ఇప్పుడు వస్తున్నాయా? అంతేకాకుండా 8 రకాల వస్తువులు ఇచ్చేవాళ్లం ఇప్పుడు వస్తున్నాయా? అన్న క్యాంటీన్లు రద్దు చేశాడు. అందరికి పింఛన్లు ఇస్తాం. పింఛన్లు ప్రవేశపెట్టింది ఎన్టీఆర్. రూ.200 నుంచి రూ.2000 పెంచాం. జూన్ 04న ఎన్నికల ఫలితాలు వస్తాయి కాని ఏప్రిల్ నుంచే రూ.4వేలు ఇచ్చే పూచి నాది. జగన్ రెడ్డి రాజకీయ పిచ్చితో పింఛన్ల పేరుతో గత నెలలో 33 మంది వృద్ధులను చంపేశారు. పేద వాళ్ల జీవితాలతో ఆడుకోవద్దు.

**కౌతాలంలో 100 పడకల ఆసుపత్రి కట్టిస్తాం**

ఉగాది రోజున అమరావతిలో మూడు ట్రాక్టర్లో మంత్రాలయం నుంచి వలస వచ్చారు. నా మనస్సు కరిగిపోయింది. మొదటి ప్రాధాన్యత కౌతాలానికి ఇచ్చి సమస్యలను పరిష్కారం చేస్తాను. గురురాఘవేంద్ర 9 ఎత్తిపోతలను బాగు చేస్తాం. రూ.1,400 కోట్లతో ప్రారంభించిన ప్రాజెక్టును పూర్తి చేస్తాం. కౌతాలంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తాం. నీరు, విద్య, ఆరోగ్యం, ఉపాధితో పేదరికం నిర్మూలనే ధ్యేయంగా పని చేస్తాను. 175 అసెంబ్లీలో, 25 పార్లమెంట్ లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు.

## వైసీపీ ట్రాప్‌లో పడొద్దు క్రైస్తవులకు అండగా ఉంటా



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : నియోజకవర్గ క్రైస్తవుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తానని పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లంబాడీ పేట బేతెస్ట్ చర్చ్ ను సుజనా చౌదరి ఆదివారం సందర్శించారు. సుజనాకు క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ పాస్టర్ అప్పికట్ల జవహర్ స్వాగతం పలికారు. క్రిస్టియన్ల సమస్యలను సుజనా అడిగి తెలుసుకున్నారు. సలహాలు సూచనలు స్వీకరించారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలని సుజనాని పాస్టర్ కాటూరి మోజెస్ పాస్టర్ అప్పికట్ల జవహర్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. క్రైస్తవులు, ముస్లిం మైనారిటీలపై ఎన్డీఏ కూటమికి చిత్తశుద్ధి ఉందని ఈ సందర్భంగా సుజనా చెప్పారు. క్రైస్తవులను రెచ్చగొడుతూ వైసీపీ రాజకీయ పబ్బం గడుపుతోందని దుయ్యబట్టారు. బీజేపీ అంటే అభద్రతాభావం పోగొట్టుకోవాలని, వైసీపీ మాటలు నమ్మవద్దని అన్నారు. క్రైస్తవుల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు. నియోజక వర్గ క్రైస్తవలందరూ తమకు అండగా ఉండి భారీ మెజారిటీతో గెలిపించాలని సుజనా విజ్ఞప్తి చేశారు.

# వైసీపీని గెలిపిద్దాం

**నగరాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొరగంజి జగన్**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో పశ్చిమ వైసిపి అభ్యర్థి ఆసిఫ్ ను గెలిపించుకుందామని నగరాల సామాజిక వర్గానికి నగర నాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొరగంజి జగన్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తపేటలోని కొరగంజి ఫంక్షన్ హాల్ లో జరిగిన నగరాల ఆత్మీయ సమావేశంలో వైసీపీ పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్ ని ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ నగరాల సామాజిక వర్గానికి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ఎంతో తోడ్పాటు అందించారని కొనియాడారు. వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రభుత్వంలో నగరాలు సామాజిక వర్గాన్ని రాష్ట్రవ్యాప్తంగా బీసీల్లో చేర్చడంతో పాటుగా విజయవాడ నగర మేయర్ పదవి, దుర్గ గుడి చైర్మన్ పదవి ఇంకా అనేక పదవులను నగరాలకు ఇవ్వడం జరిగిందన్నారు. నగర నాడు రాష్ట్ర అధ్యక్షుడు పోతిన వర్రప్రకాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నగరాల పట్ల ఎంతో సానుకూల దృక్పథంతో ఉందని కొనియాడారు. వైసీపీని గెలిపించేందుకు నగరాల కులస్తులంతా కృషి చేయాలని కోరారు. పశ్చిమ లో మనమంతా కలిసికట్టుగా వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ ని గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరాల సామాజిక వర్గ ప్రముఖులు కొరగంజి భాను, ఏనుగుల లక్ష్మణరావు, పొట్నూరి రాజా ,పోతిన శంకర్, ఇద్దిపిల్లి పవన్, ముదిలి మోహన్రావు, బంక అప్పారావు, బంక హనుమంతరావు ,నాగోతి కన్నయ్య, నాగోతి వెంకటేశ్వరరావు, ఏనుగుల అప్పారావు, పిల్లా సతీష్ ,బుల్లి రాజు, పైలా వెంకటరమణ, అప్పలరాజు, నందికేశ్వరరావు, వాండ్రాశి రాము, నాగోతి బుజ్జి, ప్రసాదు, హరి ,పోతిన కనకరాజు, నాగోతి గురు, సత్యాల కృష్ణ, బైపిల్ల రమేష్ ,ముదిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బతుకు కోరేవారు కావాలా?... బలి కోరుకునేవారు కావాలా?

● ఇద్దరు 'కే'లు కలిస్తే మరలా కల్లోలమే : ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ● మీ కలయిక ప్రజల శాంతి కోసమా? మీ ఇరువురి అధికారం కోసమా? ● గత 75 ఏళ్లలో జరగని అభివృద్ధి గత నాలుగేళ్లలో జరిగింది వాస్తవం కాదా?
● ప్యాపిలిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



నంద్యాల, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్యాపిలి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్.రాచర్ల, బోయినచెరువు పల్లె, కొమ్మెమర్రి, హుస్సేనావురం, వెంగళాంపల్లె గ్రామల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రాచర్ల గ్రామంలో మంత్రి మాట్లాడుతూ బతుకు కోరేవారు కావాలో..బలికోరుకునేవారు కావాలో ప్రజలు విచక్షణ, విజ్ఞతతో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. పది మంది బతుకు కోరేవాడు నాయకుడు..తాను నాయకుడిగా ఎదగడం కోసం అమాయక ప్రాణాలను బలి చేసేవాడు స్వార్థపరుడన్నారు. ఇద్దరు 'కే'లు కలిస్తే డోన్ నియోజకవర్గంలో కల్లోలం మొదలవుతుందన్నారు. మంచి చేశానని నమ్మి ప్రజలు మరో అవకాశమిస్తే అభివృద్ధి కొనసాగుతుందన్నారు. మూడుతరాల పోరు అధికారం కోసం కలిసిపోతే అమాయకుల ప్రాణాలు తిరిగొస్తాయా అని ప్రశ్నించారు. శాంతి కోసమో, అవగాహనతోనో కాకుండా ..ఎన్నికల ముందు అధికార దాహంతో రెండు వర్గాలు చేతులు కలపడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కలయికను ఆయా నాయకుల వెంట ఉండి ప్రాణాలు కోల్పోయి, కేసులతో సర్వం కోల్పోయి, ఇంటి పెద్దలను దూరం చేసుకుని దిక్కులేని వాళ్లుగా మిగిలిపోయిన బాధిత కుటుంబాలు హర్షిస్తాయా? ప్రజలు ఒప్పుకుంటారా? అని ప్రశ్నించారు.

డోన్ కు వచ్చిన 15 రోజులకే జీవులు వేసుకుని వచ్చి కుర్చీలతో కొట్టుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరలా ఫ్యాక్షన్ రాజకీయాలు చేయడానికి వచ్చారా అంటూ ప్రశ్నించారు. నేతలు వారి స్వార్థానికి జై కొట్టి..ఇన్నాళ్లు ఎవరితోనైతే ఫ్యాక్షన్ నడిపారో ఇవుడు వారితోనే కలిసిపోవడం ఏం రాజకీయమన్నారు. డోన్ లో తిరుగుతూ ప్యాపిలిలో కొట్టుకుని బేతంచెర్ల మీదుగా వెళ్లి లద్దగిరిలో కూర్చుంటారా అన్నారు. ప్రతీకార దాడులు, ఘర్షణలు ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్ ఎలా ఉంటుందో ప్రజలే తేల్చుకోవాలన్నారు. ప్రజలకోసం , ప్రజా క్షేమం కోసం, కులమతాలకతీతంగా చేసిన అభివృద్ధి కోసం మేమున్నంత వరకూ ప్రజలను రౌడి రాజకీయాల నుంచి కాపాడుకుంటామన్నారు.

## టిడిపిలో చేరిన ఇస్లామిక్ ఫ్రంట్ కీలకనేత అక్రమ్!



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : మంగళగిరి నియోజకవర్గంలో వైకాపాకు మరో షాక్ తగిలింది. మంగళగిరి సమగ్రాభివృద్ధికి కలిసి రావాలన్న యువనేత నారా లోకేష్ పిలుపుతో పలువురు ప్రముఖులు టిడిపిలో చేరుతున్నారు. మంగళగిరి పట్టణానికి చెందిన వైసీపీ నేత, ఇస్లామిక్ ఫ్రంట్ కన్వీనర్ షేక్ అక్రమ్ 200 మంది అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. తాడేపల్లి పట్టణ 22వ వార్డు అధ్యక్షులు షేక్ బుడే ఆధ్వర్యంలో షేక్ ఖాజా, షేక్ బాషా, షేక్ ముక్తియార్ సహా 22 ముస్లిం మైనార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఉండవల్లి నివాసంలో యువనేత లోకేష్ వీరందరికీ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలకు మొట్టమొదటి సారిగా కార్పొరేషన్ ఏర్పాటుచేసింది అన్న ఎన్టీఆర్. తర్వాత చంద్రబాబునాయుడు హజ్ హౌస్ నిర్మించారు. మైనార్టీల్లో పేదలు ఎక్కువగా ఉన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల కోసం రంజాన్ తోఫా, దుల్హన్, హజ్ యాత్రకు సబ్సిడీ, రంజాన్ సమయంలో మసీదులకు రంగుల కోసం నిధులు, షాదీ ఖానాల నిర్మాణం, విదేశీ విద్య, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి అనేక కార్యక్రమాలను చేపట్టాం. జగన్ వచ్చిన తర్వాత అవన్నీ రద్దు చేశారు. అధికారంలోకి వచ్చాక ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేసి పేద ముస్లింలకు సబ్సిడీ రుణాలు అందజేస్తాం. మైనార్టీ విద్యార్థుల కోసం కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటుచేస్తాం. తాడేపల్లి ప్యాలెస్ లో పెద్ద సైకో, మంగళగిరిలో చిన్న సైకో ఉన్నారు. గత నెలరోజులుగా అక్రమ్ ని వేధిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక మైనారిటీలపై తప్పుడు కేసులు ఎత్తివేసి గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.

### ఉద్యోగులకు పనిచేసే జిల్లాలోనే

## పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

**అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఏం.ఎన్.హరింద్ర ప్రసాద్**



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : పోస్టల్ బ్యాలెట్ సెంట్రల్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో భాగంగా తొలి విడతలో 80,111 ఫారం -12 లు, 10,123 ఫారం-12డి లు మార్పిడి చేసుకోవడం జరిగింది. ఎన్నికల విధుల్లో ఉన్న రెగ్యులర్ (ఫారం -12), అత్యవసర సేవల (ఫారం -12డి) ఉద్యోగులకు పనిచేసే జిల్లా లోనే పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో పోస్టల్ బ్యాలెట్ల తొలి ఎక్స్ఛేంజి కార్యక్రమం ఆదివారం జరిగింది. అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఏం.ఎన్.హరింద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సెంట్రల్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో 26 జిల్లాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో 26 జిల్లాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్లు వారి జిల్లాలో సేకరించబడిన ఫారం -12 లు మరియు ఫారం-12డి లతో హాజరయ్యారు. ఏ ఏ జిల్లాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్ లను ఆయా జిల్లాల పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు అందజేసుకున్నారు. ఈ ఎక్సేంజ్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులకు అనుగుణంగా ఆయా జిల్లాల పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు ఖాళీ పోస్టల్ బ్యాలెట్ లతో మే 3 వ తారీఖున తిరిగి ఈ సెంట్రల్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి హాజరై ఏ జిల్లాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్ లను ఆ జిల్లాల పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు అందజేస్తారు. ఈ విధంగా అందిన ఖాళీ పోస్టల్ బ్యాలెట్ లను సంబధిత ఉద్యోగులకు అందజేసి, ఆయా ఉద్యోగులు ఓటు వేసిన తదుపరి మళ్లీ ఆ పోస్టల్ బ్యాలెట్ లను మే 10 వ తేదీన తిరిగి ఈ సెంట్రల్ ఎక్సైజ్ కార్యక్రమం ద్వారా ఆయా జిల్లాలకు పంపించడం జరుగుతుంది. తొలిసారిగా జరిగిన ఈ సెంట్రల్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో ఫారం - 12 లకు సంబంధించి అత్యధిక మొత్తంలో విశాఖపట్నం జిల్లా నుండి 5,625 దరఖాస్తులు రాగా, అత్యల్పంగా 969 దరఖాస్తులు అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి వచ్చాయి.

ఫారం -12 డి లకు సంబంధించి అత్యధిక మొత్తంలో 999 దరఖాస్తులు పల్నాడు జిల్లా నుండి రాగా, అత్యల్పంగా 25 దరఖాస్తులు శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చాయి. జాయింట్ సీఈఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఈవో మల్లిబాబు తదితరులతోపాటు అన్ని జిల్లాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4

సోమవారం 29 ఏప్రిల్ 2024

editpage@suryaa.com

## ప్రకృతీకరణ



కలగా మిగులుతుందో ఇది చివరకు
ఏ అంకాలులేని నాటకమై
మొదలు నుంచి అంతం దాకా
దశదిశల గాలులను వూని
కొండలు నదులను ఆవహించి
విలక్షణ మేలు జాతి వంగడంలా
వలస పక్షి అలువు రేఖ కానరాదు
కొమ్మపై వాలే వరకు తెలియదు
వదులుగా వెళుతున్న వాహనంపై
గిజిగాడు నిలిచి సందేశం ఇస్తున్నాడు
చెప్తూ పోతుంటే ఒక పాఠంలా ఎక్కదు
ఘటనలు జరుగుతుంటే
ప్రమాదాలు ప్రమాదవశాత్తు
కార్యకారణ సంబంధం నుంచో
ఎలాగో ఓలా ఎక్కడో దేనికో దానికి
ఎలానైనా ముడి వేస్తూ ఉటంకిస్తూ
కొన్ని మొహాలను చూడంగానే
చిత్రాన్ని చిత్రించుకుంటూ రూడీగా
నచ్చక విసుగుతో లోలోపల
ఆసక్తి పొరలు కదలాడుతూ
ఇంకేమని ప్రకృతీకరించాలి
ఎక్కడని ఆరేయాలి తడైపోయిన రెక్కల్ని
ఒకరి ఇంట్లో చోటు ఉంటుంది ఇరుకుగా
ఒకరి ఇంట్లో హృదయం
ఉంటుంది విశాలంగా
ఒకరి వలన శక్తి వుడుతుంది
ఒకరి చేతల్లో ప్రేరణ ఉంటుంది
ఇటుకలు పేర్చినట్లే
మట్టి పెల్లలు రాలినట్లే
చరిత్ర అంతా కూర్పు మార్పు చేర్పు
మెల్లగా ఓ అంకెల గారడి ఆడినట్లే
భౌతిక భౌగోళిక ఆకారాల నుంచి
సామాజిక మానసికార్థిక వృద్ధి వరకూ
ఒక ఉండలా పటంలో కట్టడంలా
ఎంతవరకో ఈ కొనసాగింపు...
భూమి గుండ్రంగానే వుంది!

**– వగ్గు రఘువీర్**
**9603245215**

## నేనెవరిని?




నేనెవరిని? గుర్తులేదు
అద్దాన్ని అడిగాను
గడ్డి పోచవంది
ఊహు! మండుటెండకు మాడిపోలేదే.
అయితే, మబ్బు తునక వంది
కాదు. మరు క్షణం లో చెదిరిపోలేదే.
పూబాలవి కాబోలు అంది
మలి సంధ్య కు రాలిపోలేదే
నీలి సంద్రానివంది
ఉవ్వెత్తున ఎగసే ఉద్వేగాలున్నాయి
కాబట్టి కానే కాదు
అద్దమిక విసుక్కుంది
ఆఖరుగా చెప్తున్నానంది
నువ్వు కేవలం ఓ మానవ దేహానివి
ఊహు. వందేళ్ళకు వాడిపోలేదు.
సందేహం తీరలేదు
బహుశా నేను విశ్వమానవ సమాజాన్ని
సృష్టి కే అందాన్నిచ్చే కాంతి పుంజాన్ని
యుగాలు ప్రవహించే జీవ నదిని
చిరంజీవిని.

**డా.డి.వి.జి.శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

## గంజాయి వనంలో ఓ తులసి మొక్క



రాజకీయాల్లో దండిగా దండుకునే
నవీన యుగం ఇది
ఒక్కసారి పదవి వచ్చిందంటే
ఫెవికాల్ బంధమే అది
అది తమతో ఆగదు
వారసులకు నిచ్చెన వేస్తారు
ఖరీదైన బంగ్లాల్లో జీవితం
కోట్లు ఖరీదుచేసే కార్లు
పదవిలేకపోతే ఒడ్డున పడిన
చేపల్లా విల విలలాడతారు
జెండామారుస్తారు
అజెండా లేని కొందరు నాయకులు
కండువాలేయించుకుంటారు
సిద్ధాంతాలకు పాతర వేస్తారు
అయితే
ఓ లాల్ బహదూర్ శాస్త్రి
ఓ వాజ్ పాయ్
ఓ టంగుటూరివంటివారు
అప్పట్లో నిప్పులాంటి నిజాయితీ పరులు
అనిపించుకున్నారు
మరి నేడో
రాజకీయాలు కలుషితమై
తులసివనమంతా గంజాయివనమైన
ఈ నవీన కాలంలో.
త్రిపుర నుండి మానిక్ సర్కార్
ఇదిగో నేనున్నాను మరో నిప్పును
అనిపించుకున్నారు
తండ్రి ఓ టైలర్
కాలేజీ చదువుల్లో విద్యార్థి నాయకుడై
అంచెలంచెలుగా ఎదిగిన
రెండు దశాబ్దాల ముఖ్య మంత్రి
వారసత్వం కోసం ఆరటపడలేదు
వయసు పైబడిందని
యువతరానికి మార్గం చూపి
తప్పుకున్నాడు రాజకీయాలనుండి
పెద్దలిచ్చిన రెండుగదుల ఇంటిలో
నివాసంనిన్న ఓటు వేయడానికి
సతీసమేతంగా
ఓ రిక్షానే ఆశ్రయించిన నిగర్వి
అందుకే గంజాయి వనంలో
ఈ తులసిమొక్కను అభినందిద్దాం

**డా వి.డి.రాజగోపాల్**
**9505690690**

# తూర్పు కదంబ వంశం, మైత్రక వల్లభి రాజవంశం



**వనం జ్వాలా నరసింహారావు**
**8008137012**

### (బ్రాహ్మణ రాజులు–19, 20)

### తూర్పు కదంబ వంశం

తూర్పు కదంబ వంశరాజులు కళింగ కాదంబులుగా వ్యవహరించబడినారు. వీరు కళింగ సామ్రాజ్యంలోని ఒక భాగాన్ని ఏలారు. కదంబ రాజవంశీయులు నేటి బెల్గాం, ధార్వార్ జిల్లాలను వైజయంతి, బనవాసి రాజ్యాలుగా పాలించారు. ఈ కదంబ రాజులను పశ్చిమ కదంబ వంశీయులు అనేవారు. కళింగ దేశంలోని భాగాలు పాలించిన వారిని తూర్పు కదంబులనీ, కళింగ కదంబులనీ పిలిచేవారు. వీరు కళింగ గాంగ వంశవు రాజుల సామంతులు. ఇప్పటికీ అనేక కదంబ కుటుంబాలవారు గంజాం మండలంలో వున్నారు. మరికొందరు కటక్ రాజస్వ విభాగంలో నివసిస్తున్నారు.

తూర్పు కదంబ వంశీయులు తొలుత గంగానదీ మైదాన ప్రాంతంలో వుండేవారు. వారు క్రమంగా కళింగానికి వచ్చి స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. క్రీస్తుశకం తొలి శతాబ్దంలో వీరి వలస ప్రారంభం అయింది. ఇకపోతే పశ్చిమ కదంబులు లేక వనవాసీ కదంబులు నేటి తెలంగాణాలోని మహబూబ్ నగర్ జిల్లా కందూరు గ్రామ వాస్తవ్యులు. కదంబ వృక్షాన్ని పూజించేవారు. వీరిలో సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన మయూరశర్మ సంతతి వారు కదంబ రాజ్యాన్ని అతి వైభవోపేతంగా పాలించి, వాకాటక, గుప్తవంశవు రాజులతో వైవాహిక సంబంధాలను ఏర్పరుచుకొని ప్రబల శక్తి సమన్వితులై వుండేవారు.

తొలుత తూర్పు కదంబులు మగధ రాజ్య భాగాన్ని పాలిస్తూ కళింగానికి వలస వచ్చి స్థిరపడ్డారు. అలా స్థిరపడిన కదంబులు శివపూజా దురంధరులు. కదంబ వృక్షాల వల్లే ఈ వంశీయులను కదంబులు అని పిలిచారు. కాదంబులు మత్స్య వంశీయులు. బహుశా అలనాటి విరాటరాజు వంశానికి చెందిన వారై వుండవచ్చు. తూర్పు కదంబ వంశీయులు ప్రాచీన అర్వాచీన గాంగ వంశవు రాజుల సామంతులుగాను, బందువులుగాను వర్ధిల్లారు. పశ్చిమ కదంబ వంశీయులు ఏ విధంగానైతే పశ్చిమ గాంగ వంశవు రాజులతో సత్సంబంధాలు కలిగి వున్నారో, అలాగే తూర్పు కదంబ వంశీయులు తూర్పు గాంగ వంశవు రాజులతో సంబంధ బాంధవ్యాలు కలిగి వుండేవారు.

తూర్పు కదంబ వంశీయులు ఖేతవురం రాజధానిగా కళింగ గాంగ వంశవు రాజుల సామంతులుగా, కళింగావనిలోని ఒక భాగాన్ని పాలించారు. తూర్పు కదంబ వంశీయులు వేద విద్యలను ప్రోత్సహించి అనేక దేవాలయాలను నిర్మించారు. వేదవేదాంగేతిహాసాలను అభ్యసించారు. నాగఖేడి కదంబ వంశీయుడు. గాంగ సామ్రాజ్యంలో ఉన్నత పదవిలో నియమించబడ్డాడు. ధర్మఖేడి తండ్రి భీమఖేడి. తాత నియర్ణవ. జయంతీవురం ధర్మఖేడి నివాసం. అతడికి అనేక బిరుదులున్నాయి.

తూర్పు కదంబ రాజ వంశీయుల శాసనాలు వారు మహేంద్రగిరి ప్రాంతాన్ని పటిష్టపరిచి పాలించినట్లు తెలియచేస్తున్నాయి. కదంబ రాజ వంశీయులు గాంగ వంశవు రాజుల విధేయ సామంతులుగానే కాకుండా వారి సేనానాయకులుగానూ, మంత్రులుగానూ వ్యవహరించారు. గాంగ వంశవు రాజులు కదంబ రాజ కుమారుల మీద సంపూర్ణంగా రాజ్య రక్షణా బాధ్యతలను మోపినారు. కళింగ దేశంలో గాంగ శకంతో పాటు కదంబ శకం కూడా



వ్యాప్తిలోకి వచ్చింది.

గాంగ వంశవు రాజులలాగానే కదంబులు కళింగ దేశంలో రాజ్యాన్ని స్థాపించుకుని, వైదిక మతాన్ని ఉద్ధరిస్తూ, బ్రాహ్మణులకు, దేవాలయాలకు, విద్యాసంస్థలకు అనేక అగ్రహారాలను ఇస్తూ తమ ప్రభు భక్తిని, దైవ భక్తినీ చాటుకున్నారు. చిన్న–చిన్న రాజ్యాలను స్థాపించుకున్న ఈ వంశవు రాజులు, కాకతీయులు కళింగ రాజ్యాన్ని జయించిన తదుపరి వారి సామంతులుగా స్వీకరించబడినారు.

### మైత్రక వల్లభి రాజవంశం

గుప్త సామ్రాజ్య పతనానంతరం భారత ఉత్తర భాగాలలోనూ, పశ్చిమ తీరంలోనూ, దక్షిణాపథ, దక్షిణ భారతంలోనూ, అనేక స్వతంత్ర రాజ్యాలు స్థాపించబడ్డాయి. ఈ రాజ్యాలన్నీ చిన్నవి. ఒకటి–రెండు మాత్రం గొప్ప రాజ్యాలుగా వర్ధిల్లాయి. ఈ రాజవంశాల వారు ఒకరితో మరొకరు కలహించుకుంటూ, తమ తమ రాజ్య విస్తరణ కాంక్షలో భాగంగా చివరకు పతనమయ్యారు. ఈ రాజ వంశాల వారిలో వల్లభీలు, కదంబులు, ఘూర్జరులు, మౌఖరులు, కామరూప పాలకులు, తదితరులున్నారు.

ఇదిలా వుండగా, వల్లభి నగరాన్ని రాజధానిగా పాలించినవారు వల్లభి రాజవంశీయులు. వీరు గుప్తరాజుల సేనానులుగా వుండేవారు. ఈ వంశానికి ఆజ్యుడు భట్టారకుడు. ఇతడు గుప్త సామ్రాజ్యంలో సేనానాయకుడిగా వుండి, ఆ రాజ్య పతనావస్థ కాలంలో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. భట్టారకుడు మైత్రక వంశ సంజాతుడు. ఈ వంశీయులు బ్రాహ్మణులు, భట్టారకులు. భట్టారకుడు శక్తి సమన్వితుడు. తన పరిధిలో వున్న రాజ్యాన్ని అతడు గుప్త రాజుల ప్రతినిధిగా పాలించాడు. అతడి పాలన క్రీస్తుశకం ఐదవ శతాబ్ది ఉత్తరార్ధం వరకు సాగింది. భట్టారకుడి తరువాత అతడి కుమారుడు ధారసేనుడు సింహాసనానికి వచ్చాడు. ధారసేనుడి సోదరుడు ద్రోణసింహుడు మైత్రక వల్లభి వంశంలో మూడవ రాజు. మహారాజు బిరుదం వున్నవాడు. ద్రోణసింహుడి సోదరుడు ధ్రువసేనుడు వల్లభి రాజ్యాన్ని స్వతంత్రంగా పాలించాడు. ఇతడిని కూడా మహారాజుగా పేర్కొన్నారు చారిత్రకారులు.

వల్లభి నగరం మైత్రక వంశీయుల రాజధానీ నగరం. ఈ రాజ వంశీయుల శాసనాలన్నీ వల్లభి నగరం నుండే ప్రకటించబడ్డాయి. వీరు వల్లభిని ఎప్పుడు రాజధానిగా చేసుకున్నారో ఆధారాలు లేవు. బహుశా సురక్షిత నగరమైన వల్లభిని మైత్రక వంశీయులు తమ రాజధానిగా చేసుకొని వుండవచ్చు. వల్లభి రాజ్యం ఎలా అభివృద్ధి చెందినదో ఆధారాలు లేకపోయినప్పటికీ, అది సౌరాష్ట్రంలో ప్రబలమైనదిగా కీర్తించబడినది. వల్లభీవుర ప్రాంతం భావనగర్ రాష్ట్రంలోని తూర్పు కథియావాడ్ కు చెందినది.

మొదటి ధ్రువసేనుడు ప్రబల శక్తి సమన్వితుడు. అతడు వల్లభీ రాజ్యాన్ని అతి వైభవంగా 20 సంవత్సరాలు పాలించాడు. వల్లభీరాజులలో ఇతడు నాల్గవవాడు. వంశ స్థాపకుడైన భట్టారకుడికి నలుగురు కొడుకులు. వారు ఒకరి తరువాత మరొకరు వల్లభీరాజ్యాన్ని పాలించారు. వారిలో మొదటి ధారసేనుడు జ్యేష్ఠుడు. రెండవవాడు ద్రోణసింహుడు. మూడవ కుమారుడు ధ్రువసేనుడు. నాల్గవ వాడు ధారపట్ట. ధ్రువసేనుడు వల్లభి రాజ్యాన్ని క్రీస్తుశకం 525 నుండి క్రీస్తుశకం 545 వరకు పాలించాడు. అతడి తరువాత సోదరుడు ధారపట్ట క్రీస్తుశకం 545 నుండి క్రీస్తుశకం 559 వరకు 14 సంవత్సరాలు పాలించాడు. ధారపట్ట మహారాజు కుమారుడు గుహసేనుడు ప్రతిభావంతుడు. తండ్రి తరువాత వల్లభి రాజ్యపాలనా బాధ్యత వహించి సుమారు 8 సంవత్సరాలు పాలించాడు. ఇతడు స్వతంత్రంగా వల్లభి రాజ్యాన్ని పాలించాడు. వల్లభి వంశంలో మహారాజుగా పేరుగాంచిన గుహసేనుడి కుమారుడు రెండవ ధారసేనుడు తండ్రి అనంతరం క్రీస్తుశకం 567 లో సింహాసనం అధిష్టించాడు. ఇతడు కూడా పరాక్రమవంతుడే. గురులక వంశీయుడైన సింహాదిత్యుడు ఇతడి సామంతుడు. రెండవ ధారసేనుడు వల్లభి రాజ్యాన్ని విస్తరించాడు ఇతడు క్రీస్తుశకం 590 వరకువరకు సుమారు 23 సంవత్సరాలు పాలించాడు.

రెండవ ధారసేనుడి పెద్ద కుమారుడు కగ్రగహుడు తండ్రి తరువాత క్రీస్తుశకం 590 నుండి 606 వరకు 16 సంవత్సరాలు ప్రశాంతంగా పాలించాడు. మైత్రిక వంశంలో ప్రసిద్ధికెక్కిన వల్లభి పాలకులలో మొదటి శిలాదిత్యుడు ప్రముఖుడు. అతడు రెండవ ధారసేనుడి రెండవ కుమారుడు. కగ్రగహుడి సోదరుడు. రెండవ ధ్రువసేనుడు, శిలాదిత్యుడి అనంతరం వల్లభి రాజ్యాన్ని క్రీస్తుశకం 640 వరకు పాలించాడు. శిలాదిత్యుడి పాలనాకాలం క్రీస్తుశకం 606 నుండి క్రీస్తుశకం 612, సుమారు 6 సంవత్సరాలు.

శిలాదిత్యుడి అనంతరం వల్లభి రాజ్యం క్షీణించ సాగింది. ఇతడి సోదరుడు మొదటి కగ్రగహుడికి ఇద్దరు కుమారులు. వారిలో మూడవ ధారసేనుడు మొదటివాడు. అతడు పినతండ్రి శిలాదిత్యుడి మరణానంతరం వల్లభి రాజ్య సింహాసనం అధిష్టించి, క్రీస్తుశకం 612 నుండి క్రీస్తుశకం 624 వరకు 12 సంవత్సరాలు పాలించాడు. మూడవ ధారసేనుడి సోదరుడు రెండవ ధ్రువసేనుడు. అతడు క్రీస్తుశకం 624 లో రాజై, క్రీస్తుశకం 640 వరకు సుమారు 16 సంవత్సరాలు పాలన చేశాడు. ఇతడి కుమారుడు నాల్గవ ధారసేనుడు తండ్రి అనంతరం వల్లభి పాలకుడు అయ్యాడు. నాల్గవ ధారసేనుడి అనంతరం రెండవ కగ్రగహుడు, రెండవ శిలాదిత్యుడు వల్లభి రాజ్యాన్ని ఏలారు. రెండవ శిలాదిత్యుడి తరువాత అతడి కుమారుడు మూడవ శిలాదిత్యుడు వల్లభి రాజ్యాన్ని పాలించాడు. ఇతడితో గుప్తరాజుల సేనాపతి భట్టారకుడు స్థాపించిన మైత్రక వల్లభి రాజ్యం అంతరించి పోయింది.

(స్వర్గీయ బిఎన్ శాస్త్రి గారి బ్రాహ్మణ రాజ్య సర్వస్వం ఆధారంగా)

# అలరించిన లహరి మణిపూసలు




నేటి బాలలందరు భావిభారత ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే వారు చిన్నప్పటినుండే నీతిని, విలువలను అందించే సాహిత్యాన్ని, బాల సాహిత్యాన్ని చదవాలి. అప్పుడే వారిలో అవసరమైన మానసిక వికాసం కలుగుతుంది. నైతిక విలువలు పెంపొందుతాయి. కొంతమంది ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో నేడు పిల్లలు బాలసాహిత్యం చదవడమే కాదు, వారి కొరకు వారు సొంతంగా రచనలు చేయడానికి సృజనాత్మక రంగంవైపు అడుగులు వేయడం విశేషం. అలా సిద్దిపేట జిల్లాకు చెందిన గుఱ్ఱాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కూడా తమ గురువు, ప్రముఖ కవి, రచయిత, వరకోలు లక్ష్మయ్య మార్గదర్శనంలో విభిన్న ప్రక్రియల్లో రచనలు చేస్తున్నారు. వరకోలు లక్ష్మయ్య తాను రాయడమే కాకుండా తన శిష్యులకు కూడా రచనా విధానంలో కావలసిన మెలుకువలను నేర్పిస్తూ, వారిని కవులుగా తీర్చిదిద్దుతున్నారు. ఆక్రమమంలో వడిచర్ల సత్యం రూపొందించిన మాత్రా ఛందస్సు ఆధారిత మణిపూసల కవితా ప్రక్రియను పరిచయం చేశారు. గురువు సూచనల మేరకు తొమ్మిదో తరగతి నుండే గేయాలు రాయడం మొదలు పెట్టిన పొట్టొళ్ల లహరి ఈ మణిపూసల నాడిని చక్కగా ఒడిసి పట్టింది. అనేక మణిపూసలు రాసింది. తాను రాసిన వాటిలో నుండి 128 మణిపూసలతో గురువు వరకోలు లక్ష్మయ్య సహకారంతో పసిడి కాంతులు అనే పుస్తకమును మన ముందుకు తీసుకువచ్చింది.

లహరి తన చుట్టూ ఉన్న పరిసరాలను గమనించి, సహజ సిద్ధంగా ఈ మణిపూసలు రాసింది. ఇవి విభిన్న అంశాలతో కూడి సరళ సుందరంగా ఉన్నాయి. అలతి అలతి పదాలతో అద్భుతమైన భావాన్ని పలికించింది. నీతి, దైవభక్తి, దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ, పిల్లలు ఆడుకునే ఆటలు, పాటలు, వారు వెళ్లే జాతరలు, యాత్రల గురించి లహరి రాసిన మణిపూసలు పసిడి కాంతులు వేదజల్లేలా ఉన్నాయి. మచ్చుకు కొన్ని మణిపూసలు చూద్దాం.

రెక్కల ఫ్యాను మాకుంది గిర్రు గిర్రున తిరిగింది
చల్లని గాలి మాకిచ్చి దోమలనన్ని తరిమింది!

మనము రోజు చూసే ఫ్యాన్ గురించి అందరికీ అర్థమయ్యే రీతిలో నియమాల ప్రకారం సహజోక్తిలో రాసిన లఘు కవిత అందంగా ఉంది.

పిల్లలను మరిచినావు భార్యనే విడిచినావు
సరిహద్దుల శత్రువులను తరిమి తరిమి కొట్టావు!

దేశ సరిహద్దులో కాపలా ఉంటూ నిత్యం దేశానికి రక్షణ కల్పించే సైనికుల గురించి మణిపూసలు రాసి, తన దేశ భక్తిని చాటుకుంది. సైనికుడు తన భార్యా పిల్లల మీదున్న ప్రేమలను ఇంటి దగ్గర వదిలిపెట్టి, వారి గురించి ఆలోచించకుండా సరిహద్దుల్లో ఉన్న శత్రువులను తరిమి కొడుతున్నారని వారి గొప్పతనాన్ని చాటి చెప్పడం బాగుంది.

అడవులే నశించాయి
చెరువులెండి పోయాయి
పక్షులు జంతువులకు
నీళ్లే కరువయ్యాయి!

అడవులను నరకడం ద్వారా తగినంత వర్షాలు పడక చెరువులు ఎండిపోయాయని, మనుషులతో పాటు పక్షులకు, జంతువులకు నీటి కరువు వచ్చిందని తెలువుతూ రాసిన ఈ చిన్ని మణిపూస పాఠకుల్ని ఆలోచింపజేసేలా ఉంది.

జారుడుబండ ఎక్కుదాం జర్రు జర్రున జారుదాం
బుద్ధి దీర దాక జారి ఉయ్యాలలే ఊగుదాం!

బడిలో విద్యార్థులు ఆడే ఆటల గురించి కూడా ఎంతో చక్కగా వర్ణిస్తూ రాసింది లహరి. ఇష్టమొచ్చినంత సేవు జర్రు జర్రున జారుతూ సంతోషంతో ఆడుకుందాం అంటూ అల్లిన కవిత పిల్లలకు ఆసక్తి కలిగించే విధంగా ఉంది. ఇలా ఈ సంపుటిలో పొట్టి పొట్టి పదాలతో లహరి పేర్చిన మణిపూసలన్నీ రమణీయంగా సాగినాయి. గతంలో గోల్కొండ సాహితీ కళా సమితి, హైదరాబాద్ వారి నుండి మణిపూసల కవివరేణ్య బిరుదు పొందిన లహరి కలం నుండి మరెన్నో మణిపూసల వంటి రచనలు జాలువారాలని ఆశిస్తూ... అభినందనలు!

పసిడి కాంతులు
రచయిత: పొట్టొళ్ల లహరి,ప్రతులకు:
**వరుకోలు లక్ష్మయ్యసెల్.**
**9704865816.**
**సమీక్షకులు..**
**కందుకూరి భాస్కర్**
**9703487088.**

## బాలలు వ్రాసిన మన ఊరు మన చెట్లు కథలు


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలని కూడా మరుగున పడ్డాయి .2జూన్ 2014 న తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక తెలంగాణ యాస ,భాష ,సాహిత్యం సంస్కృతి సంప్రదాయాలు పండుగలకు ఎనలేని ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. అందుకే తెలంగాణ సాహిత్య అకాడమీ, రాష్ట్ర విద్యాశాఖ సంయుక్తంగా తలపెట్టిన పిల్లల చేత రాయించిన కథల సమాహారమే ఊరు కోసం పిల్లలు రాసిన చెట్ల కథలు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యికి పైగా రచనలను బాల సాహిత్య కారులు ఎంపిక చేశారు. వారందరి కృషి ఫలితంగా నాలుగు నెలల కాలంలో రాసిన కథలు వుస్తక రూపంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీసుకురావడం జరిగింది. ప్రతి విద్యార్థి తన మనసులో ఉన్న ఆలోచనలకు, ఊహశక్తులకు పదును పెట్టి బాల రచయితలుగా మొదటి అడుగు వేశారు. అందులో నూటికి నూరు శాతం విజయం సాధించారు అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. ఇది భావి తరానికి ఒక దిక్సూచిగా చెప్పవచ్చు. పిల్లలకు ఉపాధ్యాయులుగా అవకాశాలను కల్పిస్తే, ఆకాశాన్ని సైతం అందుకుంటారు .సాధించాలని తపన సంకల్పం ఉంటే దేన్నైనా సాధిస్తారు. అందుకే ఏక కాలంలో ఒకే అంశంతో తెలంగాణలోని 33 జిల్లాల్లో ఉన్న పాఠశాల విద్యార్థులచే, ఒక ఉద్యమం లాగా మన ఊరు మన చెట్లు అన్న అంశం పైన తెలంగాణ సాహిత్య అకాడమీ బాలల కోసం నిర్వహించిన కథల పోటి యజ్ఞంలో దాదావు 5 లక్షల పైచిలుకు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ యజ్ఞానికి తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంపూర్ణ సహకారాలను అందించింది. కేవలం తెలుగు భాషలో మాత్రమే కాకుండా ఇంగ్లీషు, హిందీ ఉర్దూ భాషల్లో కథ ప్రక్రియలతో పాటు మరికొన్ని ప్రక్రియల్లో రచనలు చేయడం బహుశా దేశ చరిత్రలోనే రికార్డు అనడంలో ఎంత మాత్రం లేదు.

మానవుడికి ప్రకృతికి ఉన్న సంబంధాలు అనుబంధాలను నమ్మినటువంటి ఈ బడి పిల్లలు పిల్లల కోసం పిల్లల చేత రాయబడిన బాలల కథ సంపుటి మన ఊరు -మన చెట్లు బాలలు వారి ఊహాలోకంలోకి పోయి వారి అనుభూతుల్ని అనుభవాలను తమ కళ్ళ ముందు కనపడుతున్న పచ్చటి పాడిపంటలతో కళకళలాడుతున్న ఊరును చూసి తమ ఆలోచనలకు చక్కటి రూపం ఇచ్చారు.

**యాడవరం చంద్రకాంత్ గౌడ్ ,**
**9441762105**

# తడబడిన జీవితాల తండ్లాట




కవిత్వం ఎన్నో సంవేదనల, సంఘర్షణల సమాహారం. విభిన్నంగా వినూత్నంగా మార్మికత కలిగిన నిగూఢ భావర్థాలా విలక్షణమైన ప్రకటనా మాధ్యమం.లయబద్ధ, చమత్కార వ్యంగ్యతలు కలిగి విమర్శనాత్మకంగా ఉత్తేజ భరితంగా ఆహ్లాదంగా ఉత్ప్రేరకంగా.. ఉండి, కవిత రాయడానికి ప్రేరణకు గురైన పరిస్థితులలోకి పాఠకులను తీసుకెళ్లగలిగే భావ పద సంపదల మెరుగైన కూర్పే కవిత్వం.భావం ఉంటేనే కవిత్వం, భావం లేనిది కవిత్వం కాదు. ఒక భావం కవి మనస్సులో ఉద్భవించి, వాక్యాలుగా రూవుదిద్దుకుని, నవరసాలు సంతరించుకని, ఇక లోపల నిలువలేక త్రోసుకొని బయటపడాలి. అప్పుడే అది మంచి కవిత్వమవుతుంది. దీనినే భావవుష్టి అంటారు. అలా హృదయం నుంచి బయటికి త్రోసుకొచ్చిన భావం చాలా తీవ్రంగా, సర్వాంగ భావసంపన్నంగా పరివూర్ణంగా ఉంటుంది. దీనినే భారవేదార్థ గౌరవం అన్నారు పూర్వులు భవ్య కవితావేశం అన్నాడు తిక్కన సోమయాజి. కవి ఏదో ఒకటి వ్రాయాలని కూర్చొని వ్రాసే కవిత్వంలో భావవుష్టి ఉండదు. భావం తేలికగా నెలతక్కువ కాన్పు బిడ్డలాగా బలహీనంగా ఉంటుందని అంటారు.

పాలమూరు వర్తమాన కవులలో బోలా యాదయ్య ఒక మంచి భావాత్మక బావ వుష్టి కలిగిన కవిగా ఎదుగుతున్నాడు. ఇటీవల ఆయన వెలువరించిన తండ్లాట నానీలలో తన జీవన వ్యధను తల్లి మిగిల్చిన జ్ఞాపకాలను... తన మనసు పడిన వేదనలు సంఘర్షణలను ఈ నానీలలో నింపి తన కలానికి పదునైన బావ వుష్టి ఉందని నిరూపించాడు. తెలంగాణలోని పాలమూరు వ్యవహారిక భాషలో అద్భుతమైన పదప్రయోగాలతో కవిత్వాన్ని రాస్తూ రాణిస్తూ.. పలువురి కవుల మన్ననలను పొందుతున్నారు. ఈ నానీల సంవుటిని పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ప్రిన్సిపల్ మన్నెమోని కృష్ణయ్యకు అంకితం ఇచ్చారు. ఆయన గురించి రచయిత రాసుకున్న రెండు మాటలు ఇక్కడ అతడు బాధల చుట్టూ వూసిన ప్రేమ వూత/ కష్టాల తన్మును జూసి ఇష్టంగా అల్లుకునే ఆత్మీయ అనుబంధం/ ఎక్కడైనా బాధ మొలిస్తే, కనిపిస్తే అతని హృదయం ద్రవించిపోతుంది.. బాధలు ఉన్న వాళ్లను చూస్తే ఆయనలో జాలి, దయ, కరుణ పెల్లుబుకుతాయి. అలాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్న కృష్ణయ్య కష్టాల తనుమును చూసి అయనా ఆత్మీయంగా స్పందిస్తాడని తనను అలానే ఆదరించి అండగా నిలిచాడని, కవి ఇక్కడ రచయిత ఉద్దేశం.ఈ తండ్లాట నానీల సంవుటికి నానీల నాన్న డాక్టర్ ఎన్.గోపి ముందు మాట రాయడం జరిగింది. కవి ఎదలో జరిగిన విస్ఫోటనమే ఈ తండ్లాట అని ఆయన ఉద్ఘాటించారు. నేను ఓడిపోయిన ప్రతిసారి కవిత్వమే నన్ను గెలిపిస్తుంది కవిత్వం నాకు తల్లి లాంటిది . పేదరిక మడుగులోంచి జనించిన కమలమే నా కవిత్వం అని రచయిత బోల యాదయ్య అంటారు. రచయిత మదిలో కలిగిన మానసిక సంవేదనలకు నిలువుటద్దం ఈ తండ్లాట. రచయిత అనుభవాలు ఆలోచనలు ఆయన చుట్టూ ఉన్న సమాజంలో నుంచి వుట్టినవే ఈ నానీలు. ఇక్కడ ఈ రెండు పంక్తులను పరికిస్తే... రచయిత ఆత్మ నివేదన ఏంటో మనకు ప్రస్ఫుటమవుతుంది. అక్షర దీపాలు వెలుగుతున్నాయి నా కన్నీళ్లే వాటికి చమురు అంటాడు.తనలో వెలుగుతున్న ఈ అక్షర దీపాలు, కవిత్వం.. తన చుట్టూ ఉన్న కష్టాల కడలిలో నుంచి ఎగిసిపడుతున్న తరంగాలేనని ... అవి కన్నీళ్లుగా జాలువారుతూ తన అక్షర జ్వాలకు కష్టాలే ప్రేరణగా చమురుగా ఉపయోగపడుతున్నాయని ఆయన భావన.ఇంకో నానీలో ఈ విధంగా స్పందిస్తాడు.. అక్షరాల తండ్లాట ఊరికే పోదు కావ్యమయ్యేదాకా ఒకటే పోరు జీవితానుభవంలో కష్టాలను నింవుకున్న ఆయన అక్షరాలు మది గర్భంలో బందీ అయ్యి బాహ్య సమాజంలోకి రావాలని ఉవ్విళ్ళూరుతూ కవన ఊటగా మారాయి. ఆ ఊట వుటల నిండా పారుతూ మదిని పోరు పెడుతూ ఒక వుస్తకంగా రూవుదిద్దుకునే వరకు నిద్రపోదు అని రచయిత తన సాహితీ మథనం గురించి రచన పట్ల తనకున్న అభిరుచి పట్టుదల ఆకాంక్షలను చాలా అందంగా ఆకర్షణీయంగా అభివ్యక్తీకరించారు. మరో పేజీని తిరిగేస్తే... ఊరి చివరన రాళ్ళ మిషన్ అమ్మ నీ జ్ఞాపకాల దెబ్బలు తగలబట్టే గొప్ప కవిత్వం మనోవేదనలు పేదరికంలో ఎదుర్కొన్న అవమానాలు అనుభవాలు అంతర్గతంగా గూడు కట్టుకున్న భావోద్వేగాలు ఒక మంచి కవితమై, అక్షరజల్లుల సింగిడిగా కవన శిల్పంగా రూవుదిద్దుకుంటుంది. ఊరు చివరన ఉన్న రాళ్ళ మిషన్లో పనిచేస్తున్న తన తల్లి ఆ రాళ్లను పగలగొట్టడానికి సమ్మెట దెబ్బలు తన గుండెను గాయపరుస్తున్న జ్ఞాపకాలుగా మిగిలిపోయాయని అద్భుతమైన బాణీలో ఆవేదన భరితమైన నానీగా ఆవిష్కరించాడు కవి. ఈ తన్లాట నానీల సంవుటికి శ్రమైక జీవుల వ్యథలే కాకుండా రెండవ పార్శ్వాన్ని కూడా ప్రేమ వైఫల్య గాయాలకు లేపనాలు రాసుకున్నాడు ... ప్రేమ విషయం కూడా ఎంతో ఆర్ద్రత కలిగిన హృదయంతో అక్షరాలను నానీలుగా పేర్చాడు. మీరు ఈ పంక్తులను పరిశీలిస్తే నేను చెప్పిన అభిప్రాయంతో మీరు కచ్చితంగా ఏకీభవిస్తారు. నన్ను చూసి కిందికి వాలిన రెప్పల్లో ఏ జ్ఞాపకాలు నలుగుతున్నాయో ప్రేమ విఫలమైన ఒక జంట ఎదురుపడినప్పుడు ఆమె అతనిని నేరుగా చూడలేక కనులు వాల్చింది. ఆ..వాల్చిన కనురెప్పల కింద గత మనసు సొరుగులను తడిమి అందులో ఏయే జ్ఞాపకాలు నలుగుతున్నాయో... అని అద్భుతమైన భావ రక్తిలో అనురక్తిని రగిలించి అనేక ప్రేమ వర్ణచిత్ర పార్శ్వాలను అక్షరాలతో పామారి మనోఫలకరింతలను ఆవిష్కరించాడు. నాలుగు చిన్న పంక్తులలో 25 అక్షరాలలో అనేక అనిర్వచనీయమైన అంశాలను భావచిత్రాలుగా గీయగలిగాడు. ఇలాంటి ప్రయోగం ఎంతో పరిణితి అనుభవం కలిగిన కవికి మాత్రమే సాధ్యమవుతుంది. ఇక్కడ మచ్చుకు కొన్ని నానీలను మాత్రమే ఉదహరించాను. ఈ తండ్లాట సంవుటిలో ప్రతి నాని ఒక మెరికనే.. యాబది నాలుగు పేజీల్లో నూట ఎనబై ఒక్క నానీలు అన్నీ అపార భావైశ్వర్య అనుభూతుల సమ్మేళనం. ఈ వుస్తకాన్ని చదివిన ప్రతి పాఠకుడు భావసంపన్నుడు కాలేక ఉండలేడు. అంతే కాకుండా వుస్తక ముఖచిత్రం మరియు నానీల భావాలను స్ఫురించే విధంగా లోపలి పేజీలో.. ప్రముఖ చిత్రకారుడు మహేష్ అద్భుతమైన చిత్రాలు గీసి ఈ వుస్తకానికి ఆకర్షణగా అదనవు హంగులు అద్దాడు.అద్భుతమైన కవితా పటిమ కలిగి పాలమూరు మాండలికంలో అక్షరాలను పదాలను అలవోకగా పలికించి గొప్ప భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్న బోల యాదయ్య మరిన్ని మంచి వుస్తకాలతో మన ముందుకు రావాలని ఆకాంక్షిస్తూ...

**కొప్పోలు యాదయ్య, 9494273703**

## రోల్స్ రాయిస్‌కు ఇండిగో ఆర్డర్

రోల్స్ రాయిస్ ఇండిగో 60 ట్రెంట్ ఎక్స్‌డబ్ల్యూబి 84 ఇంజిన్ల కోసం ఆర్డర్ చేయడానికి అంగీకరించినట్లు ప్రకటించింది. ఈ ప్రముఖ భారతీయ విమానయాన సంస్థతో రోల్స్ రాయిస్ కు ఇది మొట్టమొదటి ఒప్పందం.
ఒప్పందంలో భాగంగా, ఇంజిన్ల ఆరోగ్యం మరియు నిర్వహణ రోల్స్ రాయిస్ యొక్క సమగ్ర టోటల్ కేర్ సర్వీస్ ద్వారా కవర్ చేయబడుతుంది. 110 కంటే ఎక్కువ దేశీయ మరియు అంతర్జాతీయ గమ్యస్థానాలకు ఎగురుతున్న ఇండిగో 2023లో 100 మిలియన్ల మంది ప్రయాణీకులను ప్రయాణించింది మరియు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన సంస్థలలో ఒకటి. కొత్త ఆర్డర్ ఎయిర్‌లైన్ విస్తరణ ప్రణాళికలకు శక్తినిస్తుంది, ముఖ్యంగా అంతర్జాతీయ మార్గాల్లో దాని పెరుగుతున్న ఆదరణతో మరింత విస్తరణకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే.






### సురక్షితమైన కారుగా
## టాటా టియాగో ఎంపిక

కారు కొనాలని మనలో ప్రతి ఒక్కరి డ్రీమ్. అయితే ఈ ఆలోచన రాగానే గుర్తొచ్చేది టాటా. టాటా అంటే దేశ ప్రజలకు నమ్మకం. ఈ క్రమంలో టాటా కంపెనీకి చెందిన కారు ఒకటి దేశీయ విశ్వసనీయమైన కార్లలో చోటు సంపాదించుకుంది. టాటా టియాగో భద్రత రేటింగ్‌లో మంచి మార్కులు సంపాదించింది. ఫ్యూయల్ భారం కూడా ఉండదు. అందుకనే ఎక్కువ మంది టాటా కారును కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇందులో అనేక రకాల వేరియంట్లు కూడా ఉన్నాయి. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి. జె.డి. పవర్ కొత్త కారు విశ్వసనీయత సర్వే ప్రకారం టాటా టియాగో 112 పాయింట్లు సాధించింది. తద్వారా రూ. 7 లక్షలలోపు అత్యంత నమ్మకమైన కారుగా మారింది. వినియోగదారులు టాటా హ్యాచ్బ్యాక్ గురించి డిజైన్, డిఫెక్ట్ సంబంధిత సమస్యల విషయంలో చాలా తక్కువ ఆందోళనలు వ్యక్తం చేశారు. కాంపాక్ట్ సెగ్మెంట్లో మంచి పనితీరు కనబరిచిన ఏకైక కారు మారుతి సెలెరియో 124 పాయింట్లు సాధించింది. సెగ్మెంట్ సగటు 126 పాయింట్లతో పోలిస్తే.. ఇక్కడ, విశ్వసనీయమైన కారుగా ఉండటానికి తక్కువ ప్రమాణాలు ఉంటాయి. జె.డి. పవర్ తర్వాత స్కోర్కు చేరుకోవడానికి కారు వినియోగదారుల మధ్య కఠినమైన సర్వేను నిర్వహిస్తుంది. అధ్యయనంలో డ్రైవింగ్ అనుభవం, లక్షణాలు, కంట్రోల్, పెర్ఫామెన్స్, సీట్లు, ఆడియో, కమ్యూనికేషన్, హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్, ఇంటీరియర్, ఇంజిన్, ట్రాన్స్మిషన్ వంటి పారామీటర్లు ఉన్నాయి.
అంతేకాకుండా సంస్థకు సంబంధించిన సమస్యలుతో పాటు లోపాలు గురించి కూడా ఇది అధ్యయనం చేస్తుంది. దేశంలోని 25 ప్రధాన నగరాల్లో 7,198 కొత్త వాహన యజమానుల మధ్య ఈ సర్వే నిర్వహించబడింది. కొనుగోలు చేసిన తర్వాత మొదటి నెలల్లో ఓనర్ల వారి ఉత్పత్తి అనుభవానికి సంబంధించి 200 కంటే ఎక్కువ ప్రశ్నలు అడిగారు. సర్వే తర్వాత డేటా నాణ్యత, రెస్పాన్సు వేరు చేయబడతాయి. అదనంగా బ్రాండెడ్ 100 వాహనాలకు సంబంధించిన సమస్యలకు అనుగుణంగా ర్యాంకింగ్ చేయబడతాయి. ఈ ప్రక్రియలో తక్కువ స్కోర్ ఉన్న కారు మెరుగైన నాణ్యతతో పరిగణిస్తారు. ఆ విధంగా సర్వేతో టాటా టియాగో రూ.7 లక్షల లోపు అత్యంత విశ్వసనీయమైన కారుగా అవతరించింది. ఇది ఒక గొప్ప టాటా కారు దీని డిజైన్ కూడా అద్భుతంగా ఉంటుంది. కారు పూర్తిగా మార్కెట్లోకి వచ్చి చాలా సంవత్సరాలు అయినప్పటికీ ఇది ఇప్పటికీ కొత్తగా కనిపిస్తుంది. కారు బాడి చాలా అనుకూలంగా ఉత్తమంగా పనిచేస్తుంది. ఇది ఎంట్రీ-లెవల్ కారు అయినప్పటికీ గ్లోబల్ క్రాష్ టెస్టో టియాగో 4-స్టార్ సేఫ్టీ రేటింగ్ను సాధించింది.

## వాట్సాప్ కొత్త ఫీచర్..
### నెట్ లేకుండానే ఫైల్ షేరింగ్!



మెటా ఆధ్వర్యంలోని వాట్సప్ తన వినియోగదారులకు నెట్ అవసరం లేకుండానే ఫైల్ షేరింగ్ సదుపాయాన్ని కల్పించాలని యోచిస్తోంది. వాట్సప్ ఆఫ్లైన్ ఫైల్ షేరింగ్, ఇన్-యాప్ డయలర్తో సహా కొత్త ఫీచర్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది. ఆఫ్లైన్ ఫైల్ షేరింగ్కు సంబంధించి ఇప్పటికే బీటా వెర్షన్లో పరీక్షలు నిర్వహిస్తోంది. యాక్టివ్ ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం లేకుండా ప్రస్తుతం వాట్సప్లో ఫైల్ షేర్ చేయడం కుదరదు. కానీ కొత్తగా తీసుకురాబోతున్న ఫీచర్తో ఇది సాధ్యం అవుతుంది. సమీపంలోని వాట్సప్ యూజర్లతో ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, ఇతర ఫైల్లను షేర్ చేసుకోవచ్చు. ఈ ఫీచర్ ప్రస్తుతం టెస్టింగ్ దశలో ఉంది. ఎంపిక చేసిన బీటా టెస్టర్లకు ఇప్పటికే దీన్ని అందుబాటులో ఉంచారు. ఫైల్ షేరింగ్ సేవలకు అవసరమైన డిస్కవరీ సెర్చ్ ప్రారంభించడానికి వినియోగదారులు వాట్సప్లో అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ఫీచర్ గూగుల్కు చెందిన క్విక్ షేర్, యాపిల్లోని ఎయిర్డ్రాప్ మాదిరి పనిచేయనుంది. లోకల్ నెట్వర్క్ ద్వారా ఫైల్లను పంపవచ్చు. ఇందులో ఫైల్స్ ట్రాన్స్ఫర్ అయ్యేవుడు భద్రత కారణంగా సందేశాల మాదిరిగానే ఎండ్-టు-ఎండ్ ఎన్క్రిప్ట్ అవుతాయి.
**ఇన్-యాప్ డయలర్:** వాట్సప్ ఇన్-యాప్ కాల్ డయలర్ను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. కాంటాక్ట్ లిస్ట్లో సేవ్చేయని నంబర్కు నేరుగా వాట్సప్కాల్ చేయడం కుదరదు. కానీ కొత్తగా తీసుకొస్తున్న ఫీచర్తో నంబర్ సేవ్లో లేకపోయినా నేరుగా వాట్సప్లో కాల్ చేసేలా, మెసేజ్ చేసేలా అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ఫీచర్కు సంబంధించి కంపెనీ చేస్తున్న కార్యకలాపాలు ఏ దశలో ఉన్నాయో స్పష్టంగా తెలియరాలేదు.

## స్థిరంగా వెండి బంగారం ధరలు



వరుసగా రెండు రోజులు పెరిగిన బంగారం ధరలకు కాస్త బ్రేక్ పడింది. బులియన్ మార్కెట్లో ఆదివారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,850గా ఉండగా.. 24 క్యారెట్ల (999 గోల్డ్) 10 గ్రాముల ధర రూ.72,930గా ఉంది. శనివారంతో పోల్చుకుంటే 22 క్యారెట్ల బంగారం, 24 క్యారెట్ల బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. దేశంలోని ప్రధాన నగరాల్లో నేటి బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,000గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,080గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,930గా నమోదైంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.67,700గా.. 24 క్యారెట్ల ధర రూ.72,760గా ఉంది. బెంగళూరు, కోల్కతా, కేరళ, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,930గా నమోదైంది. వెండి ధరలు కూడా స్థిరంగానే ఉన్నాయి. కిలో వెండి రూ.84,000లుగా ఉంది. ఈరోజు ఢిల్లీలో కిలో వెండి ధర రూ.84,000 కాగా.. ముంబైలో రూ.84,000గా ఉంది. చెన్నైలో రూ.87,500గా కొనసాగుతుండగా.. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ.87,500లుగా ఉంది. బెంగళూరులో కిలో వెండి ధర రూ.84,000గా ఉంది.

### హైదరాబాద్‌లో వోక్సెన్ యూనివర్సిటీ
## తొలి డిజైన్ షో- డిజైన్ వాన్‌గార్డ్ 2024



హైదరాబాద్: నూతన యుగవు డిజైన్ ఎక్సలెన్స్ను వేడుక చేసుకుంటూ , ఈ రంగంలో వర్ధమాన ప్రతిభావంతులకు తమ పనితనాన్ని ప్రదర్శించేందుకు అవసరమైన వేదికను అందజేస్తూ వోక్సెన్ యూనివర్సిటీ హైదరాబాద్ నగరవు మొదటి డిజైన్ షో డిజైన్ వాన్గార్డ్ 2024ను హైదరాబాద్లోని టి-వర్క్స్లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో క్లైమేట్ చేంజ్, మెడ్టెక్, డిజాస్టర్ మేనేజ్మెంట్, క్రాఫ్ట్ ఇన్నోవేషన్, ఇన్మ్యూజివ్ డిజైన్, మెంటల్ వెల్నెస్ మరియు హెరిటేజ్ కన్జర్వేషన్ వంటి సామాజిక సంబంధిత మరియు ముఖ్యమైన అంశాలపై ఇరవై వినూత్న ప్రాజెక్టులను ఆవిష్కరించారు. సమకాలీన సవాళ్లను పరిష్కరించడంలో మరియు డిజైన్ ఆవిష్కరణ ద్వారా మెరుగైన భవిష్యత్తును రూపొందించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రదర్శించింది.
ఈ కార్యక్రమం వోక్సెన్ విశ్వవిద్యాలయం లో ప్రతిభావంతులైన విద్యార్థుల యొక్క అత్యుత్తమ నైపుణ్యం ను ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నటుడు మరియు దర్శకుడు అడివి శేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఎస్ అరుణ్ కుమార్– డైరెక్టర్ అండ్ హెడ్ ఆఫ్ ఆఫీస్ డెవలప్మెంట్ కమిషనర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్, భారత ప్రభుత్వం (హైదరాబాద్); సేల్స్ఫోర్స్ యూజర్ ఎక్స్పీరియన్స్ సీనియర్ డైరెక్టర్ , మైక్రోసాఫ్ట్ మాజీ యుఎక్స్ డైరెక్టర్ పరాగ్ త్రివేది; ఒప్పో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ - తస్లీమ్ ఆరిఫ్ ;ఎక్స్పిక్ డిజైన్ టెక్ లిమిటెడ్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ కొల్లిపర - మరియు (మికా) జావో, బర్మింగ్హామ్ సిటీ యూనివర్శిటీలో మేనేజ్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్లో లెక్చరర్, తదితతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురించి ప్రముఖ నటుడు మరియు దర్శకుడు,కార్యక్రమ ముఖ్య అతిథి అయిన అడివి శేష్ మాట్లాడుతూ, నాకు 18 లేదా 19 సంవత్సరాల వయస్సులో ఇలాంటివి అందుబాటులో ఉంటే బాగుండేది. డిజైన్ వాన్గార్డ్ అందంగా ఉంది మరియు వోక్సెన్ విశ్వవిద్యాలయం ఇక్కడి విద్యార్థులతో అద్భుతమైన రీతిలో పని చేస్తోంది.
ఇక్కడ ప్రదర్శించిన అన్ని విద్యార్థి ప్రాజెక్టు నాకు బాగా నచ్చాయి, ప్రత్యేకించి ఒక విద్యార్థి కొండపల్లి బొమ్మలను ఉపయోగించి సినిమా తీసిన చిత్రం నాకు బాగా నచ్చింది. డిజైన్ చేయడానికి అవకాశం ఇస్తే, నేను ఇక్కడ విద్యార్థిగా చేరడానికి ఇష్టపడతాను... అని అన్నారు. డిజైన్ రంగంలో విద్యార్థి-ఆధారిత కార్యక్రమాల యొక్క పరివర్తన శక్తిని నొక్కిచెబుతూ , డిజైన్ విద్యార్థులచే నడపబడే, ఈ ఈవెంట్లో అరంగేట్రం చేసింది.
ఇక్కడ ఐదు అద్భుతమైన ఉత్పత్తులు ఆవిష్కరించబడ్డాయి. ప్రత్యేక ప్రెజెంటేషన్గా, ఫ్యాషన్ డిజైన్ విద్యార్థులుజేక్వాక్ ఉత్పత్తులతో ఒక ఫాషన్ వాక్ చేశారు , ప్రత్యేక క్రియేషన్ల వెనుక ఉన్న నైపుణ్యం మరియు స్ఫూర్తిని ప్రదర్శించారు. తన ఆలోచనలను పంచుకున్న, డీన్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స డిజైన్ వోక్సెన్ యూనివర్శిటీ డాక్టర్ అదితి సక్సేనా మాట్లాడుతూ , పరిశ్రమ యొక్క మారుతున్న అవసరాలను మరియు అభివృద్ధి చెందుతున్న అవకాశాలను గుర్తించి, అసాధారణమైన ప్రతిభావంతులైన డిజైన్ విద్యార్థులు తమ ఉత్తమ పనిని, వినూత్న భావనలు ప్రదర్శించడానికి వేదికను సృష్టించడం చాలా కీలకం.
సానుకూల సామాజిక మార్పును తీసుకురావడానికి డిజైన్ యొక్క పరివర్తన శక్తిని ఉపయోగించడం చాలా అవసరం. ఈ దిశగా మా ప్రయత్నాన్ని డిజైన్ వాన్గార్డ్ సూచిస్తుంది-ఇది వోక్సెన్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేకమైన డిజైన్ ప్రయత్నాలను హైలైట్ చేయడమే కాకుండా వివిధ పరిశ్రమల యొక్క విభిన్న డిమాండ్లతో ప్రతిభను అనుసంధానించే వేదికగా కూడా పనిచేస్తుంది... అని అన్నారు.

## నకిలీ ప్రోటీన్ పౌడర్ ఉత్పత్తులతో జాగ్రత్త

- దేశంలో వినియోగించే ప్రోటీన్ సప్లిమెంట్ ఉత్పత్తులలో 70% నకిలీవే
- జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురించిన ఓ పరిశోధన నివేదిక



ఇటీవల కాలంలో యువతతోపాటు అనేక మంది కండరాల పెరుగుదల కోసం ప్రోటీన్ పౌడర్లు తీసుకుంటున్నారు. ప్రధానంగా జిమ్కి వెళ్లే వారు ఈ ప్రోటీన్ సప్లిమెంట్లను ఎక్కువగా వినియోగిస్తారు. దీంతో వీటికి పెద్ద ఎత్తున డిమాండ్ ఏర్పడింది. ఈ డిమాండ్ నేపథ్యంలో మార్కెట్లోకి నకిలీ ఉత్పత్తులు కూడా వస్తున్నాయి. అయితే అలాంటి వాటిని ఎలా గుర్తించాలి, వాటిని కొనకుండా ఎలా ఉండాలనేది ఇప్పుడు తెలుసుకుందాం అంతేకాదు జర్నల్ ఆఫ్ మెడిసిన్లో ప్రచురించిన ఓ పరిశోధన నివేదిక ప్రకారం భారతదేశంలో వినియోగించే ప్రోటీన్ సప్లిమెంట్ ఉత్పత్తులలో 70% నకిలీవని తేలింది. 14% హానికరమైన టాక్సిన్లను కలిగి ఉన్నాయని, 8% వురుగుమందులను కలిగి ఉన్నట్లు గుర్తించారు. ఇలాంటి పరిస్థితుల్లో బాడీ బిల్డింగ్ కోసం తీసుకునే ప్రోటీన్ సరైనదేనా కాదా అని శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యం. చాలా నకిలీ ఉత్పత్తులు బాగా తెలిసిన బ్రాండ్ను కాపీ చేస్తాయి. పేరులో స్వల్ప మార్పులు ఉంటాయి. కాబట్టి మీరు వాటిని గుర్తించాలి. ప్రోటీన్ సప్లిమెంట్లను కొనుగోలు చేసేటప్పుడు ప్రతిసారీ ప్యాకేజింగ్ డిజైన్, లేబుల్ను జాగ్రత్తగా గమనించాలి. కొన్ని నకిలీ ఉత్పత్తులలో, తయారీ తేదీ కూడా తప్పుగా ఉంటుంది.
అటువంటి ఉత్పత్తులు తరచుగా మార్కెట్లో ప్రస్తుత సమయం కంటే ముందుగా తేదీని ఉంచడం ద్వారా విక్రయించబడతాయి. దీంతో పాటు ఉత్పత్తి ముద్ర, హోలోగ్రామ్ను ఖచ్చితంగా తనిఖీ చేయాలి పెద్ద బ్రాండ్ల డబ్బాలను రీఫిల్ చేయడం ద్వారా చాలాసార్లు నకిలీ ఉత్పత్తులు కూడా అమ్ముడవుతాయి. అటువంటి పరిస్థితిలో ఉత్పత్తి ముద్రలో ఏదైనా ట్యాంపరింగ్ జరిగితే, దానిని పరిశీలించడం ద్వారా గుర్తించవచ్చు. నకిలీ ప్రోటీన్ సప్లిమెంట్లను రుచికరంగా చేయడానికి, చక్కెరను విడిగా కలుపుతారు. అటువంటి పరిస్థితిలో వాటి రుచి నిజమైన ప్రోటీన్ సప్లిమెంట్ల కంటే తియ్యగా అని పించవచ్చు. నకిలీ ప్రోటీన్ సప్లిమెంట్లను మరింత ఆకర్షణీయంగా చేయడానికి సువాసనను పెంచే సమ్మేళనాలు కూడా జోడిస్తారు. అందువల్ల మీరు ప్రోటీన్ సప్లిమెంట్ నుంచి భిన్నమైన వాసనను పసిగట్టినట్లయితే, అప్పుడు అప్రమత్తంగా ఉండండి, అది నకిలీ సప్లిమెంట్ కావచ్చు. మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి సప్లిమెంట్లను తీసుకోవాలనుకుంటే ఆరోగ్య నిపుణులు సిఫార్సు చేసిన ప్రోటీన్ పౌడర్ సప్లిమెంట్లను మాత్రమే ఎల్లప్పుడూ తీసుకోండి. నకిలీ ఉత్పత్తుల అమ్మకందారులు తమ అమ్మకాలను పెంచుకోవడానికి తరచుగా పెద్ద డిస్కౌంట్లు లేదా ప్రకటనలు చేస్తారు. ఎలాంటి శారీరక శ్రమ లేకుండా ప్రోటీన్ సప్లిమెంట్ల ద్వారా మాత్రమే బరువు పెరగడం లేదా ఒక నిర్దిష్ట వ్యవధిలో కండరాలను వేగంగా నిర్మించే సవాలు అని చెప్పవచ్చు. నిజానికి ఇటువంటి టెంప్టింగ్ వాదనల పరిణామాలు నిజమైనవి కావు. కాబట్టి ఇలాంటి తప్పుదారి పట్టించే క్లెయిమ్లు చేసే ఉత్పత్తులకు దూరంగా ఉండటం మంచిది. ప్రత్యేకించి అనధికార విక్రేతలు, ఆన్లైన్ వెబ్సైట్ల నుంచి సప్లిమెంట్లను కొనుగోలు చేసే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రస్తుత రోజుల్లో చాలా నకిలీ ప్రోటీన్లు ఆన్లైన్ మార్కెట్ప్లేస్లు, వెబ్సైట్ల ద్వారా విక్రయించబడుతున్నాయి.



## కళ్లు చెదిరే మార్పులతో కొత్త స్విఫ్ట్

దేశంలోని అతిపెద్ద ఆటోమొబైల్ తయారీ సంస్థ మారుతి సుజుకి త్వరలో 2024 స్విఫ్ట్ను భారత మార్కెట్లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. హ్యాచ్బ్యాక్ సెగ్మెంట్లో అత్యధికంగా ఇష్టపడే కార్ల జాబితాలో మారుతి స్విఫ్ట్ ఉంటుంది. సమాచారం ప్రకారం కంపెనీ తన కొత్త వేరియంట్ను త్వరలో ప్రారంభించవచ్చు. డిజైన్ ఫీచర్లు, ఇంజన్, సాంకేతికత పరంగా, పాతదానితో పోలిస్తే కొత్త 2024 స్విఫ్ట్లో కంపెనీ ఎలాంటి ప్రత్యేక మార్పులను చేయవచ్చు. దీన్ని ఎప్పుడు ప్రారంభించవచ్చు? తదితర వివరాలు తెలుసుకోండి. స్విఫ్ట్ ఫోర్త్ జనరేషన్ను త్వరలో మారుతిని దేశంలో ప్రవేశపెట్టవచ్చు. ఇప్పటికే దీన్ని జపాన్, ఐరోపాలోని అనేక దేశాలలో తీసుకొచ్చారు. ఇందులో చాలా ముఖ్యమైన మార్పులు చేశారు. దీని గురించి కంపెనీ ఇంకా అధికారిక సమాచారం ఇవ్వలేదు. అయితే ఇతర దేశాలలో కొత్త స్విఫ్ట్లో చేసిన మార్పులతోనే లాంచ్ చేయవచ్చు.
2024 కొత్త స్విఫ్ట్ను మారుతి త్వరలో భారత మార్కెట్లో విడుదల చేయనుంది. ఇందులో పాతదానితో పోలిస్తే చాలా మార్పులు కనిపిస్తాయి. సమాచారం ప్రకారం పాత స్విఫ్ట్తో పోలిస్తే, కొత్త స్విఫ్ట్లోని బంపర్, ఫ్రంట్ గ్రిల్, బానెట్, హెడ్లైట్లలో మార్పులు చేయవచ్చు. కారు లోపలి భాగంలో కూడా కంపెనీ కొన్ని మార్పులు తీసుకురావచ్చు. ప్రస్తుత వెర్షన్లో కంపెనీ సింగిల్ టోన్ రంగును ఇస్తుంది. కాగా కొత్త వెర్షన్లో దీనిని డ్యూయల్ టోన్ ఇంటీరియర్తో తీసుకురావచ్చు. దీనితో పాటు, కొత్త ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, ఆరు ఎయిర్బ్యాగ్లు, ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్లో స్వల్ప మార్పులు ఉండొచ్చు. పాత స్విఫ్ట్తో పోలిస్తే కొత్త స్విఫ్ట్ ఆకారంలో కూడా తేడా ఉండవచ్చు. పాత దానితో పోల్చితే, కొత్త స్విఫ్ట్ 15 మిమీ పొడవు, 30 మిమీ ఎక్కువ ఉండవచ్చు.
కొత్త స్విఫ్ట్ను విడుదల చేయడానికి ముందు కంపెనీ తన కొత్త స్విఫ్ట్ను అనేక దేశాలలో ప్రారంభించింది. మారుతి స్విఫ్ట్లో కొత్త ఇంజన్, కొత్త టెక్నాలజీని కూడా అందించే ఛాన్స్ ఉంది. సమాచారం ప్రకారం కంపెనీ కొత్త స్విఫ్ట్లో సిరీస్, కొత్త 1.2 లీటర్ కెపాసిటి గల ఇంజన్పై తీసుకురావచ్చు.
దీనితో కంపెనీ హైబ్రిడ్ టెక్నాలజీని కూడా అందిస్తుంది. ఈ సాంకేతికతతో స్విఫ్ట్ ఫేస్లిఫ్ట్ మైలేజ్ పాతదాని కంటే మెరుగ్గా ఉంటుంది. ఇందులో 5 స్పీడ్ మ్యాన్యువల్తో పాటు ఎఎంటి ఆప్షన్ కూడా ఇవ్వవచ్చు.

### 10 ఏళ్లలో రూ.17 లక్షలు ఎలా?
## పోస్టాఫీస్‌లో అద్భుత స్కీం



సామాన్యులు, మధ్య తరగతి ప్రజలను పొదువు మార్గం వైపు మళ్లించేందుకు కేంద్ర ప్రభుత్వ పలు రకాల చిన్న మొత్తాల పొదువు పథకాలను అందిస్తోంది. వీటిలో చాలా వరకు పోస్టాఫీసు ద్వారానే అందుబాటులోకి తెచ్చింది కేంద్రం. కేంద్ర ప్రభుత్వం భరోసా ఉన్న నేపథ్యంలో చాలా మంది తమ డబ్బులను డిపాజిట్ చేసేందుకు పోస్టాఫీసుల వైపే మొగ్గు చూపుతున్నాయి. ప్రస్తుతం వడ్డీ రేట్లు సైతం అధిక మొత్తంలోనే ఉన్నాయి. మీరు నెల నెల చిన్న మొత్తాల్లో పొదువు చేయాలనుకుంటే పోస్టాఫీసు అందించే రికరింగ్ డిపాజిట్ స్కీమ్ ఎంచుకోవచ్చు. ఇందులో 10 ఏళ్లలోనే చేతికి రూ.17 లక్షలు ఏ విధంగా వస్తాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్ పథకంలో నెల నెలా పొదువు చేసుకోవచ్చు.
ఈ స్కీమ్ మెచ్యూరిటీ కాలం 5 ఏళ్లు లేదా 60 నెలలు ఉంటుంది. ప్రస్తుతం ఈ స్కీమ్ వడ్డీ రేటును 6.7 శాతంగా అందిస్తోంది కేంద్ర సర్కార్. 2024, ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి గానూ ఈ వడ్డీ రేటును నిర్ణయించింది. అలాగే ఈ స్కీమ్ మెచ్యూరిటీ తర్వాత మరో 5 ఏళ్ల పాటు పొడిగించుకోవచ్చు. ఇందులో కనీసం రూ.100 నుంచి పెట్టుబడి మొదలు పెట్టవచ్చు. గరిష్ఠంగా ఎంతైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఎలాంటి లిమిట్ లేదు.
మీరు నెలకు రూ.1000 చొప్పున ఇన్వెస్ట్ చేయాలనుకుంటే మీకు రోజుకు కేవలం రూ.33 మాత్రమే పడుతుంది. 5 ఏళ్ల పాటు ఇన్వెస్ట్ చేస్తే మీ పెట్టుబడి సొమ్ము రూ.70 వేల వరకు అవుతుంది. మరో ఐదేళ్లు పొడిగించి 10 ఏళ్ల తర్వాత తీసుకుంటే చేతికి రూ.1.70 లక్షల వరకు వస్తాయి. మీరు ఈ స్కీమ్లో పెట్టుబడి పెట్టడం ప్రారంభించి రోజుకు రూ.333 ఇన్వెస్ట్ చేయాలి. అంటే నెలకు మీ పెట్టుబడి రూ.10 వేలు అవుతుంది. ఈ స్కీమ్ మెచ్యూరిటీ టర్మ్ 5 ఏళ్లు కాబట్టి ఈ సమయానికి మీ కార్పస్ రూ.7.13 లక్షలు అవుతుంది. అయితే, మీరు ఈ స్కీమ్ మరో 5 ఏళ్లు పొడిగించుకున్నారు అనుకుందాం.
అప్పుడు 10 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత మీ పెట్టుబడి రూ.12 లక్షలు, దానిపైన వడ్డీ రూ.5,08,546 అవుతుంది. అంటే మొత్తంగా 10 ఏళ్ల తర్వాత మీ చేతికి అసలు, వడ్డీ కలిపి రూ.17,08,546 అవుతుంది. పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్లపై ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది కేంద్ర ప్రభుత్వం. ప్రస్తుతం 6.7 శాతం వడ్డీ కల్పిస్తోంది. ఇది ఇటీవలి కాలంలో చూసుకుంటే గరిష్ఠ రేటుగా చెప్పవచ్చు. ఇప్పుడు బుక్ చేసుకున్న వారికి మంచి లాభం అందుతుందని చెప్పవచ్చు.

### గోల్డ్ డ్రాప్‌తో కరకరలాడే
## క్రిస్పీ రుచికర స్నాక్స్




హైదరాబాద్ : తెలంగాణ మరియు ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున, వేడి వేడిగా వేయించిన చిరుతిళ్లను తయారు చేయడానికి గృహిణులు తమ కడాయిలను కాల్చేస్తున్నాయి. మంచిగా పెళుసైన ఢిల్లీ వడలు మరియు కరకరలాడే బాజీ నుండి పెదవి విరిచే మురుక్కు వరకు, ఈ రుచికరమైన వంటకాలు ఈ ప్రాంతం యొక్క గొప్ప వంటల వారసత్వంలో అంతర్భాగంగా ఉంటాయి, కుటుంబ సమావేశాలు, పండుగలు మరియు సోమరి మధ్యాహ్నాల జ్ఞాపకాలను రేకెత్తిస్తాయి. గోల్డ్ డ్రాప్. సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ మితేష్ లోహియా మాట్లాడుతూ వేసవి స్నాక్స్ సంప్రదాయాలు హద్దులు దాటి కుటుంబ సభ్యులను ఆహ్లాదకరమైన, భాగస్వామ్య రుచుల ద్వారా ఒకచోట చేర్చుతాయి.
ఇది వేసవి సెలవులు మరియు పిల్లలు ఇంట్లో ఉండటంతో, వంటగదిలో వంట చేయడం ఎల్లప్పుడూ కరకరలాడే, మంచిగా పెళుసైన మరియు రుచికరమైనది అని గోల్డ్ డ్రాప్లో, ఈ ట్రీట్లను పరిపూర్ణంగా వేయించడానికి అత్యంత నాణ్యమైన వంట నూనెను అందించడం ద్వారా ఈ వేడుకలో భాగమైనందుకు మేము చాలా గర్వపడుతున్నాము. అని అన్నారు. మా ప్రీమియమ్ రిఫైన్డ్ ఆయిల్ ఈ సాంప్రదాయ స్నాక్ల కోసం ఇంటి కుక్లు ఖచ్చితమైన క్రంచీనెస్ను సాధించడానికి అనుమతిస్తుంది, అని లోహియా జోడించారు.
గోల్డ్ డ్రాప్ వంటి అవార్డ్-విన్నింగ్ ఆయిల్ యొక్క స్వచ్ఛత ప్రత్యేకమైన రుచులను మెరుగుపరుస్తుంది మరియు పూరిస్తుంది మరియు చిరుతిళ్లను ఎక్కువ కాలం తాజాగా ఉంచుతుంది. ఈ ప్రాంతంలోని కుటుంబాలు ఈ కరకరలాడే, రుచికరమైన డిలైట్లను అద్భుతంగా సిద్ధం చేస్తున్నందున, గోల్డ్ డ్రాప్ సంపూర్ణ బంగారు, క్రిస్పీ స్నాక్సను పునఃసృష్టి చేయడంలో వారి విశ్వసనీయ భాగస్వామిగా ఉండటానికి కట్టుబడి ఉంది. అని వివరించింది.

### కృత్రిమ మేధతో
## స్కిన్‌కేర్‌లో క్యూర్ స్కిన్ విప్లవం



తన వినూత్న యాప్ ఉత్పత్తుల ద్వారా దేశవ్యాప్తంగా వినియోగదారులకు డెర్మటాలజీ సొల్యూషన్లను అందజేస్తున్న ప్రముఖ ఏఐ- పవర్డ్ డెర్మటాలజీ ప్లాట్ఫారమ్ క్యూర్ స్కిన్ ఇటీవల 1.5 కోట్ల కేసులకు చేరుకుంది. ముఖ్యంగా, ఈ వినియోగదారులలో 90% మంది టైర్ 2 మరియు టైర్ 3 నగరాల నుండి వచ్చారు, ఈ ప్రాంతాలలో అర్హత కలిగిన చర్మవ్యాధి నిపుణులకు యాక్సెస్ లేకపోవడం గురించి క్యూర్ స్కిన్పోషిస్తున్న కీలక పాత్రను హైలైట్ చేస్తుంది. 6 ప్రాంతీయ భాషలలో (ఇంగ్లీష్తో సహా) లభ్యత మరియు భారతదేశం అంతటా 19,000 పిన్ కోడ్ల కవరేజీతో, క్యూర్ స్కిన్దేశవ్యాప్తంగా విభిన్న కమ్యూనిటీలకు సేవ చేయడానికి కట్టుబడి ఉంది. అధునాతన ఏఐ సాంకేతికతతో ఆధారితం, క్యూర్ స్కిన్ యాప్ 3-సెకన్ల నిర్ధారణ ప్రతిస్పందన రేటును అందిస్తుంది, అసాధారణమైన ఖచ్చితత్వంతో విస్తృత శ్రేణి చర్మ సమస్యలను గుర్తించడానికి మరియు పరిష్కరించడానికి మిలియన్ల కొద్దీ చిత్రాలపై శిక్షణ పొందిన లోతైన అభ్యాస నమూనాలను అందిస్తుంది. ఇది 21కి పైగా ప్రత్యేకమైన చర్మం మరియు జుట్టు పరిస్థితుల కోసం వ్యక్తిగతీకరించిన పరిష్కారాలను అందిస్తుంది, వినియోగదారులను 65,000కు పైగా ప్రత్యేక ప్రొఫైల్లుగా విభజించి, తగిన చికిత్సల కోసం అందిస్తుంది. క్యూర్ స్కిన్ సహ-వ్యవస్థాపకుడు గుణ కాకులపాటి, చర్మ సంరక్షణలో వ్యక్తిగతీకరించిన అనుభవాల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, క్యూర్స్కిన్ ద్వారా, మేము నైపుణ్యానికి ప్రాప్యతను ప్రజాస్వామ్యం చేస్తున్నాము, స్థానం లేదా నేపథ్యంతో సంబంధం లేకుండా అందరికీ నిపుణుల మార్గదర్శక పరిష్కారాలను అందిస్తున్నాము. మా లక్ష్యం మా చెక్-అప్ల నుండి 1 కోటి కంటే ఎక్కువ మంది లాభపడుతుండడంతో, ప్రత్యేకంగా డ్రైవింగ్ ఆవిష్కరణను కొనసాగించడానికి మేము సంతోషిస్తున్నాము మరియు భారతదేశం అంతటా మిలియన్ల మందిని సానుకూలంగా ప్రభావితం చేస్తుంది అని వివరించారు.

## రూ.49కే బీఎస్ఎన్ఎల్ సినిమా ప్లస్ సబ్‌స్క్రిప్షన్




ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ తమ ఫైబర్ బ్రాడ్బ్యాండ్ సబ్స్క్రైబర్లకు అందించే సినిమాప్లస్ ఓటీటీ ప్యాకేజీ ప్రారంభ ధరను తగ్గించింది. స్టార్టర్ ప్యాక్ కోసం గతంలో నెలకు రూ.99 వసూలు చేయగా.. దాన్ని తాజాగా రూ.49కు కుదించింది. దీంట్లో లయన్స్గేట్, షెమరూమీ, హంగామా, ఎపిక్ ఆన్ ఓటీటీల్లోని కంటెంట్ను ఎంజాయ్ చేయొచ్చు. దీనితో పాటు బీఎస్ఎన్ఎల్ మరో రెండు ప్లాన్లను కూడా అందిస్తోంది. రూ.49తో వచ్చేది స్టార్టర్ ప్యాక్ మాత్రమే. జీ5, సోనీలివ్, యప్టీవీ, డిస్నీ+ హాట్స్టార్తో కూడిన ఫుల్ ప్యాక్ ఓటీటీ ప్యాకేజీ కూడా ఉంది. దీని ధర నెలకు రూ.199. రూ.249తో బీఎస్ఎన్ఎల్ ప్రీమియం ప్లాన్ను కూడా ఇస్తోంది. దీంట్లో జీ5, సోనీ లివ్, డిస్నీ+ హాట్స్టార్, యప్టీవీ, లయన్స్గేట్, షెమరూమీ, హంగామా, వంటి ఓటీటీలను ఎంజాయ్ చేయొచ్చు. సినిమాప్లస్ సబ్స్క్రిప్షన్తో ఒకే లాగిన్తో వివిధ ఓటీటీ ప్లాట్ఫామ్కు యాక్సెస్ లభిస్తుంది. ఎక్స్ట్రీమ్ ప్లే పేరిట ఎయిర్టెల్, జియోటీవీ ప్రీమియం పేరిట జియో, టాటా ప్లే బింజ్తో టాటా సైతం ఈ తరహా ప్యాకేజీలను అందిస్తున్నాయి.

## అసోచామ్ - టిహబ్‌ల ప్రపంచ ఐపి దినోత్సవం



ప్రపంచ ఐపి దినోత్సవాన్ని పురస్కరించుకుని, అసోచామ్ , టీ-హబ్ సహకారంతో మరియు రెసొల్యూట్4ఐపి తోడ్పాటు తో మేధో సంపత్తి హక్కుల (ఐపిఆర్) యొక్క స్థిరమైన పురోగతిని మరియు ఏఐ లో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో దాని కీలక పాత్రను పరిశోధించడానికి ఒక సదస్సును నిర్వహించింది. ఈ సదస్సును ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిటిఓ , ప్రణవ గ్రూప్ కన్వీనర్, ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్యానెల్, అసోచామ్ తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్, రాంబాబు బూరుగు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని డిపిఐఐటి లో ఐపిఆర్ చైర్ను నిర్వహిస్తున్న సీనియర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ జి.బి. రెడ్డి ; టి- హబ్ యొక్క సీఈఓ శ్రీనివాస్ మహంకాళి; స్టేట్ హెడ్ - ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, అసోచామ్ శ్రీ దినేష్ బాబు మచ్చ, మరియు రిజల్యూట్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్లో లీగల్ ఐపిఆర్ హెడ్, శ్రీ సుభాజిత్ సాహా తో సహా గౌరవనీయ అతిథులు మరియు ఐపిఆర్ నిపుణులు సెషన్ను ప్రారంభించారు.
ఇన్ప్రోపాట్ సొల్యూషన్స్ సీఈఓ శ్రీమతి ఎస్ పద్మజ మోడరేట్ చేయగా టెంపస్ లా అసోసియేట్స్లో భాగస్వామి అయిన శ్రీమతి సుందరి పిసుపాటితో సహా ఐపి బ్యాంక్ వ్యవస్థాపకుడు సీఈఓ మరియు ఐపిఆర్ ట్రైబ్లో డైరెక్టర్ అశోక్ దొప్పలవూడి ; మరియు ఏఐటిఓబిఐ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు రవితేజ కేతురి, ప్రముఖ వక్తల నేతృత్వంలో వివేకవంతమైన చర్చలు జరిగాయి. అసోచామ్ స్టేట్ హెడ్ - ఏపీ తెలంగాణా, మచ్చా దినేష్ బాబు, ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ , ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి మేధో సంపత్తిని ప్రభావితం చేసే వినూత్న విధానాలు మరియు సహకారాన్ని అన్వేషించడానికి ఈ సెషన్ ఒక వేదికగా పనిచేసింది అని అన్నారు.

# మేం రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు

● ఆరెస్సెస్ చీఫ్ భగవత్ స్పష్టీకరణ
● ఆయా వర్గాలు ఉన్నత స్థానం అందుకునే వరకు రిజర్వేషన్లు ఉండాలి
● తెలంగాణ సిఎం ఓట్ల రాజకీయాలకోసం ఆర్ఎస్ఎస్‌పై ఆరోపణలు
● ఉద్దేశ పూర్వకంగానే మాపై తప్పుడు వీడియోలతో దుష్ప్రచారం

న్యూఢిల్లీ: పార్లమెంట్ ఎన్నికల వేళ రిజర్వేషన్ రగడ కొనసాగుతోంది. ప్రధానిమోదీ కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు..కాంగ్రెస్ నేతల స్పందనతో ఈ వివాదంముదిరింది. కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ వ్యతిరేకమని ప్రధాని మోదీ విమర్శించారు. ప్రధాని వ్యాఖ్యలన కాంగ్రెస్ నేతలు తప్పు బట్టారు. బీజేపీ ఈసారి అధికారంలోకి వస్తే కచ్చితంగా రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని ఆరోపించారు. ఈ వివాదం పై అరెస్సెస్ చీఫ్ స్పష్టత ఇచ్చారు. రిజర్వేషన్ల పై బీజేపీ – కాంగ్రెస్ మధ్య వివాదం సాగుతున్న వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. 400 లోక్ సభ స్థానాల్లో గెలిస్తే ఎవరి అవసరం లేకుండా రిజర్వేషన్లను రద్దు చేయవచ్చునేనది బీజేపీ కుట్ర అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. 2025తో ఆరెస్సెస్ స్థాపించి వందేళ్లవుతుందన్నారు. ఈలోగా భారత్ను రిజర్వేషన్ రహిత... హిందూదేశంగా మార్చాలని ఆరెస్సెస్ ఎప్పుడో చెప్పిందన్నారు. ఈ వ్యాఖ్యల పైన స్పందించిన ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ సంఘ్ పరివార్ తొలి నుంచి రాజ్యాంగం నిర్ధేశించిన అన్ని రిజర్వేషన్లకు మద్దతగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ఆరెస్సెస్ రిజర్వేషన్లకు అనుకూలమైనా కొందరు సోషల్ మీడియాలో తప్పుడు వీడియోలతో దుష్ప్రచారం సాగిస్తున్నారని మండిపడ్డారు. ఆరెస్సెస్ రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఓ వీడియోను కొందరు సర్క్యూలేట్ చేస్తున్నారని, ఇది పూర్తిగా అవాస్తమని తోసివుచ్చారు.

# సమర్ధతకు పరీక్ష

● రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లగుల్లాలు ● ఆగస్టు 15 లోగా సాధ్యమేనా
● పరస్పర సవాల నేపథ్యంలో సర్కారుకు అగ్నిపరీక్ష ● రేవంత్ సమర్ధతకు పరీక్ష..!!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంటు ఎన్నికల్లో కూడా హాట్ టాపిక్ గా మారిన రుణమాఫీకి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లగుల్లాలు పడుతున్నారు .సవాల్ కు ప్రతి సవాల్ విసిరిన నేపథ్యంలో నిర్ణీతమైన గడువులోగా అది అమలు సాధ్యమేనా అనే దిశగా అంతర్గత కసరత్తుకు శ్రీకారం చుట్టారు. తెలంగాణలో రైతు రుణ మాఫీ అమలు ఎప్పుడు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో రుణమాఫీ అంశమే ప్రధాన ప్రచారాస్త్రంగా మారుతోంది. రైతు రుణమాఫీ పైన ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. ఆగస్టు 15 లోగా అమలు చేస్తానని సీఎం రేవంత్ ప్రమాణం చేస్తున్నారు. ఇదే అంశం పైన బీఆర్ఎస్ – కాంగ్రెస్ మధ్య సవాళ్లు కొనసాగుతున్నాయి. దీంతో, అసలు ఆగస్టు 15 లోగా రుణమాఫీ అమలు సాధ్యమేనా. ఏం జరుగుతోంది. ఏం జరగనుంది

**అనేది ఆసక్తికరంగా మారింది.రుణమాఫీ అమలు:**

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయి. రేవంత్ సమర్ధతకు పరీక్షగా నిలుస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ రేవంత్ ను టార్గెట్ చేసేందుకు రైతు రుణమాఫీ అంశాన్ని ప్రధానంగా నిలదీస్తున్నాయి. అధికారంలోకి వస్తే డిసెంబర్ 9 నాటికి రుణమాఫీ అమలు చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేస్తున్నాయి. దీంతో, రేవంత్ ప్రతీ సభలోనూ రుణ మాఫీ పైన స్పష్టత ఇస్తున్నారు. ఆగస్టు 15లోగా అమలు చేస్తామని చెబుతున్నారు. రుణమాఫీ అమలు కోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి హామీ అమలు చేసేలా రేవంత్ కసరత్తు చేస్తున్నారు.

అయితే, చెబుతున్న సమయంలోగా సాధ్యమేనా అనేది సందేహంగా మారుతోంది. రైతురుణ మాఫీ పైన ప్రభుత్వం కొన్ని కీలక అంశాల పైన స్పష్టత ఇవ్వాల్సి ఉంది. రుణమాఫీ కటాఫ్ తేదీ ఖరారు చేయాల్సి ఉంటుంది. కేసీఆర్ సర్కారు తొలిసారి రుణమాఫీ చేసినప్పుడు 2014 మార్చి 30 వరకు ఉన్న రూ.లక్షలోపు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం 35.31 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.16,144 కోట్ల రుణాలను మాఫీ చేసింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం 2014 ఏప్రిల్ 1 నుంచి 2018 డిసెంబర్ 11 వరకు ఉన్న రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేనాటికి 23 లక్షల మందికి సంబంధించిన రూ.13 వేల కోట్లను మాఫీ చేసింది. మాఫీ చేయాల్సిన రైతుల రుణం రూ. 32 వేల కోట్ల వరకు ఉంటుందని గతంలో రేవంతడ్డి పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా రుణమాఫీ చేయాలని భావిస్తే, బడ్జెట్తో సంబంధం లేకుండానే నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. బ్యాంకుల రుణాలను కార్పొరేషన్కు బదలాయిస్తే ప్రతి నెలా కచ్చితంగా బ్యాంకులకు చెల్లించాల్సి ఉంటుంది. కార్పొరేషన్కు రుణాలను బదిలీ చేసేందుకు బ్యాంకులు అంగీకరించాలి. సదరు కార్పొరేషన్కు రెగ్యులర్గా వచ్చే ఆదాయ మార్గాలను బ్యాంకులకు చూపించాల్సి ఉంటుంది. దీంతోపాటు బ్యాంకులకు ప్రభుత్వం నమ్మకం కల్పించాలి. బాండ్స్ రూపంలో గానీ, ఇతర మార్గాల్లో గానీ బ్యాంకులకు ప్రభుత్వం ష్యూరిటీ ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. దీంతో..ఇప్పుడు రుణమాఫీ అమలు వ్యవహారం సీఎం రేవంత్ కు ప్రతిష్మాత్మకంగా మారుతోంది.

# బాద్షాలపై అకృత్యాలపై నోరు మెదపరు


● నవాబులు, నిజాంలపై ఈగ కూడా వాలనీయరు ● కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ అంటూ మోడీ విసుర్లు ● రాజ్యాంగాన్ని అమలు అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ
● ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసం ఏమైనా చేస్తారు



బెళగవి: కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ( మరో సారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు (రాహుల్) దేశాన్నేలిన రాజులు, మహారాజులను అగౌరవపరుస్తూ, నవాబులు, నిజాంలు, బాద్షాలపై అకృత్యాలపై మాత్రం నోరు మెదపరని విమర్శించారు. అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన ఔరంగజేబ్ను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ విమర్శించిన పాపన పోలేదని అన్నారు. కర్ణాటకలోని బెళగవిలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, ఇండియానేలిన రాజులు అకృత్యాలు చేసి పేద ప్రజల ఆస్తులు కొల్లగొట్టారని కాంగ్రెస్ షెహజాదా (రాహుల్) చెబుతుంటారని, సుపరిపాలన, దేశభక్తికి ప్రతీకలైన ఛత్రపతి శివాజీ మహరాజ్, రాణి చిన్నమ్మ వంటి గొప్ప యోధులను విమర్శిస్తుంటారని అన్నారు. మనమంతా గర్వించే మైసూరు రాజకుటుంబం సేవలు షెహజాదాకు తెలియవా? అని ప్రధాని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇటీవల కర్ణాటకలో జరిగిన ర్యాలీలో ప్రజల భూములను రాజులు, పాలకులు లాక్కున్నారని, దేశానికి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాన్ని తీసుకువచ్చి రాజ్యాంగాన్ని అమలు చేసిన కాంగ్రెస్ పార్టీనే వీటిని అడ్డుకుందని చెప్పారు. ఆయన వ్యాఖ్యలపై మోదీ బెళగవి ప్రసంగంలో తూర్పారబడుతూ, కేవలం ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసం కాంగ్రెస్ షెహజాదా ఈ వ్యాఖ్యలు చేస్తున్నరని అన్నారు. వేలాది హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసిన ఔరంగజేబ్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాదని ఎద్దేవా చేశారు. మన పర్యాటక స్థలాలను ధ్వంసం చేసి, సంపదను దోచుకుని, ప్రజలను, గోవులను చంపిన వారిపై గొంతు పెగలదని అన్నారు. బనారస్ హిందూ యూనివర్శిటీకి ఏర్పాటు చేసేందుకు బెనారస్ రాజు సాయం చేశారని, బీఆర్ అంబేద్కర్లోని ప్రతిభను బరోడా మహారాజు గుర్తించారని ప్రదాని వివరించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే శాంతి భద్రతలు క్షీణించడం మొదలైందని విమర్శించారు. ఈవీఎంల ట్యాంపరింగ్లపై అబద్ధాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కాళేశ్వరంపై కమిషన్ కన్నెర్ర

● గుత్తేదారు స్పందించకపోతే - అప్పడే ఎందుకు చర్యలు తీసుకోలేదు ● కాళేశ్వరంపై కమిషన్ చైర్మన్ జస్టిస్ ఘోష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాదు: మేడిగడ్డ బ్యారేజీలో సీసీ బ్లాకులు కొట్టుకుపోవడం, ఆప్రాన్ దెబ్బ తినడంతో సహా పలు నష్టాల గురించి గుత్తేదారుకు లేఖలు రాసినా స్పందించనప్పుడు అప్పుడే ఎందుకు చర్యలు తీసుకోలేదని కాళేశ్వరం ఎత్తిపోతలపై న్యాయ విచారణ జరువుతున్న జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించినట్లు తెలిసింది.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 ఆనకట్టలు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై కమిషన్ విచారణ జరువుతోంది. నాలుగు రోజుల పర్యటన కోసం తెలంగాణకు కమిషన్ రావడం జరిగింది. మేడిగడ్డ బ్యారేజీలో సీసీ బ్లాకులు కొట్టుకుపోవడం, ఆప్రాన్ దెబ్బ తినడం సహా పలు నష్టాల గురించి గుత్తేదారుకు లేఖలు రాసినా స్పందించనప్పుడు అప్పుడే ఎందుకు చర్యలు తీసుకోలేదని కాళేశ్వరం ఎత్తిపోతలపై న్యాయ విచారణ జరువుతున్న జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించినట్లు తెలిసింది. బ్యారేజీ పరిస్థితి సరిగా లేదని సంబంధిత ఇంజినీర్లు ఎన్ని సార్లు లేఖలు రాశారు? చీఫ్ ఇంజినీర్ ఎన్ని సార్లు రాశారు? వాటికి స్పందించకపోతే ఏం చేశారు? ఈ వివరాలన్నింటినీ అందజేయండి అని అధికారులను కోరినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. న్యాయ విచారణలో భాగంగా నీటిపారుదల శాఖ అధికారులు కాళేశ్వరం ఎత్తిపోతల గురించి, గత అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీ కుంగినప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాల గురించి జస్టిస్ ఘోష్కు సమగ్రంగా ప్రజంటేషన్ ఇచ్చారు.బ్యారేజీ కుంగిన రోజు నిర్మాణ సంస్థ ఎల్అండ్టీ అధికారి తమదే పునరుద్ధరణ బాధ్యత అని ప్రకటించడం మొదలు నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ(ఎన్డీఎస్ఏ) అధికారులు పరిశీలించి ఇచ్చిన నివేదిక, తర్వాత రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ చేపట్టిన విచారణ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ దర్యాప్తు నివేదికలోని అంశాలను వివరించారు.మేడిగడ్డ ఏడో బ్లాకులో ఈఆర్టీ, జీపీఆర్ పరీక్షలు పూర్తయ్యాయని, ఎనిమిదో బ్లాకులో పూర్తి కావచ్చాయని తెలిపారు.

ఒకటి నుంచి ఐదో బ్లాకులో కూడా జరుగుతున్నాయని, వీలైనంత త్వరగా పూర్తి చేయిస్తామని నివేదించారు. మరమ్మతులకు వీలుకాకుండా కుంగిన బ్లాకులోని కొంతభాగాన్ని పూర్తిగా తొలగించాల్సి వస్తే, ఇందులో ఏమేమి తొలగించాల్సి ఉంటుంది, అందులో ఎన్ని క్యూబిక్మీటర్ల కాంక్రీటు పని ఉంటుంది తదితర వివరాలన్నీ కూడా నివేదించినట్లు తెలిసింది.అధికారుల ప్రజంటేషన్ తర్వాత జస్టిస్ ఘోష్ పలు ప్రశ్నలను లేవనెత్తి వివరాలు కోరినట్లు సమాచారం. ఎన్నిసార్లు గడువు పొడిగించారు, పొడిగింపునకు సిఫార్సు చేయడానికి కారణాలేంటి, ఎంత మొత్తం ఈఎండీలు ఉన్నాయి, ఎంత విడుదల చేశారు తదితర వివరాలను కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బ్యారేజీలలో నీటిని ఎప్పుడు నిల్వ చేయడం ప్రారంభించారు, ఇలా నిల్వ చేసిన తర్వాత, బ్యారేజీ డిస్ట్రెస్ కండిషన్లో ఉన్నప్పుడు ఎన్నిసార్లు సీసీ బ్లాకులు కొట్టుకుపోయాయి, ఎన్నిసార్లు వాటిని యాథాస్థితికి తెచ్చారు, ఇలా తేనప్పుడు ఎన్నిసార్లు నోటీసులిచ్చారు తదితర వివరాలను కూడా కోరినట్లు సమాచారం. మేడిగడ్డ బ్యారేజీలో ఒప్పందం ప్రకారం ఎంత పని పూర్తయింది, ఇంకా ఎంత పని పెండింగ్లో ఉంది తదితర వివరాలను తెలుసుకోవడంతోపాటు త్వరగా నివేదిక ఇవ్వాలని ఎన్డీఎస్ఏను కోరాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించినట్లు తెలిసింది. పర్యవేక్షణ యంత్రాంగం, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, పూర్తయినట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రం అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిసింది. నిర్మాణ సంస్థ ఎల్అండ్టీతో మాట్లాడి పునరుద్ధరణ పనులు చేయించడం గురించి కూడా ఆలోచించమని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించినట్లు తెలిసింది.

# లక్షలకుపైగా ఫోన్ల టాపింగ్?

● సూత్రధారులపై సైతం సిట్ కన్ను
● త్వరలో చర్యలకు ఉపక్రమించే ఛాన్స్
● సంకేతాలు ఇచ్చిన పోలీసు యంత్రాంగం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అనంతరం 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన భారత రాష్ట్ర సమితి నేతలకు కష్టాలు తప్పడం లేదు. అన్ని వేలు కేసీఆర్ కోటరీ వైపే మళ్లుతున్నాయి. దీంతో సమీప భవిష్యత్తులో రాజకీయాలు తెలంగాణ రాష్ట్రంలో మరింతగా వేడెక్కనున్నాయి. తెలంగాణలో భారత రాష్ట్రపతి ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో నిర్వహించిన ఫోన్ టాపింగ్ వ్యవహారం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నది.ఇప్పటికే దర్యాప్తు కీలక దశకు చేరుకుంది.నిందితులను అదువులోకి తీసుకొని పోలీసులు లోతుగా ప్రారంభించారు. అనేక వివరాలను రాబట్టారు. దర్యాప్తులో భాగంగా గత ప్రభుత్వంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన కొందరు మంత్రులు, నేతల పేర్లు కూడా బయటకు వచ్చే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ దుమార ఏర్పడింది.లోక్సభ ఎన్నికల వేళ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్ర రాజకీయాలను షేక్ చేస్తోంది. ఇప్పటికే ఈ కేసులో పోలీసులు కీలక ఆధారాలను కూడా సేకరించారు. అలాగే అదువులో ఉన్న ఆనాటి పోలీసు ఉన్నతాధికారులు కూడా తమ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలను వెల్లడించారు. ఇప్పటివరకు కేవలం పోలీసు అధికారులపై ఫోకస్ చేసిన ప్రత్యేక విచారణ బృందం త్వరలోనే రాజకీయ నాయకుల వెంట పడబోతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు, అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, టాస్క్ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు లను హైదరాబాద్ పోలీసులు అదువులోకి తీసుకున్నారు. అయితే.. తమ వాంగ్మూలంలో బీఆర్ఎస్ సుప్రీం చెబితేనే ప్రత్యర్థుల ఫోన్లు టాప్ చేశామని చెబుతున్నారు. ఇదే సమయంలో పలువురు రాజకీయ నేతలు తమ ఫోన్లను టాప్ చేశారంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. గతంలో కె చంద్రశేఖర రావు నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి పాలనలో అప్పటి ప్రతిపక్ష నేత రేవంతడ్డితో పాటు, ఇతర కాంగ్రెస్ నాయకులు, రియల్టర్లు, ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు ఆరోపణల వస్తున్న నేపథ్యంలో ఈ కేసు తెరపైకి వచ్చింది.ఈ మొత్తం వ్యవహారంపై ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాపింగ్ పోలీసు ఉన్నతాధికారులపై విచారణకు ఆదేశించింది. దీంతో అసలు విషయం బయటపడింది. ముఖ్యమంత్రి ఎ .రేవంత్ రెడ్డితో సహా రాజకీయ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు తెలుస్తోంది. అలాగే.. అనుమతి లేకుండా ఇతర వ్యక్తుల ప్రైవసీని ఇబ్బంది పెట్టడం, చట్టవిరుద్ధంగా ఫోన్లను ట్యాప్ చేయడం, కంప్యూటర్ సిస్టమ్లు, అధికారిక డేటాను ధ్వంసం చేయడం వంటి ఆరోపణలతో ప్రణీత్ రావును మార్చి 13న అరెస్టు చేయడంతో ఈ స్కామ్ బయటపడింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది.ఎస్ఐబీ అదనపు సూపరింటెండెంట్ ఫిర్యాదు మేరకు ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్రావును అరెస్టు చేశారు.

ఈ క్రమంలోనే ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు, అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, టాస్క్ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు తదితరులపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. నేరారోపణలలో వ్యక్తి గత గోప్యతను ఉల్లంఘించడం, సాక్ష్యాలను అదృశ్యం చేయడం,నేరపూరిత కుట్ర వంటివి ఆరోపణలపై కేసులు నమోదయ్యాయి. వీరు అప్పటి ప్రతిపక్ష నేత రేవంతడ్డితో పాటు, ఇతర కాంగ్రెస్ నాయకులు, రియల్టర్లు, ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లుగా గుర్తించారు. అలాగే.. రియల్టర్లు, వ్యాపారవేత్తల నుండి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేశారనే ఆరోపణలున్నాయి. అదే సమయంలో కంప్యూటర్లు, హార్డ్ డిస్క్ , పేపర్ డాక్యుమెంట్లతో సహా వారి కార్యకలాపాలకు సంబంధించిన అన్ని ఆధారాలను ధ్వంసం చేసినట్టు తెలుస్తోంది. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో 100,000 కంటే ఎక్కువ ఫోన్ కాల్స్ అక్రమంగా ట్యాప్ చేయబడినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఇందులో ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు, భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, రియల్టర్లు, ప్రముఖ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. అలాగే.. సినీ, వ్యాపార ప్రముఖులను బ్లాక్ మెయిల్ చేసి.. వారి నుంచి భారీ మొత్తంలో డబ్బులు దోచుకున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ స్కామ్ లో ప్రధానంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ టి ప్రభాకర్రావు, సస్పెండ్కు గురైన డిఎస్పీ డి ప్రణీత్రావు, కమిషనర్ టాస్క్ఫోర్స్ మాజీ డిసిపి పి రాధాకృష్ణ, తెలుగు టీవీ ఛానల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఉన్నారు. ఈ కేసులో ఏ 1గా ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు పై లుకౌట్ సర్క్యులర్ కూడా జారీ చేశారు. వాస్తవానికి ప్రభాకర్ రావు అమెరికాలో క్యాన్సర్కు చికిత్స తీసకుంటున్నారు. అయితే, ట్రీట్మెంట్ ఇంకా మరో మూడు నెలల పాటు అక్కడే ఉండనున్నట్లు తెలుస్తోంది. అలాగే.. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు గతంలో అరెస్టయిన సస్పెండ్కు గురైన డీఎస్పీ డి.ప్రణీత్రావుతో బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కయ్యారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. అరెస్టయిన అధికారులు ప్రైవేట్ వ్యక్తులపై అక్రమ పర్యవేక్షణ, సాక్ష్యాలను నాశనం చేయడంతో సహా వివిధ నేరాలలో ప్రమేయం ఉన్నట్లు అంగీకరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ వ్యవహారంలో ఎవరెవరి ఫోన్లు ట్యాపింగ్ గురయ్యాయా అన్న కోణంలో విచారణ ప్రారంభించారు. అదేవిధంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక నేతల కదలికపై కూడా పోలీసులు ఓ కన్నేసినట్లుగా తెలుస్తోంది.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

● ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి ● రాష్ట్రంలో 3.32 కోట్ల మందికి ఓటు హక్కు
● లోక్‌సభ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: లోక్సభ ఎన్నికల పోలింగ్కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ తేదీలు ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.లోక్సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు దాదావు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వికాస్రాజ్ తెలిపారు. రాష్ట్రంలో 3.32 కోట్ల మంది ఓటు హక్కు వినియోగానికి వీలుగా 35,808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతేడాది నవంబరులో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసిన కేంద్రాల్లోనే ఓటు వేయవేచ్చని పేర్కొన్నారు. శనివారం ఈటీవీ భారత్తో మాట్లాడిన ఆయన ఎన్నికల గురించి మరిన్ని విషయాలు పంచుకున్నారు. ఈవీఎంలను కేటాయించేందుకు త్వరలో ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో 119 శాసనసభ స్థానాలు ఉండగా అసెంబ్లీ ఎన్నికలప్పుడు 25 నియోజకవర్గాలకు సంబంధించి వ్యాజ్యాలు దాఖలయ్యాయని, వాటిలో 20 నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వినియోగించుకునేందుకు న్యాయస్థానం, ఎన్నికల సంఘం నుంచి అనుమతి లభించిందని వివరించారు.




మిగిలిన ఐదింటి విషయంలో స్పష్టత రాలేదని చెప్పారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ పూర్తి కానుందన్న ఆయన ఆ సమయాన్ని పెంచాలని రాజకీయ పార్టీల నుంచి వినతులు వచ్చాయని వాటిని ఎన్నికల సంఘానికి పంపినట్లు వెల్లడించారు. ఎన్నికల వేళ రాష్ట్రానికి చేరుకున్న బలగాలు: రాష్ట్రానికి ఎన్నికల కారణంగా 155 కంపెనీల సాయుధ బలగాలు వచ్చాయని మరో 50 కంపెనీలను కేటాయించాలని కోరినట్లు వివరించారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 375 కంపెనీల బలగాలు వచ్చాయని తెలిపారు. ఈ దఫా దేశవ్యాప్తంగా వివిధ దశల్లో పోలింగ్ జరగనుండటంతో వాటి సంఖ్య తగ్గిందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 60 వేల యూనిఫాం సర్వీసు ఉద్యోగులతోపాటు పక్క రాష్ట్రాల నుంచి 20 వేల పోలీసు బలగాలు రాష్ట్రానికి రానున్నాయని తెలిపారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే సాయుధ బలగాలు ఉన్నాయని ఛత్తీస్గఢ్లో భారీ ఎన్కౌంటర్ నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

అక్కడి లోక్సభ స్థానాలకు రెండు దశల పోలింగ్ పూర్తి అయిందని, ఆ అధికారులతో సంప్రదింపులు జరువుతున్నారని చెప్పారు. లోక్సభ ఎన్నికల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకునేందుకు నమోదు చేసుకున్నారని, వారిలో 80 శాతం మంది సొంత నియోజకవర్గాల్లో ఓటు వేసేందుకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు మూడు రోజులు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతానికి వచ్చే నెల 5, 6, 7 తేదీలని అనుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం అనుమతితో ఆ తేదీలను త్వరలో ఖరారు చేస్తామని చెప్పారు. ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసే ఫెసిలిటీ సెంటర్లో ఓటేయవచ్చని, అందరూ ఒకే రోజు వెళితే ఇతర పనులకు ఇబ్బంది వస్తుందని పేర్కొన్నారు. అందుకోసమే మూడు రోజుల వ్యవధి నిర్ణయించినట్లు తెలిపారు. వారు ఓటు వేసేందుకు ఎంచుకున్న రోజున ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశామని చెప్పారు. ఇంటి నుంచి ఓటు వేసేందుకు 24,974 మంది ఎంచుకున్నారని, వారిలో 11,238 మంది 85 సంవత్సరాలు దాటిన వారు కాగా, 11,904 మంది దివ్యాంగులు, 1,832 మంది వివిధ సర్వీసుల్లో ఉన్న ఉద్యోగులు ఉన్నారని వివరించారు.

# నిరూపించే దమ్ముందా?

● హామీలు అమలు చేసినట్లు రుజువు చేస్తే పోటీ నుంచి తప్పుకుంటాం ● బండి సంజయ్‌కు పొన్నం సవాల్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:పదేళ్ల బీజేపీ పాలనలో అమలు చేసిన హామీలను నిరూపిస్తే కరీంనగర్ పోటీ నుంచి తప్పుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ బండి సంజయ్కు సవాల్ విసిరారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీల్లో నాలుగు నెలల్లో చేయాలనుకున్నవి అమలు చేశామని తెలిపారు. పది సంవత్సరాల పాలనలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేసిందో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుంచి తప్పుకుంటానన్న బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. పదేళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏం అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు.సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్లో పలువురు బీఆర్ఎస్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొన్నం, బండి సంజయ్పై నిప్పులు చెరిగారు. నాలుగు నెలల తమ పాలనలో ఆరు గ్యారంటీలలో చేయాల్సినవి అమలు చేశామని స్పష్టం చేశారు.


కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేసిందా అని నిలదీశారు. ఎంత మంది ఖాతాల్లో రూ.15 లక్షలు వేసిందని, రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చిందా అని ప్రశ్నించారు. ఒకవేళ బీజేపీ ఇచ్చిన హామీలు అమలు చేసినట్లు బండి సంజయ్ నిరూపిస్తే కరీంనగర్లో తాము పోటీ నుంచి తప్పుకుంటామని పొన్నం సవాల్ విసిరారు. లేకపోతే ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడి మళ్లీ పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్న బండి సంజయ్ తప్పుకుంటారా అని అడిగారు. అవినీతి ఆరోపణల మీద పార్టీ అధ్యక్ష పదవి నుంచి తీసేసిన బండి సంజయ్ ఎంపీగా కొనసాగడానికి వీల్లేదనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలని అన్నారు.దేశంలో ఆస్తులన్నీ తీసుకెళ్లీ అంబానీ, అదానీ చేతుల్లో పెట్టారని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం ఎందుకు వ్యవహరిస్తుందని నిలదీశారు. ఐదు సంవత్సరాలు మంత్రిగా ఉండి కరీంనగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని బండి సంజయ్పై పొన్నం మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించేలా కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరారు.

# వ్యూహాత్మకంగా సెంటిమెంట్ అస్త్రం

● ప్రచార పర్వంలో రూటు మార్చిన మాజీ సీఎం ● పార్లమెంట్ ఎన్నికలు ప్రతిష్టాత్మకం ● అన్ని వర్గాలతో మమేకమవుతున్న గులాబీ పార్టీ అధినేత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం వ్యవస్థాపకుడు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రావు ఇప్పుడు లోక్ సభ ఎన్నికల ప్రచారంలో సెంటిమెంట్ ను పండించేందుకు నానా ప్రయత్నాలూ చేస్తున్నారు. గత ఏడాది డిసెంబర్ లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం తరువాత కారణాలేమైతేనేం చాలా రోజుల పాటు ఎక్కడా బహిరంగంగా మాట్లాడని ఆయన ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల ముంగిట ప్రజల ముందుకు వచ్చారు. బస్సు యాత్ర పేరుతో ఎన్నికల ప్రచార సభలలో పాల్గొంటున్నారు. బస్సు యాత్రకు ముందు ఓ టీవీ చానెల్లో మాట్లాడిన ఆయన మేడిగడ్డ కుంగుబాటు చాలా చిన్నదనీ, అటువంటివి సహజమనీ చెప్పుకోవడానికి ప్రయత్నించారు. ఫోన్ ట్యాపింగ్ ను కూడా ఆయన అటువంటిది జరిగితే అది అధికారుల తప్పు తనకేం సంబంధం అని తప్పించుకోవడానికి ప్రయత్నించారు. ఇలా అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ముఖ్యమంత్రిగా తాను రాష్ట్ర ప్రగతి, పురోగతే లక్ష్యంగా పని చేశానని చెప్పుకున్నారు. అయితే ఆయన మాటలను జనం పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ఆయన ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ పండించైనా సరే ప్రజల సానుభూతి పొందాలన్న ప్రయత్నం మొదలు పెట్టారు. తెలంగాణను పార్టీ పేరు నుంచే దూరం చేసుకున్న ఆయన ఇప్పుడు తెలంగాణ సాధకుడిని అని చెప్పుకుంటే జనం మెచ్చరను కున్నారో ఏమో.. కుమార్తె అరెస్టు అంశాన్ని ఎత్తుకున్నారు. తన బిడ్డను అక్రమంగా అరెస్టు చేశారంటూ సెంటిమెంట్ పండించేందుకు ప్రయత్నిస్తున్నారు. మద్యం కుంభకోణం కేసులో కవితను ఈడీ అరెస్టు చేసిన తరువాత చాలా రోజుల వరకూ కనీసం స్పందించలేదు. అదే కేసులో ఈడీ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను అరెస్టు చేసినప్పుడు ఖండించిన కేసీఆర్.. తన కుమార్తె అరెస్టుపై మాత్రం మాట్లాడలేదు. ఇప్పుడు ఇన్ని రోజుల తరువాత ఎన్నికల ప్రచారంలో కవితను అన్యాయంగా జైల్లో పెట్టారంటూ సానుభూతి పొందే యత్నం చేస్తున్నారు. బస్సు యాత్రలో భాగంగా భువనగిరిలో ఆయన మాట్లాడుతూ..కవిత అరెస్టు విషయాన్ని ప్రస్తావించారు.

తప్పుడు కేసులో కవితను బీజేపీ సర్కార్ జైల్లో పెట్టిందన్న కేసీఆర్ ఈ సంఘటన బీజేపీ కపటత్వానికి నిలువెత్తు నిదర్శనంగా అభివర్ణించారు. తన కుమార్తెకు నిజంగా మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉంటే అసెంబ్లీ ఎన్నికల ముందే ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. వాస్తవానికి కవిత అరెస్టైన సందర్భంలోనే తెలంగాణ సమాజం సీరియస్‌గా తీసుకోలేదు. ఆమె అరెస్టైన సమయంలో బీఆర్ఎస్ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరసనల పిలుపునకు ప్రజల నుంచి స్పందన కనిపించలేదు. అప్పట్లో కవిత అరెస్టు సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతుందన్న విశ్లేషణలు కూడా వెలువడ్డాయి. తెలంగాణ ఉద్యమ నేత, ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, తెలంగాణ పితగా నిన్నటి వరకూ ప్రజల మన్ననలు అందుకున్న కేసీఆర్ తనయను ఈడీ అరెస్టు చేస్తే తెలంగాణ ప్రజలు పెద్దగా స్పందించలేదు. రోడ్లపైకి వచ్చి నిరసనలకు దిగలేదు. చాలా ఉదాశీనంగా వ్యవహరించారు. ఇక కవిత పట్ల ప్రజల నుంచే కాదు, పార్టీ శ్రేణుల నుంచి కూడా ఏమంత సానుభూతి లభించలేదు. పైపెచ్చు అవినీతికి పాల్పడితే అనుభవించక తప్పదుకదా అన్న వ్యాఖ్యలూ వినవచ్చాయి. వాటన్నిటి కారణంగానే కేసీఆర్ కవిత అరెస్టుపై స్పందించేందుకు వెనుకాడారనీ పరిశీలకులు అంటున్నారు. ఇప్పుడు ఇక లోక్ సభ ఎన్నికల ముంగిట కవిత అరెస్టును తురుపు ముక్కగా వాడుకోవాలని చూస్తున్న కేసీఆర్ ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయన్నది చూడాల్సి ఉంది.



వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సమయంలో ప్రజా ఆశీర్వాద యాత్రల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటన లు నిర్వహించారు. ఎన్నికల్లో పార్టీ గెలుస్తుంది అనే నమ్మకాన్ని కలిగించారు.

ఈ క్రమంలో అధికారంలోకి వస్తుంది అనడం లో సందేహం లేదని అతి విశ్వాసానికి పోయారు. భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీలో పై పదునైన అస్త్రాలతో దాడి చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అయితే ఆపరేషన్ అయిన సందర్భంలో ఇటీవల ఆయన కోలుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా క్రియాశీలక ంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నారు. ఫలితంగానే బస్సు యాత్రలను ఎంచుకున్నారు. పోలింగ్ గడువు సమీపించేదాకా ఆయన రైతులను , ఇతర వర్గాల వారిని కూడా కలుసుకుంటారు. పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ వర్గాల ప్రజలతో కూడా మమేకమవుతున్నారు. పనిలో పని గా కవిత అరెస్టుపై సెంటిమెంటును వాడుకునే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు.

# గ్రహాంతర జీవులు ఇప్పటికీ పెద్ద మిస్టరీనే

● ఎంహెచ్ 370 మిస్సింగ్‌లో ఏలియెన్స్ ఉన్నారా? ● నాకు కనిపించగానే ఎక్స్‌లో పోస్ట్ చేస్తా... ● స్పేస్ఎక్స్ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ స్పందన

వాషింగ్టన్: గ్రహాంతర జీవుల విషయం ఇప్పటికీ ఓ పెద్ద మిస్టరీనే. గుర్తు తెలియని గుండ్రటి వస్తువులేవో ఆకాశంలో ఎగురుతున్నట్లుగా చెబుతూ కొన్ని వీడియోలు అప్పుడప్పుడు దర్శనమిస్తుంటాయి. అలా వచ్చిన ప్రతిసారీ దీనిపై చర్చ జరుగుతుంటుంది. 2014లో హఠాత్తుగా కనిపించకుండా పోయిన ఎంహెచ్370 విమానానికి సంబంధించిన వీడియో ఒకటి తాజాగా సోషల్ మీడియాలో వైరలైంది. దాంట్లో ఒక గుండ్రటి వస్తువు విమానం చుట్టూ చక్కర్లు కొడుతున్నట్లు కనిపించింది. అయితే, అది నిజమైన వీడియో కాదని.. ఎడిట్ చేశారని సైబర్ నిపుణులు చెబుతున్నారు. ఈ వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ ఓ యూజర్ స్పేస్ఎక్స్ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ అభిప్రాయాన్ని కోరారు. దీనిపై మస్క్ స్పందిస్తూ.. నేను ఇప్పటి వరకు ఏలియెన్స్కు సంబంధించిన ఆధారాలను చూడలేదు. ఒకవేళ నా దృష్టికి వస్తే వెంటనే ఆ వివరాలను ఎక్స్లో పోస్ట్ చేస్తాను. స్పేస్ఎక్స్కు చెందిన దాదావు 6,000 ఉపగ్రహాలు కక్ష్యలో ఉన్నాయి. వీటిలో ఏ ఒక్కటీ ఇప్పటి వరకు ఏలియెన్స్ను ఎదుర్కొన్న సందర్భాలు లేవు అన్నారు. 2014లో ఎంహెచ్370 కౌలాలంపూర్ నుంచి బీజింగ్కు బయలుదేరింది. 227 మంది ప్రయాణికులతో పాటు 12 మంది సిబ్బంది ఉన్నారు. టేకాఫ్ అయిన 38 నిమిషాల తర్వాత ఆ విమానం కనిపించకుండా పోయింది. తర్వాత ఓ గంట పాటు మిలిటరీ రాడార్లలో దాని ఆనవాళ్లు కనిపించాయి. నిర్దేశిత మార్గంలో కాకుండా మాలే ద్వీపం, అండమాన్ సముద్రాన్ని దాటేసి వెళ్లినట్లు గుర్తించారు. ఆ తర్వాత దాని జాడ ఇప్పటి వరకు కనిపించలేదు. ఆధునిక విమానయాన చరిత్రలో ఇదో పెద్ద మిస్టరీగా మిగిలిపోయింది. దీనిపై అనేక వాదనలు తెరపైకి వచ్చాయి. అందులో ఒకటి ఏలియెన్స్ థియరీ.

## హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని కుట్ర

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీజేపీ హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోనందుకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్‌లోని పలు బస్తీల్లో స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలు ఎక్కడ నెరవేర్చారని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి అప్పటి టీఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేదీప్య రావు, రాజ్ కువార్ పటేల్, ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి, నాయకులు పాల్గొన్నారు.

## వినయ్ వీర్ మృతి పట్ల రాష్ట్ర సమాచార కమిషనర్ సంతాపం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రముఖ హిందీ దినపత్రిక సంపాదకులు వినయ్ వీర్ ఆదివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల రాష్ట్ర సమాచారం పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పత్రిక రంగానికి దశాబ్దాలుగా వినయ్ వీర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు.

### భద్రాద్రి రామన్న.. యాదాద్రి నర్సన్న.. జూబ్లీహిల్స్ పెద్దమ్మ..

# ఇన్ని ఒట్లేమి రేవంత్ సారూ?

- తెలంగాణలో 6 గ్యారెంటీలతో అధికారంలోకి
- ప్రతిపక్ష పార్టీల విమర్శలకు ఓట్లతో జవాబు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: భద్రాద్రి రామన్న.. యాదాద్రి నర్సన్న.. జూబ్లీహిల్స్ పెద్దమ్మ.. ఇన్ని ఒట్లేమిటి రేవంత్ సారూ? భద్రాద్రి రాముడు.. యాదాద్రి నర్సింహ స్వామి.. జూబ్లీహిల్స్ పెద్దమ్మ.. తెలంగాణలోని ప్రముఖ ఆలయాలు ఇవి.. వీటిలో కొలువైన దేవుళ్లు, దేవతలు అత్యంత శక్తిమంతమైనవారని భక్తుల నమ్మకం. ఏటా మొక్కుల చెల్లింపులు.. కొత్త వాహనాలు కొంటే పూజలు ఈ ఆలయాల్లో సహజం. అయితే, ఇప్పుడు ఈ దేవుళ్ల మీద ఒట్టు పెట్టేస్తున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఎందుకో తెలుసా? 6 గ్యారంటీలతో ఆకట్టుకుని.. నవంబరులో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారెంటీలతో ప్రజలను ఆకట్టుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అనంతరం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. ఆరు గ్యారెంటీల్లో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారు. వీటిపై ప్రతిపక్షాల విమర్శలు ఎలా ఉన్నా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం అనే హామీ మాత్రం అద్భుతంగా పనిచేస్తోంది.

ఇక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన మరో ప్రధాన హామీ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రుణ మాఫీ రూ.లక్ష మాత్రమేనని, అదికూడా విడతల వారీగా చేయడంతో వడ్డీలకు సరిపోయిందనేది కాంగ్రెస్ పార్టీ విమర్శ. అలా కాకుండా తాము ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఘంటాపథంగా చెబుతోంది. అయితే, ఎన్నికల కోడ్ రావడంతో ప్రస్తుతం ఇందుకు అవకాశం లేకపోయింది. ఆగస్టు 15 నాటికి.. అయితే, లోక్ సభ ఎన్నికల కోడ్ జూన్ 4న ఫలితాల వెల్లడితో ముగియనుంది. ఈ నేపథ్యంలో రైతు రుణమాఫీని ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు. కాగా, దీనికోసం ఆయన దేవళ్లపై ఒట్టు పెడుతున్నారు. ఇటీవల మహబూబాబాద్ అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించాలంటూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన సీఎం రేవంత్ భద్రాచలం రాముడి సాక్షిగా ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని ప్రకటించారు.

అనంతరం భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన సభలో యాదాద్రి నర్సింహస్వామిపై ఆన అంటూ ఆగస్టు 15లోగా రుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాజాగా హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన ఇంట్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి సాక్షిగా చెబుతున్నానని, పంద్రాగస్టులోగా రుణ మాఫీ చేసి తీరుతామని వెల్లడించారు. ఒకటే హామీపై పలు సందర్భాల్లో వివిధ దేవుళ్లపై రేవంత్ ఒట్టు వేయడం గమనార్హం. మరి ఆగస్టు 15నాటికి ఈ ఒట్టును ఆయన ఏమేరకు నెరవేరుస్తారో చూద్దాం.

### బీజేపీ ఇచ్చిన హామీలను

# ఎన్ని అమలు చేశారో చెప్పాలి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కేంద్రంలో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఇచ్చిన హామీలను పది సంవత్సరాలలో ఎన్నింటిని అమలు చేశారో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కోహెడలోని వెంకటేశ్వర గార్డెన్‌లో ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఆరుగురు బీఆర్ఎస్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. నాలుగు నెలల తమ పాలనలో ఆరు గ్యారంటీలలో చేయాల్సినవి అమలు చేశామని స్పష్టం చేశారు. 6 గ్యారంటీలు అమలు చేస్తే పోటీ నుంచి తప్పుకుంటానంటున్న బండి సంజయ్ పది సంవత్సరాల బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేసిందో చెప్పాలని సవాల్ చేస్తున్నానన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేసినట్లు బండి సంజయ్ నిరూపిస్తే కరీంనగర్‌లో మేము పోటీ నుంచి తప్పుకుంటామన్నారు. అవినీతి ఆరోపణల మీద పార్టీ అధ్యక్ష పదవి నుంచి తీసేసిన వ్యక్తి ఎంపీగా కొనసాగడానికి వీల్లేదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. తల్లిని నిందించి మాట్లాడిన క్రమంలో వెదవ అంటే ఆ మాటను వెయ్యేళ్లు ధనికుడిగా వర్ధిల్లు అని వక్రీకరిస్తున్నారన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# అబద్ధాల ప్రొఫెసర్ కేసీఆర్

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః అబద్ధాల ప్రొపెసర్ కెసిఆర్.. కల్వకుంట్ల పేరు తీసేసి అబద్ధాల కెసిఆర్ అని పెట్టాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ బాధ కరెంట్ గురుంచి కాదు ..పొలిటికల్ పవర్ లేదన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో కెసిఆర్ భోజనం చేసేటవుడు మూడు సార్లు కరెంట్ పోయింది అంటే ఎవరు నమ్మరు. రాష్ట్రం ఎప్పుడు విడిపోతే అప్పుడు సీఎం కావాలి అనుకునేవాడు కెసిఆర్. తెలంగాణ విభజన తరువాత ప్రజలు ఎట్లా జీవిస్తున్నారని ప్రజలని ఎప్పుడైనా కెసిఆర్ అడిగారా అని ప్రశ్నించారు. నిజాన్ని అబద్ధాలుగా ఎట్లా మరల్చి ప్రజల కి ఎట్లా చెప్పాలో కెసిఆర్ కి తెలుసు . కెసిఆర్ సీఎం గా ఉన్నవుడు ప్రజలు గుర్తులేరు.. ప్రతిపక్షంలోకి వచ్చాక ప్రజలు గుర్తొచ్చారా అని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబానికి ప్రజలు పొలిటికల్ పవర్ కట్ చేసారు. గత్యంతరం లేక కెసిఆర్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నారు.పది సంవత్సరాల పాలనలో కెసిఆర్ ఎప్పుడైనా సెక్రటేరియట్ లో ప్రజలకి అందుబాటులో ఉన్నారా.? పది సంవత్సరాలు కెసిఆర్ సీఎం గా ఉన్నవుడు ట్విట్టర్ లేదు .. ప్రతిపక్షంలోకి వచ్చాక ట్విట్టర్ వచ్చిందా కెసిఆర్ అని ప్రశ్నించారు. తెలంగాణ లో కాంగ్రెస్ 14 పార్లమెంట్ సీట్లు వస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని జగ్గారెడ్డి తెలిపారు.

# బీజేపీ, ఎంఐఎంలది స్వార్థం

- అధికారమే తప్ప ప్రజాసమస్యలను పట్టించుకోరు
- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
- హైదరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సమీర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్ (ఎంఐఎం), భారతీయ జనతా పార్టీ (బిజెపి) రెండూ గెలవాలని చూస్తున్నాయని హైదరాబాద్ డిసిసి అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ వలీవుల్లా సమీర్ ఆరోపించారు. ప్రజల అవసరాలను పట్టించుకోకుండా స్వార్థ ప్రయోజనాల కోసం వారు గెలవాలని అనుకుంటున్నారని అన్నారు. ఆదివారం దూద్ బౌలి పరిసర ప్రాంతాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడిన సమీర్ వలీవుల్లా, ఏ నాయకులు తమ సమస్యలను వినడానికి లేదా పరిష్కారాలను అందించడానికి తమను సంప్రదించలేదని నివాసితులు ఫిర్యాదు చేయడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ నియోజకవర్గానికి ఎంఐఎం, బీజేపీకి చెందిన ఒక ఎంపీ, ఏడుగురు ఎమ్మెల్యేలు, 43 మంది కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, అయినా ఒక్కరు కూడా తెలంగాణలోని ఈ ప్రాంత ప్రజల అవసరాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేయలేదన్నారు. చార్మినార్, మక్కా మసీదు, సాలార్‌జంగ్ మ్యూజియం, చౌమహల్లా ప్యాలెస్, కుతుబ్ షాహీ టూంబ్స్ వంటి ప్రధాన పర్యాటక ఆకర్షణలకు హైదరాబాద్ నిలయం. అయినప్పటికీ, నాయకుల అసమర్థత మరియు దృష్టి లోపం కారణంగా ఈ ప్రాంతం ఉద్యోగాలు లేదా వ్యాపార అవకాశాలను సృష్టించకుండా నిరోధించింది. పర్యాటకానికి సంబంధించినది అని సమీర్ చెప్పారు. పాతబస్తీలోని లాడ్ బజార్ మరియు పాతేర్‌గట్టి వంటి చారిత్రక మార్కెట్‌లలో అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాలు పేలవంగా ఉన్నాయని, దీనికి దూరదృష్టి గల నాయకత్వం లేకపోవడమే కారణమని విమర్శించారు.

టర్కీలోని ఇస్తాంబుల్‌ను తలపించేలా హైదరాబాద్‌లోని పాతబస్తీని అభివృద్ధి చేస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే చిత్తశుద్ధి లేకపోవడం, ఎంఐఎం, బీజేపీల మతతత్వ రాజకీయాల కారణంగా ఆ హామీ నెరవేరలేదని ఆయన పేర్కొన్నారు. 1962లో హైదరాబాద్‌లోని ఓల్డ్‌సిటీలో ఎంఐఎం తొలిసారిగా గెలిచి 1969లో అసెంబ్లీలో అడుగుపెట్టిందని, ఆ తర్వాత 1984లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందిందని, అప్పటి నుంచి హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే చర్చను తాము నిరుత్సాహపరిచామని సమీర్ సూచించారు. అదేవిధంగా, యొక్క ప్రధాన ప్రత్యర్థిగా ఉద్భవించింది మరియు రెండు పార్టీలు 1984 నుండి ఓటర్లను హిందూ-ముస్లిం వాక్చాతుర్యాన్ని కొనసాగించాయి. భారతదేశంలో ప్రధాన పార్టీలు మానిఫెస్టోలు లేదా ఎజెండాలను ఓటర్లకు అందించని కొన్ని ప్రాంతాలలో హైదరాబాద్ ఒకటి. భయం-ఆధారిత విజ్ఞప్తులపై. ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఓడిపోతే బీజేపీ గెలుస్తుందని సూచించడం ద్వారానే ఓట్లు అడుక్కుంటున్నారని, మరోవైపు బీజేపీ మాత్రం ఒవైసీ ఓడిపోవాలని కోరుకుంటోందని ఆయన ఉద్ఘాటించారు. ఏ పార్టీ కూడా ప్రజల కోసం ఎటువంటి ప్రణాళికలను సమర్పించలేదు లేదా ఎన్నికైనట్లయితే వారి ప్రతిపాదిత విధానాలను వివరించలేదు. 2018 నుంచి హైదరాబాద్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని, పలు పరిష్కారాలతో ముసాయిదాను సిద్ధం చేశామని వలీవుల్లా సమీర్ ఈ ధోరణిని మార్చాలని ప్రతిజ్ఞ చేశారు. అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మరియు సెట్విన్‌ను బలోపేతం చేయడం వంటి కొన్ని సూచనలు ఆయన అందించబడ్డాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే పాతబస్తీలో మెట్రో రైలు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది మరియు మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రారంభించింది, ఇతర అభివృద్ధి పనులు పైప్‌లైన్‌లో ఉన్నాయి. హైదరాబాద్ సీటును కాంగ్రెస్ గెలిపిస్తే ఆ ప్రాంతమంతా గణనీయమైన అభివృద్ధిని సాధిస్తుందని సమీర్ హామీ ఇచ్చారు. తన ప్రచారానికి సంబంధించి, ఇంటింటికీ ప్రచారం ద్వారా వీలైనంత ఎక్కువ మందిని కలవడంపై సమీర్ తన దృష్టిని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని, విజిబిలిటీ, ఎంగేజ్‌మెంట్‌ను పెంచేందుకు బైక్ ర్యాలీలను ప్లాన్ చేస్తున్నామని చెప్పారు.

# మోడీకి భయం పట్టుకుంది: వీహెచ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః మోడీ ఇండియా కూటమి వస్తే సంవత్సరానికి ఒకరు ప్రధాని అవుతారని చెవుతున్నారు . ఇండియా కూటమికి త్రిబుల్ ఫిగర్ రాదు అంటున్న మోడీ .. మరి సంవత్సరానికి ఒక ప్రధాని అవుతారని ఎట్లా అంటున్నారని మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీ.హన్మంతారావు ప్రశ్నించారు. ఆదివారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మోడీ లో భయం పట్టుకుంది. కాంగ్రెస్ కులగణన చేస్తామని చెప్పడంతో బీజేపీ దిగజారి మాట్లాడుతుంది. పది సంవత్సరాలు మోడీ అయోధ్య కట్టడం తప్ప ..అభివృధి ఎం చేయలేదు. రిజర్వేషన్ లు , రాజ్యాంగాని తీసేస్తాము అని బీజేపీ అంటుంది. కాంగ్రెస్ కి ఓటేస్తే బడుగు బలహీన వర్గాలకి న్యాయం జరుగుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఎస్సీ , ఎస్టీ , బీసీ లకి న్యాయం జరుగుతుంది . మోడీ ఆలోచన అంత కార్పొరేట్ స్థాయే. మోడీ వస్తే ముస్లింలకు రిజర్వేషన్ తీసేస్తాడని వీహెచ్ తెలిపారు.

# రాష్ట్రంలో భగభగలు

- 8 జిల్లాల్లో 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- అత్యవసరమైతే తప్ప బయటకు రాకండి
- వాతావరణ శాఖ సూచన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో 8 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. దీంతో వాతావరణ శాఖ రెడ్, ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఉదయం 11 నుంచి 4 వరకు ఇంటి నుంచి బయటకు రావొద్దని హెచ్చరించింది.భానుడి భగభగలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఇంటి నుంచి అడుగు బయటకు వేయాలంటేనే జనాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మరో భయంకరమైన విషయం ఏంటంటే దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలోనే నమోదు అవుతున్నాయి. దీంతో వాతావరణ శాఖ రెడ్, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే ఐదు రోజులు సూర్యుడి ప్రతాపం మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పుకొచ్చింది. ఈ మేరకు కొత్తగూడెంలో 44 డిగ్రీలు దేశంలోనే అత్యధికమని ప్రకటించిన వాతావరణ శాఖ, ఆ తర్వాత ఏకంగా 8 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు దాటడం గమనార్హం. పదేళ్లలో ఏప్రిల్ నెల చివరి వారంలో ఒకేసారి ఇలా ఇన్ని కేంద్రాల్లో ఎండలు చూడటం తొలిసారి.

సూర్యుడి ప్రతాపానికి సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామీణ మండలం అచ్చన్నపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీగా పని చేస్తున్న బిహార్కు చెందిన వ్యక్తి వడదెబ్బ తగిలి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. కరీంనగర్, నల్గొండ, పెద్దపల్లి, యాదాద్రి, జగిత్యాల, వనపర్తి, వరంగల్ జిల్లాల్లో 45 డిగ్రీల ఎండ దాటడంతో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ను జారీ చేసింది. మరో 25 జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను ప్రకటించింది. రాష్ట్రంలో పొడి వాతావరణం ఉండడంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో రానున్న ఐదురోజుల పాటు పలు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. అందులో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 వరకు బయటకు రావద్దని సూచించింది. ఇప్పటికే పలు జిల్లాల్లో పగటి పూట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3-5 డిగ్రీలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ వచ్చే ఐదు రోజులు మరో 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని తేల్చింది. మరోవైపు దక్షిణ మధ్యప్రదేశ్ పరిసరాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బలహీన పడడంతో ఆదివారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

**గతేడాదితో పోలిస్తే అత్యధికం :** గతేడాది ఇదే సమయంలో నమోదైన ఉష్ణోగ్రతలతో పోల్చితే 5 నుంచి 7 డిగ్రీలు మించి ఉంటున్నాయి. అందుకే అంత ప్రమాదకరంగా ఎండలు ఉంటున్నాయి. శుక్రవారం ఏ జిల్లాలో చూసినా గతేడాదితో పోల్చితే 6 నుంచి 7 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు ఉన్నట్లు వాతావరణ శాఖ నివేదికలు తెలువుతున్నాయి. ముఖ్యంగా సాధారణ గరిష్ఠ ఉష్ణోగ్రతలకు రెండు డిగ్రీలు పెరిగితేనే ప్రజలు అల్లాడిపోతారు. ఉదాహరణకు గతేడాది హైదరాబాద్లోని చందానగర్లో 35.3 డిగ్రీలు నమోదు అవ్వగా, ఇప్పుడు 43.5 డిగ్రీలు నమోదైంది. అందుకే 8 జిల్లాలకు రెడ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ ప్రాంతాల్లో రెండు నుంచి ఐదు రోజులు తీవ్ర వడగాలులు వీస్తాయి. బయటకు వస్తే వడదెబ్బ తగిలే అవకాశం ఉంది.

**ఏ రోజుల్లో ఏఏ జిల్లాల వారు అప్రమత్తంగా ఉండాలి :** మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, ములుగు, కరీంనగర్, భూపాలపల్లి, కొత్తగూడెం, సూర్యాపేట, మెదక్, ఖమ్మం, నల్గొండ, కామారెడ్డి జిల్లాల్లో శనివారం తీవ్రమైన వడగాలులు వీస్తాయి. నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి, గద్వాల జిల్లాల్లో వడగాలు వీస్తాయి. నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, జగిత్యాల, ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. మిగతా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలతో పాటు అక్కడక్కడ ఈదురుగాలులు ఆది, సోమవారాల్లో వీచే అవకాశం ఉంది. ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్నగర్, సూర్యాపేట, నల్గొండ, వనపర్తి, నాగర్కర్నూల్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో మంగళవారం తీవ్రమైన వడగాలులు ఉండనున్నాయి.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు ప్రచారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఆసియాలో అతిపెద్ద కాలనీ గ పేరు అందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ డివిజన్ 114 లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో టిపిసిసి సెక్రెటరీ, ఇంచార్జ్ గాలి బాలాజీ పర్యవేక్షణలో రమ్య గ్రౌండ్ వద్ద నుంచి ఎల్ఐజి మరియు ఎమ్ఐజి ఫ్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఉత్సాహంతో గడపగడపకు తిరిగి మహిళలకు బొట్టు పెట్టి మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు జరిగాయి. యువ నాయకులు రాజేష్, సుబ్బు వారి మిత్ర బృందం సుమారు 50 మంది యువకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో గంధం బాలకృష్ణ తన మిత్ర బృందంతో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా కాంగ్రెస్ కుటుంబ సభ్యులే అని బండి రమేష్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అద్యక్షు లు తూము వేణు, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, బాబ్జి, వనజ, సంధ్య, గంధం మల్లీ, పిఆర్ నాయుడు, సరోజ దుర్గా, వీణ, సోని, 114 డివిజన్ కాంగ్రెస్ కమిటీ పాల్గొనడం జరిగింది.

### ఏడాదిలోపే రాష్ట్ర రాజకీయాలను

# కేసీఆర్ మళ్లీ శాసిస్తారు

- లోక్‌సభ ఎన్నికల్లో 10, 12 సీట్లు గెలుచుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు
- హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం కాకుండా అడ్డుకుంటాం :కేటీఆర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 10, 12 ఎంపీ సీట్లను బీఆర్ఎస్ గెలుచుకుంటే.. ఏడాదిలోపే కేసీఆర్ మళ్లీ రాష్ట్ర రాజకీయాలను శాసించే రోజు వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకారామారావు వ్యాఖ్యానించారు. 70 ఏళ్ల వయసులో తుంటి విరిగినా, బిడ్డ జైల్లో ఉన్నా, నమ్మినవాళ్లు మోసం చేసి వేరే పార్టీల్లోకి వెళ్తున్నా కూడా.. కేసీఆర్ బస్సుయాత్ర పేరిట జనంలో తిరుగుతున్నారని చెప్పారు. తల్లి లాంటి పార్టీకి కష్టం వచ్చినప్పుడు పంచాయతీలేమైనా ఉంటే పక్కన పెట్టి అండగా నిలవాలని కోరారు.


అలా అడ్డుకునే శక్తి బీఆర్ఎస్ కే హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగానీ కేంద్ర పాలిత ప్రాంతం గానీ కాకుండా అడ్డుకునే శక్తి బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డుకొనే శక్తి కూడా బీఆర్ఎస్ కే ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపైనా విమర్శలు గుప్పించారు. మోదీ, రేవంత్ మోసం చేశారు. 2014లో బడా భాయి మోదీ మోసం చేసి ఓట్లు దండుకున్నారని.. జన్ ధన్ ఖాతాలు తెరిస్తే ఒక్కొక్కరికి రూ.15 లక్షలు ఖాతాలో వేస్తామని ఓట్లు వేయించుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు ఆరు గ్యారంటీల పేరిట చోటా భాయి రేవంత్ మోసం చేశారని మండిపడ్డారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం సెస్ వసూలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ.. మళ్లీ టోల్ చార్జీలు ఎందుకు వసూలు చేస్తున్నారని కేటీఆర్ నిలదీశారు.

**కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్:**

కరీంనగర్ లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్యే పోటీ ఉంటుందని.. ఎందుకంటే కాంగ్రెస్, బీజేపీల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ తరఫున ముక్కు, ముఖం తెలియని డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని విమర్శించారు.

# ప్రజాస్వామ్య దేశంలో అగ్రకులాల పెత్తనం ఎన్నాళ్లు?

- దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 90శాతం
- అగ్రకులాలు 10శాతమే
- బడుగులకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వరా
- బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని జోరుగా ప్రచారం
- ఇప్పటికే మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తివేస్తామని ప్రకటించిన బీజేపీ
- బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లపై ప్రకటన చేయాలి
- ప్రధాని మోడీ, అమిత్ షాలు తెలంగాణలో ఎన్నికల సభల్లో ప్రకటించాలి
- బీసీ వ్యతిరేక వైఖరి గల పార్టీల భరతం పడతాం
- 13 బీసీ సంఘాల సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రజాస్వామ్య దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా 90శాతం ఉన్నప్పటికినీ.. పట్టుమని 10% లేని అగ్రకులాల పెత్తనం ఎన్నాళ్లని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు.ఇప్పటికే మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తివేస్తామని ప్రకటించిన బీజేపీ.. బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లపై విధాన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రి అమిత్ షాలు పర్యటించే సందర్భంగా రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఆదివారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో 13 బీసీ సంఘాల సమావేశం సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిజేపీ పార్టీ రాజ్యాంగాన్ని మార్చి ఎస్సీ/ఎస్టీ/ఓబిసి రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, సీపీఐ తదితర పార్టీలు రోజు ఆరోపిస్తున్నాయి. కానీ బిజెపి దీనికి సరైన సమాధానంః విదాన ప్రకటన చేయడం లేదు, ఇప్పటికైనా బిజెపి పార్టీ రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధకారంలో యుంది కానీ బిసిల అభివృద్ధి ఒక చిన్న పథకం పట్టడం లేదు. పైగా అగ్రకులాలకు 10 రిజర్వేషన్లు పెట్టారు. ఇది రిజర్వేషన్ల సిద్ధాంతానికి విరుద్ధంగా ఉన్నవి. బీసీల జనగణనలో కులగణన చేయాలని, జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఎండాలని, అలాగే పంచాయతి రిజర్వేషన్లకు పదే పదే కోర్టులు అడ్డు తగులుతున్నాయని, దీనికి రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికి మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ స్థానిక సంస్థల రిజర్వేషన్లపై న్యాయపరమైన వివిదాలు నడుస్తున్నాయి. వీటికి శాశ్వత పరిష్కారంగా రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తున్న కేంద్రం పట్టించుకోవడం లేదు.అలాగే చట్టసభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖ పట్టాలని, బీసీల విద్యా, స్వయం ఉపాధి పథకాలకు 2 లక్షల కోట్లు బడ్జెట్లు కేటాయించాలని ఎస్సీ/ఎస్టీ/బీసీలకు ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లు పెట్టాలని హైకోర్టు, సుప్రీంకోర్టులలో ఎస్సీ/ఎస్టీ/బీసీ రిజర్వేషన్లు పెట్టాలని పోరాటాలు చేస్తున్న పట్టించుకోవడం లేదు. జనగణనలో కులగణన చేయాలని, కేంద్రంలో బీసీలకు విద్యాపరమైన స్కిములు పెట్టాలని, బీసీల అభివృద్ధికి రాజ్యాంగపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్న పట్టించుకోవడం లేదు. ప్రధాన మంత్రి ప్రకటించాలి. ఇప్పుడు పెద్దయెత్తున దేశంలో అనుమానాలు వచ్చాయి. దేశంలో రిజర్వేషన్లపై ఇంత పెద్ద యెత్తున చర్చ జరుగుతుంది. కానీ పార్టీ అగ్ర నాయకత్వం మౌనంగా యుండడం మంచిది కాదు. పెద్ద యెత్తున్న చర్చ జరుగుతున్న ఈ రిజర్వేషన్ల అంశంపై ఇప్పటికైనా రేవు ఎల్లుండి ప్రదాన మంత్రి మోడీ అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. రాష్ట్ర బీజేపీ నాయకులు వారితో చర్చించి విధాన ప్రకరణ చేయాలని కోరారు. ప్రధానమంత్రి ఒక్క బీసీ కులానికి చెందిన వారై యుండి కూడా బీసీల అభివృద్ధికి ఒక చిన్న డిమాండ్ కూడా పరిష్కారం చేయక పోవడం దేశంలోని 70 కోట్ల మంది బిసిలు జీర్ణించుకోలేక పోయారని విమర్శించారు. 76 సంవత్సరాల తర్వాత దేశంలో 70 కోట్ల మంది బిసి ప్రజల వాటా బీసీలకు ఇవ్వరా? ఇది ప్రజాస్వామ్య దేశం- బీసీలు బిచ్చగాళ్లు కాదు వాటాదారులు వాటా ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదని కృష్ణయ్య హెచ్చరించారు.

## కావ్య గెలుపు కోసం రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నారు

### కడియం శ్రీహరిపై మంద కృష్ణ మాదిగ ఆరోపణలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అక్రమంగా వందల కోట్ల రూపాయలు సంపాదించిన కడియం శ్రీహరి, ఆ డబ్బుతో తన కూతురు కడియం కావ్యను వరంగల్ లోక్ సభ స్థానం నుంచి గెలిపించేందుకు ఉపయోగిస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. ఒక్కో ఓటుకు రూ.5వేల నుంచి రూ.10వేలు ఇవ్వబోతున్నారన్నారు. కూతురు కోసం రూ.100 కోట్లు ఖర్చు పెట్టనున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో అవినీతిపరుడైన కడియంను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కడియం శ్రీహరికి భారీగా డబ్బులు అందాయని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల్లో తన కూతురు కడియం కావ్యకు బీఆర్ఎస్ నుంచి టిక్కెట్ తెచ్చుకున్నారు. కానీ ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్ పార్టీని వీడారు. తనకు స్థానిక నాయకుల నుంచి సహకారం లేదంటూ కావ్య టిక్కెట్ను తిరస్కరించి.. పార్టీని వీడారు. ఆ తర్వాత కాంగ్రెస్లో చేరి ఆ పార్టీ టిక్కెట్ పొందారు. బీఆర్ఎస్ వరంగల్ నుంచి సుధీర్ మాదిగను అభ్యర్థిగా ప్రకటించింది.

# మీరు ఒకటి అంటే మేం వంద అంటాం

- కోమటిరెడ్డికి పాడి కౌశిక్ రెడ్డి కౌంటర్
- వారి మాటలు నమ్మలేదన్న పాడి కౌశిక్ రెడ్డి
- మేం కేసీఆర్ సైనికుల్లా పని చేస్తామని వ్యాఖ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కోమటిరెడ్డి వెంకటరెడ్డి వద్ద 22 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారని తనకు ఫోన్ వచ్చిందని, వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమని తనకు చెప్పారని, కానీ నేను మాత్రం ఆయన మాటలు నమ్మలేదని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తాము కేసీఆర్ సైనికులుగా పని చేస్తామన్నారు. కోమటిరెడ్డిని మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలని ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... హవాలా దందా కోమటిరెడ్డికే సాధ్యమని విమర్శించారు. తమ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావును చూసి కోమటిరెడ్డి చాలా నేర్చుకోవాలన్నారు. హరీశ్ రావు కాంగ్రెస్ పార్టీని నిలదీశారని... అందులో తప్పులేదన్నారు. మీరు ఒక్క మాట అంటే మేం వంద మాటలు అనడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలని హెచ్చరించారు. కేసీఆర్ కోసం తాము ముమ్మాటికి పనోళ్లమే అవుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట మీద ఉంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## సిరాజ్ స్టన్నింగ్ యార్కర్.. ఎగిరిపడిన వికెట్

సొంత మైదానంలో అహ్మదాబాద్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరుగుతున్న మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరు సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 200 పరుగులు చేసింది. శుభారంభం దక్కకపోయినా అదిరేలా ఇన్నింగ్స్ను ఫినిష్ చేసింది.
అయితే షారుక్ ఖాన్ను సిరాజ్ ఔట్ చేసిన తీరు ఇన్నింగ్స్లోనే హైలైట్గా నిలిచింది. రానున్న టీ20 వరల్డ్ కప్లో తన స్థానంపై ప్రశ్నలు వస్తున్న నేపథ్యంలో గుజరాత్ మ్యాచ్లో సిరాజ్ గొప్పగా బౌలింగ్ చేశాడు. పేస్ భారాన్ని మోస్తూ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. ప్రమాదకరంగా మారుతున్న షారుక్ను కళ్లుచెదిరే యార్కర్తో క్లీన్బౌల్డ్ చేశాడు.సాయి సుదర్శన్తో కలిసి షారుక్ ఖాన్ చెలరేగడంతో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. 14 ఓవర్లకు 131/2 స్కోరు సాధించింది. ఈ దశలో ఆర్సీబీ కెప్టెన్ డుప్లెసిస్ సిరాజ్కు బంతిని అందించాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ 15 ఓవర్ తొలి బంతికి షారుక్ను సిరాజ్ పెవిలియన్కు చేర్చాడు. ఆడటానికి సాధ్యం కానీ రీతిలో బంతిని సంధిస్తూ వికెట్లను పడగొట్టాడు. దీంతో షారుక్-సుదర్శన్ 86 పరుగుల (45 బంతుల్లో) భాగస్వామ్యానికి తెరపడింది.అయితే షారుక్ ఔటైన తర్వాత బాదే బాధ్యతను సాయి సుదర్శన్ తీసుకున్నాడు. 34 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్కు అందుకున్న అతను అనంతరం దూకుడు పెంచాడు. మిల్లర్తో కలిసి స్కోరు బోర్డు పరుగులు పెట్టించాడు. రీను లక్ష్యంగా చేసుకొని సుదర్శన్ హ్యాట్రిక్ బౌండరీలు బాది పరుగులు పిండుకున్నాడు. చివరి మూడు ఓవర్లలో గుజరాత్ 47 పరుగులు సాధించింది. సూర్యుడు ప్రతాపానికి ఆర్సీబీ ప్లేయర్లు తీవ్రంగా అలసిపోయారు.

## సెంచరీతో వార్ వన్ సైడ్ చేసిన విల్ జాక్స్... కోహ్లి ఫైర్...

# ఆర్సీబీ ఘన విజయం

- నమ్మశక్యం కాని ఆటతీరు ప్రదర్శించిన విల్ జాక్స్
- 201 పరుగుల లక్ష్యాన్ని 16 ఓవర్లలోనే ఛేదించిన బెంగళూరు
- 41 బంతుల్లో 100 పరుగులు చేసిన జాక్స్
- 5 ఫోర్లు, 10 సిక్స్ లతో వీరవిహారం
- 44 బంతుల్లో 70 పరుగులు చేసిన కోహ్లి



ఐపీఎల్ తాజా సీజన్ లో పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న జట్టు... రాయల్ చాలెంజర్స్ బెంగళూరు. గత మ్యాచ్ లో ఆ జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ ను ఓడిస్తే... ఏదో అలా కుదిరిందిలే అనుకున్నారు. కానీ ఇవాళ గుజరాత్ టైటాన్స్ ను వారి సొంతగడ్డపైనే మట్టికరిపించిన విధానం చూస్తే ఔరా ఆర్సీబీ అనుకోకుండా ఉండలేరు.
దీనికంతటికీ కారణం విల్ జాక్స్, విరాట్ కోహ్లి. వీరిద్దరూ గుజరాత్ బౌలింగ్ ను ఊచకోత కోసిన తీరు చూసి తీరాల్సిందే. ముఖ్యంగా విల్ జాక్స్... సిక్సర్ల వర్షం కురిపించాడు. ఆఖరి ఓవర్లో రషీద్ ఖాన్ బౌలింగ్ లో ఏకంగా నాలుగు సిక్సులు బాది సెంచరీ పూర్తి చేసుకోవడం ఈ మ్యాచ్ కే హైలైట్ గా నిలిచింది.
మ్యాచ్ విషయానికొస్తే... అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ఆర్సీబీ 9 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ ను చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన బెంగళూరు... గుజరాత్ కు బ్యాటింగ్ కు అప్పగించింది. గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 200 పరుగులు చేసింది. ఇక లక్ష్యఛేదనలో ఆర్సీబీ ఆటగాళ్ల ఆటతీరు వర్ణించడానికి మాటలు సరిపోవు. 201 పరుగుల ఛేదనలో బెంగళూరు జట్టు కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయింది. కేవలం 16 ఓవర్లలోనే మ్యాచ్ ను ముగించింది.
కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ 12 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులతో 24 పరుగులు చేసి సాయి కిశోర్ బౌలింగ్ లో అవుటయ్యాడు. ఈ దశలో జతకలిసిన కోహ్లి, విల్ జాక్స్ జోడీ గుజరాత్ టైటాన్స్ బౌలింగ్ దాడులను తుత్తునియలు చేసింది. కోహ్లి, జాక్స్ పోటాపోటీగా బాదుతూ ఎక్కడా రన్ రేట్ తగ్గకుండా చూశారు.
14 ఓవర్లు ముగిసేసరికి బెంగళూరు స్కోరు 1 వికెట్ నష్టానికి 148 పరుగులు కాగా... కోహ్లి 69, జాక్స్ 44 పరుగులతో క్రీజులో ఉన్నారు. అక్కడ్నించి జాక్స్ మోత మోగించాడు. ఎంతగా అంటే... 14వ ఓవర్ తర్వాత కోహ్లి చేసింది 1 పరుగు మాత్రమే కాగా, జాక్స్ ఏకంగా 56 పరుగులు బాదాడు. ఇదంతా మరో రెండు ఓవర్లలోనే జరిగిపోయింది. 16 ఓవర్లకే ఆర్సీబీ విజయాన్ని అందుకుంది. 25 ఏళ్ల విల్ జాక్స్... బౌలర్ ఎవరన్నది చూడకుండా సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఆఖర్లో బెంగళూరు స్కోరు 200 పరుగులకు చేరుకుంది... ఒక్క పరుగు తీస్తే గెలుస్తుంది... ఆ సమయంలో జాక్స్ 94 పరుగుల మీదున్నాడు... రషీద్ ఖాన్ విసిరిన బంతిని భారీ సిక్స్ గా మలిచిన ఈ ఇంగ్లండ్ ఆటగాడు ఐపీఎల్ తో తన తొలి సెంచరీ నమోదు చేసుకోవడమే కాదు, బెంగళూరుకు అద్భుతమైన గెలుపును అందించాడు. జాక్స్ 41 బంతుల్లో 100 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడి స్కోరులో 5 ఫోర్లు, 10 సిక్సులు ఉన్నాయి. మరో ఎండ్ లో కోహ్లి 44 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులతో 70 పరుగులు చేశాడు. కోహ్లి, జాక్స్ అజేయంగా నిలిచారు.

## టీ20 వరల్డ్ కప్‌లో కోహ్లి ఆడే స్థానంపై మాజీ దిగ్గజం ఆసక్తికర వ్యాఖ్యలు



టీ20 వరల్డ్ కప్లో భారత్ జట్టు ఎంపిక, తుది జట్టుపై చర్చ జరుగుతున్న వేళ టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశాడు. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి విరాట్ కోహ్లి ఇన్నింగ్స్ ఆరంభిస్తే రింకూ సింగ్, శివమ్ దూబే వంటి పవర్ హిట్టర్లకు తుది జట్టులో స్థానం లభిస్తుందని అన్నాడు. అయితే ఈ సమీకరణంలో ఐదుగురు స్పెషలిస్ట్ బౌలర్లకు మాత్రమే పరిమితమవ్వాల్సి ఉంటుందని విశ్లేషించాడు. భారత ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ ఉండాలని పఠాన్ అభిప్రాయపడ్డారు. కుడిచేతి-ఎడమచేతి కాంబినేషన్ ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నాడు. అంతర్జాతీయ క్రికెట్లో జైస్వాల్ స్ట్రైక్ రేట్ 160కి పైగానే ఉందని ప్రస్తావించారు. ఇలాంటి పవర్ హిట్టర్ ఓపెనర్గా అవసరమని పేర్కొన్నాడు.
మరోవైపు కోహ్లి ఓపెనర్గా రావడం వల్ల కూడా కొన్ని ఉపయోగాలు ఉన్నాయని పఠాన్ పేర్కొన్నాడు. విరాట్ ఇన్నింగ్స్ ఆరంభిస్తే తుది జట్టు ఒక నిర్దిష్ట రీతిలో ఉంటుందని, శివమ్ దూబేకి ఛాన్స్ దొరికే అవకాశం ఉంటుందని పేర్కొన్నాడు. రింకూ సింగ్కి కూడా ఛాన్స్ దక్కొచ్చని పేర్కొన్నాడు. అయితే విరాట్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తే అందుకు అవకాశం ఉండదని విశ్లేషించాడు.
టాప్ సిక్స్ బౌలర్లలో లెఫ్ట్ హ్యాండర్లు ఎవరూ లేకపోవడంతో తుది జట్టులో జైస్వాల్కు అవకాశం ఇవ్వాలని, అతడు లెగ్-బ్రేక్ స్పిన్ వేయగలడని ప్రస్తావించాడు. జైస్వాల్ నెట్స్లో క్రమం తప్పకుండా బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తుంటాడని, ఆరవ బౌలర్గా అతడు అందుబాటులో ఉంటాడని పేర్కొన్నాడు. టాప్ సిక్స్ బ్యాటర్లలో బౌలింగ్ చేసేవారు ఎవరూ లేరని, ఇదే పెద్ద మైనస్గా కనిపిస్తోందని పఠాన్ విశ్లేషించాడు. స్టార్ స్పోర్ట్స్ ప్రెస్ రూమ్ షోలో మాట్లాడుతూ పఠాన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా 2007 టీ20 వరల్డ్ కప్ గెలవడంలో ఇర్ఫాన్ పఠాన్ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

## కోహ్లి ఎలాంటి వాడో మీకు తెలియదు



ఐపీఎల్-2023 సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ను క్రికెట్ అభిమానులు అంత ఈజీగా మర్చిపోలేరు. అప్పటి లక్నో టీమ్ మెంటార్ గౌతమ్ గంభీర్, ఆర్సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి మధ్య జరిగిన వాగ్వాదం సినిమా ఫైట్ను తలపించింది. మ్యాచ్ అనంతరం జరిగిన ఈ సంఘటన క్రికెట్ ప్రపంచాన్ని ఊపేసింది.అయితే ఈ సీజన్లో గంభీర్ కేకేఆర్ మెంటార్గా బాధ్యతలు అందుకున్నాడు. దీంతో గత గొడవను కోహ్లి-గంభీర్ ఈ ఏడాది కొనసాగిస్తారేమో అని కొందరు ఉత్కంఠగా ఎదురుచూశారు. కానీ ఆర్సీబీ-కేకేఆర్ మ్యాచ్ సాఫీగా సాగింది. గంభీర్-కోహ్లి ఆప్యాయంగా కౌగిలించుకుని సరదాగా ముచ్చటించుకున్నారు. కాగా, కోహ్లితో ఉన్న అనుబంధాన్ని గంభీర్ తాజాగా వివరించాడు. టీఆర్పీ కోసం తమ ఇద్దరి మధ్య గొడవ ఉన్నట్లుగా మీడియా హైప్ చేస్తుందని గంభీర్ పేర్కొన్నాడు. "ఇదంతా టీఆర్పీ కోసం. నేను, కోహ్లి ఎలాంటి వ్యక్తులు అనేది మీడియాకు తెలియదు. హైప్ క్రియేట్ చేయాలనే మీడియా చూస్తుంటుంది. అయితే ఈ హైప్ను పాజిటివ్గా కూడా చూపించవచ్చు. కోహ్లి చెప్పినట్లు మీ గాసిప్కు ముగింపు లభించింది""నా దృష్టిలో.. ఇద్దరి వ్యక్తులు పరిణితి చెందినప్పుడు ఇతరుల వ్యక్తిగత విషయాల్లో, సంబంధాల్లో జోక్యం చేసుకోవద్దు. ఇక నేను కోహ్లి నుంచి నేనేమైనా నేర్చుకోవాలంటే అది డ్యాన్స్. నాకు ఒక స్టెప్ కూడా రాదు" అని గంభీర్ అన్నాడు. కోహ్లి స్ట్రైక్రేట్ గురించి గంభీర్ స్పందిస్తూ "ప్రతి ఆటగాడి ఆట భిన్నంగా ఉంటుంది. మాక్స్వెల్ ఆటను కోహ్లి ఆడలేదు. అదే విధంగా విరాట్ ఆటను మాక్సీ ఆడలేడు""జట్టులో 11 మంది భిన్నమైన ప్లేయర్లు ఉండాలి. ఆది నుంచి టాప్-8 మంది బ్యాటర్లు హిట్టర్లు ఉండాలనుకుంటే.. మీరు 300 స్కోరు సాధించవచ్చు. అలాగే 30 పరుగులకే ఆలౌట్ కావొచ్చు" అని గంభీర్ తెలిపాడు. టీ20ల్లో కోహ్లి స్ట్రైక్రేటుకు మద్దతుగా ఇలా పరోక్ష వ్యాఖ్యలు చేశాడు.

## కేఎల్ రాహుల్ అవుట్ - శివం దుబే ఇన్




ఐపీఎల్ 2024లో రసవత్తరంగా కొనసాగుతోంది. సగానికి పైగా టోర్నమెంట్ ముగిసింది. రాజస్థాన్ రాయల్స్ ప్లేఆఫ్స్కు మరింత చేరువ అయింది. ఎనిమిది విజయాలు- 16 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిందా జట్టు.
పదేసి చొప్పున పాయింట్లను సాధించిన కోల్కత నైట్ రైడర్స్, సన్రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ కేపిటల్స్.. ఆ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఒక్క విజయం సాధించితే చెన్నై సూపర్ కింగ్స్ కూడా వీటి సరసన చేరుతుంది. నాలుగు జట్లు మాత్రమే అర్హత సాధించాల్సిన ప్లేఆఫ్స్ రేసు ఉత్కంఠభరితంగా మారింది.
ఈ సీజన్ ముగిసిన వెంటనే టీ20 వరల్డ్ కప్కు రెడీ అవుతుంది టీమిండియా. వెస్టిండీస్, అమెరికా ఈ మెగా టోర్నమెంట్కు సంయుక్తంగా ఆతిథ్యాన్ని ఇవ్వనున్నాయి. జూన్ 4వ తేదీన టోర్నమెంట్ ఆరంభమౌతుంది. 30 వరకు కొనసాగుతుంది. వెస్టిండీస్, అమెరికాల్లో మొత్తంగా ఏడు స్టేడియాల్లో మ్యాచ్లు షెడ్యూల్ కానున్నాయి. డల్లాస్, ఫ్లోరిడా, న్యూయార్క్.. ఇందులో ఉన్నాయి.
ఈ సారి ఏకంగా 20 జట్లు ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2024లో ఆడబోతోన్నాయి. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే ఓ టోర్నమెంట్లో ఒక్క టైటిల్ కోసం 20 జట్లు పోటీ పడటం ఇదే తొలిసారిగా చెప్పుకోవచ్చు. ఇంత పెద్ద మెగా ఈవెంట్లో భారత జట్టులో ఎవరికి చోటు లభిస్తుందనేది హాట్ టాపిక్గా మారింది. టీ20 వరల్డ్ కప్ ఆడబోయే జట్టును మే 1వ తేదీన ప్రకటించబోతోంది భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్. దీనిపై ఇప్పటికే ఓ ఫార్మల్ మీటింగ్ సైతం ముగిసింది. బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఇప్పటికే దేశ రాజధానిలో సమావేశం అయ్యారు కూడా. వరల్డ్ కప్ ఆడబోయే 15 మంది ప్లేయర్లతో కూడిన జట్టుపై ఓ నిర్ణయానికి వచ్చారు. మే 1వ తేదీన అధికారికంగా జట్టును ప్రకటించనున్నారు.గడువు సమీపించిన నేపథ్యంలో- భారత జట్టుపై అంచనాలు వ్యక్తమౌతోన్నాయి. లెజెండరీలు, టీమిండియా మాజీ ప్లేయర్లు, స్పోర్ట్స్ కామెంటేటర్లు.. టీమిండియాలో ఆడబోయే ప్లేయర్ల గురించి తమ అభిప్రాయాలను వెల్లడిస్తోన్నారు. జట్టు కూర్పు ఎలా ఉండబోతోంది? ఎలా ఉంటే కప్పు సాధించగలుగుతుందని స్పష్టం చేస్తోన్నారు.
ఇప్పటికే బీసీసీఐ మాజీ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్కే ప్రసాద్.. తన అంచనాలను వెల్లడించిన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ సారథ్యాన్ని వహించే భారతజట్టులో యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, యజువేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, శివమ్ దుబే, రింకూ సింగ్, రిషభ్ పంత్, మయాంక్ యాదవ్ను జట్టులోకి తీసుకుంటే బాగుంటుందని చెప్పుకొచ్చారు.
ఇప్పుడు తాజాగా టీమిండియా మాజీ ప్లేయర్ వసీం జాఫర్.. భారత జట్టు కూర్పుపై తన అంచనాలను వెల్లడించారు. రోహిత్ శర్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), శివమ్ దుబే, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, యజువేంద్ర చాహల్, సంజు శాంసన్ను జట్టులోకి తీసుకుంటే బాగుంటుందని పేర్కొన్నారు.

## విరాట్ పాలిట విలన్
## ఫీల్డింగ్‌లో ఇబ్బంది పడ్డ కోహ్లి



ఐపీఎల్ 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో కీలక మ్యాచ్ ఆడుతోంది. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్తో తలపడుతోంది. ఆర్సీబీకి గెలిచి తీరాల్సిన మ్యాచ్ ఇది. ఇప్పటికే ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా నిలుపుకోవాలంటే ఇందులో గెలవక తప్పని పరిస్థితిని ఎదుర్కొంటోంది. వరుస ఓటములతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు ఆడిన తొమ్మిది మ్యాచ్లల్లో గెలిచింది రెండింట్లో మాత్రమే. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో నాలుగు పాయింట్లు ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్తో మ్యాచ్ కాకుండా ఇంకా నాలుగు గేమ్లు చేతిలో ఉన్న నేపథ్యంలో అన్నింట్లోనూ మంచి రనట్తో గెలవగలిగితే తన పాయింట్ల సంఖ్యను పెంచుకోగలుగుతుంది. ప్లే ఆఫ్స్ ఆశలు మెరుగుపడొచ్చు. టాస్ గెలిచి తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది ఆర్సీబీ. ఈ ప్లాన్ పెద్దగా సత్ఫలితాలను ఇవ్వలేదు. ముందుగా బ్యాటింగ్కు దిగిన గుజరాత్ టైటాన్స్ స్కోర్ బోర్డుపై 200 పరుగులను జమ చేసింది. ఈ మ్యాచ్లో ఆర్సీబీకి అటు ఎండ కూడా విలన్గా మారింది. మ్యాచ్ కొనసాగుతున్న సమయంలో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది అహ్మదాబాద్లో. స్టేడియంలో ఆడియన్సే కాకుండా అటు ఫీల్డర్లు కూడా ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారు. ధారాళంగా కారుతున్న చెమటతో విరాట్ కోహ్లి ఇబ్బంది పడటం కనిపించింది.

# ఐపీఎల్ చరిత్ర తిరగరాసిన సన్‌రైజర్స్..!!



ఐపీఎల్ 2024లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్- సన్రైజర్స్ హైదరాబాద్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్ జరుగనుంది. ఈ సాయంత్రం 7:30 గంటలకు చెన్నై చెపాక్లోని ఎంఏ చిదంబరం స్టేడియం దీనికి వేదిక. రెండు జట్లకూ ఈ మ్యాచ్ కీలకం. తాము ఆడిన చివరి మ్యాచ్లల్లో ఈ రెండు జట్లు కూడా వేర్వేరు ప్రత్యర్థులపై ఓడిపోయాయి. ఇందులో గెలిచి తీరాలనే పట్టుదలతో ఉన్నాయి.
చెన్నై సూపర్ కింగ్స్తో పోల్చుకుంటే.. సన్రైజర్స్ హైదరాబాద్ ఓ అడుగు ముందే ఉంది. ఇప్పటివరకు ఆడిన ఎనిమిది మ్యాచ్లల్లో అయిదింట్లో నెగ్గింది సన్రైజర్స్. 10 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ప్రస్తుతం మూడో స్థానంలో నిలిచింది. ఈ సాయంత్రం జరిగే మ్యాచ్ కూడా గెలిస్తే తన స్థానాన్ని మరింత మెరుగుపర్చుకుంటుంది. 12 పాయింట్లతో ముందంజ వేస్తుంది.
చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి మరీ అంతగా దిగజారిపోలేదు. ఎనిమిది మ్యాచ్లల్లో నాలుగింట్లో గెలిచింది. ఎనిమిది పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతోంది. తాను ఆడిన చివరి రెండు మ్యాచ్లను కూడా ఓడిపోవడం ఆ జట్టు నెట్ రనట్ను తీవ్రంగా ప్రభావితం చేసింది. లక్నో సూపర్ జెయింట్స్తో ఆడిన రెండింట్లోనూ పరాజయం పాలైందీ టీమ్.
ఈ సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ ఏ రేంజ్లో రెచ్చిపోయి ఆడుతోందో చూస్తోన్నాం. ఇప్పటివరకు ఉన్న రికార్డులన్నింటినీ చెరిపేసిందీ టీమ్. టీ20 ఫార్మట్ మ్యాచ్లకు సరికొత్త అర్థాన్ని ఇచ్చింది. 200 స్కోర్ కొడితే గొప్ప అనుకునే స్థాయిని ఎప్పుడో దాటింది. మిగిలిన జట్లును కూడా తనను ఫాలో అయ్యేలా ట్రెండ్ సృష్టించింది. చరిత్రను తిరగరాసింది.1. ఇప్పటివరకు 16 ఐపీఎల్ సీజన్లల్లో మొత్తం 1,032 మ్యాచ్లు జరిగాయి. రెండు సార్లు మాత్రమే 250కి పైగా పరుగులు నమోదయ్యాయి. ఈ 17వ సీజన్లో మాత్రం ఏకంగా ఎనిమిది సార్లు 250కి పైగా పరుగులు రికార్డయ్యాయి. ఇందులో మూడు మ్యాచ్లు సన్రైజర్స్వే కావడం ఆ జట్టు సత్తాను చాటుతోంది.2. ఈ సీజన్లో 44 మ్యాచ్లల్లో అంటే గుజరాత్ టైటాన్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ ఆరంభం కావడానికి ముందు 814 సిక్సులు నమోదయ్యాయి. ఏ సీజన్కయినా ఇదే హయ్యెస్ట్.3. అత్యధిక సిక్సర్లు కొట్టిన జట్లల్లో కూడా సన్రైజర్స్దే హవా. ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్లను ఆడిన ఆరెంజ్ ఆర్మీ ఏకంగా 108 సిక్సులను బాదింది. ఈ టేబుల్లో టాప్లో ఉంది.4. ఢిల్లీ కేపిటల్స్- 103, ముంబై ఇండియన్స్- 100, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- 90, కోల్కత నైట్రైడర్స్- 87, పంజాబ్ కింగ్స్- 85, రాజస్థాన్ రాయల్స్- 73, చెన్నై సూపర్ కింగ్స్- 65 సిక్సర్లు కొట్టాయి. ఈ జాబితాలో చిట్టచివరన నిలిచింది గుజరాత్ టైటాన్స్. ఆ జట్టు 39 సిక్సర్లు మాత్రమే కొట్టింది.5. ఒకే ఒక్క మ్యాచ్లో 42 సిక్సర్లు నమోదు కావడం కూడా ఈ సీజన్ స్పెషాలిటీ.

# సూర్య సినిమా

## యానిమల్ బ్యూటీ నేచరల్ స్టార్

యానిమల్' రిలీజ్ తర్వాత జోయా గురించే ఎక్కువగా చర్చ సాగింది. ఈ పాత్రలో తనదైన అందం అద్భుత నట ప్రదర్శనతో ఆకట్టుకుంది త్రిప్తి దిమ్రీ. యానిమల్ చిత్రంలో జోయా పాత్రలో జీవించింది. రణబీర్ తో రొమాన్స్ ని తెరపై అద్భుతంగా పండించింది. ఓవైపు నేషనల్ క్రష్ రష్మిక రణబీర్ భార్య పాత్రలో మైండ్ బ్లోయింగ్ పెర్ఫామెన్స్ తో కట్టి పడేస్తున్నా.. సినిమా మధ్యలో ఎంటరైన జోయా పాత్ర కుర్రకారు గుండెల్ని మరిగించింది అంటే అతిశయోక్తి కాదు. కారణం ఏదైనా కానీ ఇప్పుడు త్రిప్తి దిమ్రీ మోస్ట్ ప్రామిస్సింగ్ పెర్ఫామర్ గా వెలిగిపోతోంది. వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో అవకాశాలకు ఇది దారి తీసింది. బాలన్ త్రిప్తి అనూహ్యంగా నేషనల్ క్రష్ గా అవతరించింది. ఇప్పుడు ఆ ఫేమ్ ని నిలబెట్టుకునేందుకు తనవంతు ప్రయత్నాల్లో ఉంది. సోషల్ మీడియాల్లో ఈ బ్యూటీ నిరంతరం అభిమానులకు టచ్ లో ఉంటోంది. త్రిప్తి తాజాగా షేర్ చేసిన హాట్ ఫోటోషూట్ అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. నేచురల్ బ్యూటీ ఎంతో వేడిగా ఉందంటూ ఈ ఫోటోలకు ప్రశంసలు కురుస్తున్నాయి. ఎండలో తడిసిముద్దయ్యాను..! అంటూ దీనికి త్రిప్తి అద్భుతమైన క్యాప్షన్ ఇచ్చింది. నిజానికి త్రిప్తి ఎంతో నేచురల్ గా కనిపిస్తున్న ఈ ఫోటోగ్రాఫ్స్ ని పరిశీలిస్తే.. తనపై సన్నని సూర్య కాంతి పడుతుంటే చెమటలతో తడిసిపోయి కనిపిస్తోంది. అందుకే ఈ లుక్ సంథింగ్ స్పెషల్ గా ఎలివేట్ అవుతోంది. విక్కీ కౌశల్, అమ్మీ విర్క్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'బాడ్ న్యూజ్' చిత్రంలో త్రిప్తి దిమ్రీ వేడెక్కించే పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే విడుదలై ఆకట్టుకున్నాయి. విడుదల తేదీని ఇంతకుముందే ప్రకటించారు. త్రిప్తి క్రేజ్ విక్కీ సినిమాకి ప్రధాన ఆయుధంగా మారనుంది. ఆనంద్ తివారీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం నిజఘటనల ఆధారంగా రూపొందుతోంది. అరుదైన వైద్య పరిస్థితి ఆధారంగా ఈ సినిమా కథాంశాన్ని రూపొందించారని తెలుస్తోంది.





## నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో ప్రియదర్శి

నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి ప్రొడక్షన్ నెం. 9ని అనౌన్స్ చేశారు. తన కెరీర్లో వరుసవిజయాలతో దూసుకుపోతున్న ప్రియదర్శి హీరోగా రూపొందనున్న ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సగర్వంగా ప్రెజెంట్ చేస్తోంది. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డును అందుకున్న జాన్వీ నారంగ్నిర్మాతగా మేడిన్ ప్రొడక్షన్గా రూపొందనున్న ఈ చిత్రంతో నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బలగంతో పెద్ద విజయాన్ని అందుకున్న ప్రియదర్శి ఈ ఏడాది ఓం భీమ్ బుష్తో బ్లాక్బస్టర్ని అందుకున్నాడు. సేవ్ ది టైగర్స్ ఫ్రాంచైజీ తెలుగు ఒరిజినల్ ఆల్ టైమ్లో అతిపెద్ద హిట్ గా నిలిచింది. ప్రియదర్శికి వండర్ ఫుల్ ఫిల్మ్ లైనప్ లో వున్నాయి. ఈ కొత్త చిత్రం సరికొత్త కాన్సెప్ట్తో కూడిన రొమాంటిక్ స్టోరీ, ఇందులో ప్రియదర్శి డిఫరెంట్ హిలేరియస్ పాత్రలో కనిపించనున్నారు. థ్రిల్-యు ప్రాప్తిరస్తు అనే క్యాచీది ట్యాగ్లైన్. ఈ ట్యాగ్ లైన్ సినిమా ఎలాంటి అనుభూతిని ఇవ్వబోతోందో తెలియజేస్తుంది. జాన్వీ నారంగ్, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ మార్గ దర్శకత్వంలో కొన్ని కంటెంట్-రిచ్ సినిమాలు చేయడా నికి ప్లాన్ చేస్తున్నారు. తొలి ప్రయత్నంలో వస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాలను ఆకట్టుకునే అవుట్-అండ్-అవుట్-ఎంటర్టైనర్ గా ఉండబోతుంది.



## మళ్ళీ మార్కులు కొట్టేసిందిగా...?

బాలీవుడ్ లో హీరోయిన్ గా చేస్తున్నా కూడా అంతగా గుర్తింపు తెచ్చుకోలేని మృాణాల్ ఠాకూర్ తెలుగులో సీతారామం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఆ సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో అమ్మడి నటన తెలుగు ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. సీతారామం చూసి మృాణాల్ కు తెలుగు ఆడియన్స్ ఫిదా అయ్యారు. సినిమా ఎలాగు హిట్ పడ్డది కాబట్టి అవకాశాలు వరుసగా వచ్చాయి. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసిన మృాణాల్ ఆ సినిమాతో కూడా సూపర్ హిట్ అందుకుంది. ఇక లేటెస్ట్ గా తన థర్డ్ మూవీ ది ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది మృణాల్. విజయ్ దేవరకొండ హీరోగా పరశురాం డైరెక్షన్లో తెరకెక్కిన ది ఫ్యామిలీ స్టార్ సినిమా అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. రోజూ 2-3 తాగుతాను: బాలన్ సినిమా ఫ్లాప్ అవ్వడానికి కారణాలు చాలానే ఉన్నాయి. సినిమా థియేట్రికల్ రిలీజ్ డిజాస్టర్ అనిపించుకోగా రీసెంట్ గా సినిమా ఓటీటీలో రిలీజ్ అవ్వగా సినిమాను థియేటర్ లో స్కిప్ చేసిన ప్రేక్షకులు ఓటీటీలో చూస్తున్నారు. అసలు సినిమా ఎక్కడ తేడా కొట్టింది అని చూసేందుకు సినిమాను ఓటీటీలో చూస్తున్నారు. సినిమా కథ కథనాల్లో దర్శకుడి వైఫల్యం తెలుస్తున్నా హీరో క్యారెక్టరైజేషన్ ఇంకాస్త బాగా రాసుకుని ఉంటే బాగుండేదని అంటున్నారు. ఇక కొద్దిలో కొద్దిగా సినిమా చూసిన వారంతా కూడా మృణాల్ నటనకు ఇంప్రెస్ అవుతున్నారు. సినిమాలో కాస్త కూస్తో బాగుంది అంటే అది మృాణాల్ పర్ఫార్మెన్స్ అని అంటున్నారు. సో ది ఫ్యామిలీ స్టార్ సినిమా ఫ్లాప్ అయినా కూడా సినిమా చూసిన ఆడియన్స్ మృాణాల్ పాస్ అయినట్టే అని చెప్పుకుంటున్నారు. సీతారామ, హాయ్ నాన్నతో బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొట్టిన మృాణాల్ కమర్షియల్ గా ది ఫ్యామిలీ స్టార్ ఫ్లాప్ అయినా ఆడియన్స్ తన మీద పెట్టుకున్న అంచనాలను రీచ్ అయ్యిందనే చెప్పొచ్చు. వాట్సాప్పై సోనూ సూద్ ఫైరింగ్ అయితే నెక్స్ట్ ఆఫర్ రావాలంటే చివరి సినిమా హిట్టా ఫ్లాపా అన్న ఇంపాక్ట్ ఉంటుంది కాబట్టి మృాణాల్ నెక్స్ట్ చేసే సినిమా కచ్చితంగా సక్సెస్ అయ్యి తీరాల్సిందే. ప్రస్తుతం మృాణాల్ ఠాకూర్ ని తీసుకోవాలని ఇద్దరు ముగ్గురు దర్శకులు సంప్రదించారని తెలుస్తుంది. వాటిల్లో ఏది ఫైనల్ అయినా కూడా మృాణాల్ మళ్లీ తన సత్తా చాటే ఛాన్స్ ఉంటుంది. తెలుగులో స్టార్ రేంజ్ కి వెళ్లే క్వాలిటీస్ అన్నీ ఉన్న మృాణాల్ ఠాకూర్ కమర్షియల్ సక్సెస్ లకు కేరాఫ్ అడ్రస్ గా మారితే మాత్రం ఆమెకు వరుస ఛాన్సులు రావడం ఖాయమని చెప్పొచ్చు.



## కాఖీలో కాక పుట్టించేలా?

తెలుగులో సరైన కాప్ స్టోరీలొచ్చి చాలా కాలమవుతుంది. 'సింగం' ఫ్రాంచైజీ తర్వాత థియేటర్లో ఒక్క పవర్ ఫుల్ పోలీస్ కూడా కనిపించని సంగతి తెలిసిందే. అందులోనూ తెలుగు నుంచైతేపోలీస్ స్టోరీలొచ్చి చాలా కాలమవుతోంది. మన స్టార్లు యూనిఫాం ధరించిన కథలు చాలా కాలం క్రితమే వచ్చాయి. దీంతో మళ్లీ యూనిఫాం సినిమాలు ఎప్పుడొస్తాయా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ ఆసక్తిగానే ఎదురు చూస్తున్నారు. అందుకు ప్రభాస్.. పవన్ కళ్యాణ్.. నాగార్జున.. కార్తీ లాంటిస్టార్లు సంసిద్ధమై ఉన్నట్లు



తెలుస్తోంది. రోజూ 2-3 తాగుతాను: బాలన్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్ సింగ్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో పవన్ పోలీస్ పాత్ర పోషిస్తున్నట్లు వినిపిస్తుంది. 'గబ్బర్ సింగ్' సెంటిమెంట్ని రిపీట్ చేస్తూ హరీష్ శంకర్ పీకేలో హాస్యాన్ని బేస్ చేసుకుని అదే తరహా రోల్ చేయిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. పవన్ కి పోలీస్ పాత్రలు కొత్తేం కాదు. అలాంటి పాత్రలు ఆయనకు కొట్టిన పిండి. ఇప్పటికే చాలా చిత్రాల్లో భిన్నమైన పోలీస్ పాత్రలెన్నో చేసారు.సోనూసూద్ ఫైరింగ్ ఇక డార్లింగ్ ప్రభాస్ ఇంతవరకూ పోలీస్ యూనిఫాం ధరించింది లేదు. పాన్ ఇండియా స్టార్ అయిన ఇంతవరకూ ఆ ఛాన్స్ తీసుకోలేదు. ఇదే పాయింట్ గా పట్టుకుని సందీప్ రెడ్డి వంగ ఏకంగా ప్రభాస్ ని పాన్ ఇండియాలోనే పోలీస్ పాత్రతోపరిచయం చేయడానికి రెడీ అవుతున్నారు. ఇద్దరి కాంబినేషన్ లో స్పిరిట్ చిత్రం లాక్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ పాత్ర పోషిస్తున్నారుట. ఇది పక్కా సందీప్ మార్క్ యాక్షన్ ఎంటర్ టైనర్. ఆ పాత్రలో నెక్స్ట్ లెవల్ పోలీస్ ని పరిచయం చేస్తాడని అంతా భావిస్తున్నారు. అలాగే కింగ్ నాగార్జున ఇప్పటివరకూ ఎన్నో పోలీస్ పాత్రలు పోషించారు. కానీ గ్యాంగ్ స్టర్ స్టోరీలో మాత్రం ఆ ఛాన్స్ తీసుకోలేదు. తాజాగా శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తోన్న 'కుభేర' లో మాత్రం పవర్ ఫుల్ పోలీస్ పాత్రలోనే కనిపిస్తారని సమాచారం. ఈ రోల్ ఎంతోఎంగేజింగ్ గా ఉంటుందని చిత్ర వర్గాలంటున్నాయి. ఇక కార్తీ హీరోగా నటిస్తున్న 'సర్దార్ -2' లో పోలీస్ రోల్ పోషిస్తున్నట్లు సమాచారం. సర్దార్ లో స్పై రోల్ అయినా ఈసారి మాత్రం మిత్రన్ మహిళల అక్రమరవాణా..డ్రగ్స్ నేపథ్యాన్ని తీసుకోవడంతో క్రైమ్ పోలీస్ గా కార్తీ పాత్రని ఆసక్తికరంగా మలుస్తున్నట్లు సమాచారం. ఇక 'కాఖీ'లో కార్తీ పోషించిన పవర్ ఫుల్ పోలీస్ పాత్రతో నటుడిగా అతడి స్థాయి రెట్టింపు అయిన సంగతి తెలిసిందే.

## సినిమా ముచ్చటే లేదు?

టాలీవుడ్ ఎప్పుడూ సమ్మర్ రిలీజ్ లపై పెద్దగా ఆసక్తి చూపించదు. హాలీడేస్ సీజన్ అయినా! ఎందుకనో సమ్మర్ రిలీజ్ అంటే దర్శక-నిర్మాతలు వెనకడుగు వేయడం అంతకంతకు సన్నగిల్లు తుంది. ఐదారేళ్ల క్రితం కనీసం ఒక అగ్ర హీరో సినిమా అయినా థియేర్లోఆడేది. ఇప్పుడా సన్నివేశం ఎక్కడా కనిపిచడం లేదు. హీరోలంతా పండగ సీజన్లనే టార్గెట్ చేయడంతో స్టార్ హీరోలు సమ్మర్కి కరువు తున్నారు. టైర్-2 హీరోలు కూడా పండగల్నే టార్గెట్ చేస్తున్నారు. బాలన్ స్టార్ హీరోల రిలీజ్కి వారం ముందు గానీ.. వారం తర్వాత గానీ వచ్చేలా చూసుకుంటున్నారు. ఓ సారి తాజాగా రిలీజ్ అయిన సినిమాల సంగతి చూస్తే థియేటర్లు ఏమాత్రం జనాలతో కళకళలాడం లేదు. ఏపీలో ఎన్నికలు సహా..ఐపీఎల్ మ్యాచ్ లు జరగడంతో జనాల అటెన్షన్ అంతా ఆ రెండిటీపైనే ఉంది. ఏపార్టీ గెలుస్తుంది? ఎవరు సీఎం అవుతారు? ఏ మ్యాచ్ గెలుస్తుంది? ఎవరు బాగా ఆడారు? ఈ టాపిక్ తప్ప సినిమా అనే ముచ్చటే జనాల్లోఎక్కడా కనిపించలేదు. వాట్సాప్పై సోనూ సూద్ ఫైరింగ్ పైగా స్టార్ హీరో సినిమా ఒక్కటి కూడా లేకపోవడంతో థియేటర్లన్నీ బోసుపోతు న్నాయి. మొన్నటివరకూ 'టిల్లు స్క్వేర్' హడావుడి కనిపించింది. ఇప్పుడా సినిమా ఓటీటీలో కూడా అందు బాటులోకి వచ్చేసింది. థియేటర్లో రన్నింగ్లో ఉన్నా ఓటీటీలోనూ మంచి ఆదరణ దక్కుతుంది. ఇక విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' కి థియేటర్ రిలీజ్ లో నెగిటివ్ టాక్ వచ్చినా అమెజాన్ ప్రైమ్ లో ఆదరణ బాగానే కనిపిస్తుంది. ఒక్కసారైనా చూడొచ్చని జనాలు ఆ సినిమా కూడా బాగానే చూస్తున్నారు.అలాగే గోపీచంద్ నటించిన 'భీమా' సినిమాకి కూడా ఓటీటీలో మంచి రెస్పాన్స్ వస్తోంది. కొత్త సినిమాలు లేక పోవడంతో ఉన్న సినిమాల్లో ఇవే బెస్ట్గా భావించి ఆడియన్స్ వాటికే ఓటేస్తున్నారు. ఈ వారం ఓటీటీలో రిలీజ్ అయ్యే సినిమాల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మలయాళం హిట్ మూవీ 'మంజుమ్మల్ బోయ్స్' కోసం ఓటీటీ ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తెలుగు అనువాదంలోనూ ఈ సినిమా మంచి వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. ఇటీవలే విశాల్ రత్నం కూడా థియేటర్లోకి వచ్చింది కానీ అది ఊర మాస్ కంటెంట్ కావడంతో ఆడియన్స్ కి ఎక్కలేదు. కనీసం ఆసినిమా అయినా హిట్ టాక్ తెచ్చుకుంటే కాస్తనా థియేటర్లు కళకళలాడేవి. ఇది కూడా ఓటీటీలో చూడాల్సిన సినిమా అని ఆడియన్స్ ఫిక్సై పోయారు.




## రాజు యాదవ్ నుంచి సాంగ్

బుల్లి తెర కమల్ హాసన్గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృాఎష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చర్విష్మ డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ను నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ఫస్ట్ సింగిల్-రాజు యాదవ్ చూడు కు పాటకు



అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'థిస్ ఈజ్ మై దరిద్రం' సాంగ్ ని హీరో సుడిగాలి సుదీర్ లాంచ్ చేశారు.

స్టార్ కంపోజర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ పాటని క్యాచి బీట్స్ తో ఎనర్జిటిక్ గా ట్యూన్ చేశారు. రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ హై వోకల్స్ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. కాసర్ల శ్యామ్ అందించిన సాహిత్యం హీరో క్యారెక్టర్ ని హిలేరియస్ గా ప్రజెంట్ చేసింది. ఈ పాటలో హీరోకి ఎదురయ్యే సిట్యువేషన్స్ నవ్వులు పంచాయి. లవ్, కామెడీతో పాటు సినిమాలో హృాదయాన్ని హత్తుకునే భావోద్వేగాలు కూడా వున్నాయి.

రాజుయాదవ్ మే 17న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.

## మే బాక్సాఫీస్




ఏప్రిల్ నెలలో టాలీవుడ్లో రిలీజ్ అయిన సినిమాలలో చెప్పుకోదగ్గ హిట్స్ లేవు. మొదటి వారంలో వచ్చిన ఫ్యామిలీ స్టార్ మాత్రమే కాస్తా పెద్ద చిత్రం. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. తరువాత వారంలో అంజలి లీడ్ రోల్ చేసిన గీతాంజలి మళ్ళీ వచ్చింది పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. ఈ రెండు తప్ప మిగిలినవన్నీ చిన్న చిత్రాలే కావడం విశేషం. వీటిలో ఏ మూవీ కూడా స్ట్రాంగ్ సౌండ్ క్రియేట్ చేయలేదు. తమిళ్ హీరో విశాల్ రత్నం అనే మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సక్సెస్ అందుకోలేదు. ఈ నెలలో అయితే కాస్తా చెప్పుకోదగ్గ సినిమాలే ప్రేక్షకుల ముందుకి రాబోతున్నాయి. మీడియం రేంజ్ హీరోల నుంచి వస్తోన్న ఈ సినిమాలపై పాజిటివ్ వైబ్ ఉండటం విశేషం. వీటిలో ముందుగా మే 3న అల్లరి నరేష్ నుంచి ఆ ఒక్కటి అడక్కు అంటూ కామెడీ చిత్రం వస్తోంది. చాలా గ్యాప్ తర్వాత అల్లరి నరేష్ చేస్తోన్న కామెడీ చిత్రం కావడంతో మంచి ఓపెనింగ్స్ వచ్చే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తోంది. ఇదే డేట్ కి సుహాస్ ప్రసన్నవదనం మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సినిమా కూడా ఇంటరెస్టింగ్ కంటెంట్ తో రాబోతోంది. అలాగే విరించివర్మ దర్శకత్వం తెరకెక్కిన జితేందర్ రెడ్డి, వరలక్ష్మి శరత్ కుమార్ శబరి సినిమాలు మే3న రిలీజ్ కాబోతున్నాయి. వీటిలో ఏ మూవీ హిట్ అవుతుందనేది చూడాలి. తర్వాత మే10న విశ్వక్ సేన్ హీరోగా కృాఎష్ణ చైతన్య దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీ రానుంది. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. గోదావరి జిల్లాల నేపథ్యంలో ఫ్యాక్షనిజాన్ని ఈ చిత్రంలో చూపిస్తున్నారు. తాజాగా వచ్చిన టీజర్ ప్రామిసింగ్గా ఉంది. మే 10న కాజల్ అగర్వాల్ పోలీస్ ఆఫీసర్ గా చేసిన సత్యభామ మూవీ కూడా రిలీజ్ కానుంది. మే 25న దిల్ రాజు ప్రొడక్షన్ నుంచి లవ్ మీ సినిమా రాబోతోంది. అశీష్, వైష్ణవి, చైతన్య ఈ చిత్రంలో లీడ్ రోల్ చేస్తున్నారు. సినిమాని అయితే గట్టిగా ప్రమోట్ చేస్తున్నారు. మే31న సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న మాస్ మూవీ హరోం హర రిలీజ్ కాబోతోంది. పీరియాడిక్ జోనర్లో యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథతో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమాపై అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. ఏప్రిల్తో పోల్చుకుంటే మే నెలలో రిలీజ్ కాబోయే సినిమాలపై ఎంతో కొంత బజ్ ఉంది. అలాగే పెద్ద ప్రొడక్షన్ హౌస్ ల నుంచి వస్తున్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.